


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


ఆంధ్రప్రదేశ్ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి

- ప్రెస్టేజ్ గ్రూప్ చైర్మన్ ఇర్ఫాన్‌కు మంత్రి లోకేష్ వినతి


6

మహిళలంటే ఇంత ద్వేషభావమా

- వైసీపీ నేతలపై మంత్రి లోకేష్ మండిపాటు

7


# జలాలే.. నిజమైన సంపద



- నీటి విలువ తెలుసు కనుకే.. కృష్ణమ్మకు హారతి ఇచ్చా
- జూలై తొలివారంలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభకరం
- రాయలసీమ రతనాలసీమ కావాలని మల్లన్నను ప్రార్థించా
- భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షం..
- వృధాపోతున్న జలాలు వాడుకుంటే తెలుగురాష్ట్రాలు సస్యశ్యామలం
- భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం
- సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం
- రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్
- హామీలన్నీ అమలు చేస్తున్నాం...
- అభివృద్ధికి కులమతాలు ఆటంకం కాకూడదు
- నీటి వినియోగదారులతో భేటీలో సీఎం చంద్రబాబు
- శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన సీఎం...
- గేట్లు ఎత్తి కృష్ణా జలాలు దిగువకు విడుదల

2

జలమే జీవం. జలాల విలువ తెలిసినవాడిని కనుకనే కృష్ణమ్మకు జలహారతిస్తున్నా. పూర్వీకులు మనకు సనాతన ఆలయాలను వారసత్వంగా ఇచ్చారు. నా దృష్టిలో జలాశయాలూ, రిజర్వాయర్లూ మనకు దేవాలయాలే. జూలైనాటికే శ్రీశైలం జలాశయం నిడటాన్ని చూస్తుంటే.. మనసులో ఆనందం నిండిపోతుంది. కృష్ణమ్మకు జలహారతి ఇచ్చుకున్న పవిత్ర సందర్భంలో చెప్తున్నా -రాయలసీమను రతనాల సీమ చేస్తా. ఆ బలాన్ని ఇవ్వమని మల్లన్నను కోరుకున్నా. వృధాపోతున్న గోదావరి వరద జలాలను సద్వినియోగం చేసుకుంటే -తెలుగు రాష్ట్రాలకు మించిన సస్యశ్యామలం ఎక్కడా ఉండదు. సత్సంకల్పంతో మనస్ఫూర్తిగా చెబుతున్నా. తెలుగు రాష్ట్రాల ప్రజలు సహకరిస్తే.. భవిష్యత్‌లో ఈ రెండు రాష్ట్రాలు అద్భుతాలను ఆవిష్కరిస్తాయి.

- సీఎం చంద్రబాబు నాయుడు


## వ్యక్తిత్వ హననమే వైసీపీ రాజకీయమా?

- మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించను
- వైసీపీ వైఖరి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవు
- ఎక్స్ పోస్టులో హెచ్చరించిన సీఎం చంద్రబాబు

3

## ప్రణాళికలతో పాటు
# పనులు, ఫలితాలూ ఉండాలి





- భూములు పొందిన సంస్థలకు అనుమతుల్లో జాప్యం ఉండదు
- రాజధానిలో భూ కేటాయింపులు జరిపిన సంస్థల ప్రతినిధులతో సీఎం భేటీ
- అదనంగా భూమి కావాలన్న వివిధ సంస్థల ప్రతినిధులు
- రాజధాని అమరావతిలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల నిర్మాణాలపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

4

## విశాఖకు ప్రతిష్టాత్మక సత్వా గ్రూప్

- సాధించిన మంత్రి నారా లోకేష్



- 30 ఎకరాల్లో అత్యాధునిక ప్రాజెక్ట్ అభివృద్ధి
- రూ.1500 కోట్ల పెట్టుబడి, 25 వేల ఉద్యోగాలు
- సంస్థ ఎండీతో ఫలించిన మంత్రి లోకేష్ చర్చలు
- అంతకుముందే జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ఏఎన్ఎస్ఆర్ సంస్థతో ఎంఓయూ
- విశాఖ వచ్చేందుకు రెండు దిగ్గజ కంపెనీల సంసిద్ధత
- మంత్రి లోకేష్ బెంగళూరు పర్యటన సూపర్ సక్సెస్

6

## ప్రపంచం చూపు ఏపీ వైపు

- మరో ఆరునెలల్లోనే అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ
- భారత సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్
- ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం
- జీసీసీ గ్లోబల్ లీడర్లకు మంత్రి నారా లోకేష్ పిలుపు

5

## విశాఖలో జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్

- ఏఎన్ఎస్ఆర్ సంస్థతో ఎంఓయూ
- 10వేల ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం
- జీసీసీ, ఐటీ రంగాల్లో 5లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం
- ఏడాదిలోనే ప్రపంచ దిగ్గజాలను ఆకర్షించడం మా తొలి విజయం
- ఏఎన్ఎస్ఆర్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్

5

# జలాలే.. నిజమైన సంపద

- నీటి విలువ తెలుసు కనుకే.. కృష్ణమ్మకు హారతి ఇచ్చా
- జూలై తొలివారంలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభకరం
- రాయలసీమ రతనాలసీమ కావాలని మల్లన్నను ప్రార్థించా
- భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షం..
- వృధాపోతున్న జలాలు వాడుకుంటే తెలుగురాష్ట్రాలు సస్యశ్యామలం
- భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం
- సీమలోని సాగునీటి ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం
- రాయలసీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్
- హామీలన్నీ అమలు చేస్తున్నాం...
- అభివృద్ధికి కులమతాలు ఆటంకం కాకూడదు
- నీటి వినియోగదారులతో భేటీలో సీఎం చంద్రబాబు
- శ్రీశైల భ్రమరాంబ, మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన సీఎం...
- గేట్లు ఎత్తి కృష్ణా జలాలు దిగువకు విడుదల



శ్రీశైలం(చైతన్యరథం): 'పూర్వీకులు మనకి సనాతన ఆలయాలను వారసత్వంగా ఇచ్చారు. కానీ అందరికీ అవసరమైన ఆధునిక దేవాలయాలు రిజర్వాయర్లు, జలాశయాలే. అటువంటి ఆధునిక దేయాలయాలను రాష్ట్రంలో అత్యధికంగా నిర్మించే అవకాశాన్ని నాకు భగవంతుడు కల్పించాడు. జలాలే మన నిజమైన సంపద. వాటితోనే రైతుల కష్టాలు తీరతాయి' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. శ్రీశైలం లో కృష్ణమ్మకు జలహారతి ఇచ్చిన అనంతరం ప్రాజెక్టు గేట్లు నాలుగు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం నీటి వినియోగదారులతో సమావేశమై ప్రసంగించారు.

## నిండు ప్రాజెక్టును చూస్తుంటే.. మనసుకు హాయిగా ఉంది

'నా జీవితంలో ఈరోజు చాలా సంతోషకరమైన రోజు. జూలై నెలలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండింది. నిండుకుండలామారిన శ్రీశైలం ప్రాజెక్టును చూస్తుంటే మనసుకు ఆహ్లాదంగా ఉంది. నేను నీటి విలువ తెలసిన వాడిని కాబట్టే కృష్ణమ్మకు జలహారతి ఇచ్చా. భవిష్యత్తులో నీటి కొరత ఉండకుండా ఉండేందుకు కృష్ణమ్మకు హారతి ఇచ్చాను. జూలైలోనే శ్రీశైలం ప్రాజెక్టు నిండటం శుభపరిణామం. నీటితో రాయలసీమ జలా శయాలన్నీ కళకళలాడుతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టులో 215 టీఎంసీ నింపొచ్చు. రోజుకు 17టీఎంసీ చొప్పున వరద నీరు వచ్చి చేరుతోంది. తుంగభద్ర డ్యామ్ కూడా నిండింది' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## గంగమ్మను పూజిస్తే కరవుండదు

'భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని దర్శించుకుని నా సంకల్పం నెరవేరాలని మొక్కుకున్నా. రాయలసీమ రతనాలసీమగా మార్చాలని వేడుకున్నాను. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నాను. నీళ్లు మన సంప ద. జలాలుంటే సంపద సృష్టించుకోవచ్చు. శ్రీశైలం పవిత్రమైన పుణ్యక్షేత్రం, శక్తి పీఠం. మల్లికార్జునస్వామి చల్లగా చూసినన్ని రోజులు రాయలసీమ సుభిక్షంగా ఉంటుంది. శ్రీశైలం పేరు వినగానే మల్లన్న, రిజర్వా యర్ గుర్తొస్తాయి. దేవుడిని పవిత్రంగా ప్రార్థించిన విధంగానే నీళ్లను కూడా పూజిస్తే రైతులకు కష్టాలుండవు. గతంలో కరవువల్ల రాయలసీమను ఎవరూ కాపాడలేరు, రాళ్లసీమగా మారుతుందని ఆశలు వదలుకున్నాం. కానీ సంకల్పముంటే ఏదైనా చేయొచ్చని ఎన్టీఆర్ నిరూపించారు. రతనాల సీమగా చేస్తానని చెప్పి ఉక్కు సంకల్పంతో ముందుకెళ్తున్నాం' అని అన్నారు.

## మరో వారంలో జీడిపల్లికి నీళ్లు

'నీళ్లిస్తే రైతులు బంగారం పండిస్తారు. సాగు బాగుండాలంటే నీళ్లుండాలి. అందుకే సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. ఒక్క సీమలోని ప్రాజెక్టులకే రూ.12,500కోట్లు వెచ్చించాం. కానీ గత ప్రభుత్వం నా రాయలసీమ.. నా రాయల సీమ అని కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. 2024లో ఎన్డీయే ప్రభుత్వం వచ్చిన వెంటనే ఒక్క హంద్రీనీవాకే రూ.3,890 కోట్లు కేటాయించి పనులు చేపట్టాం. 11వ తేదీనే పంపులు ప్రారంభించి 15వ తేదీన జీడిపల్లికి నీళ్లు తీసుకెళ్తాం. సీమలోని సాగునీటి ప్రాజెక్టులపై పేటెంట్ హక్కు ఎన్డీయే ప్రభుత్వానిదే. హంద్రీనీవా, గాలేరు నగరి, గండికోట... ఇలా అన్ని ప్రాజెక్టులు మన ప్రభుత్వమే నిర్మించింది' అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు.

## రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి

'నేను రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలని కోరుకుంటా. ఉమ్మడి రాష్ట్రం, విభజన తర్వాత కూడా నాకు ఇచ్చిన గౌరవం చరిత్రలో ఎవరికీ దక్కదు. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా ఉన్నాను. విభజన తర్వాత రెండవ సారి ముఖ్యమంత్రి అయ్యాను. ప్రపంచంలోనే తెలుగుజాతి నెంబర్-1గా ఉండాలనేది నా అభిమతం. గత ప్రభుత్వం ఐదేళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసింది. చెడిపోయిన వ్యవస్థలను సరిచేస్తున్నా. అయినా 24 గంటల సమయం సరిపోవడం లేదు. వరదల సమయంలో సముద్రంలోకి నీళ్లు వృధాగా పోతున్నాయి. వాటిని సమర్థవంతంగా వినియోగించుకుంటే రైతులకు మేలు జరుగుతుంది' అని సీఎం ఉద్ఘాటించారు.

## పోలవరం వల్లే సీమకు నీళ్లు

'2027 నాటికి పోలవరం పూర్తవుతుంది. 2019లో నేను మళ్లీ ముఖ్యమంత్రిని అయ్యుంటే ప్రాజెక్టును జాతికి అంకితం చేసేవాళ్లం. పోలవరం కుడి కాలువ వల్లే నేడు సీమకు నీళ్లు వస్తున్నాయి. కృష్ణా డెల్టాకు కృష్ణా నీళ్లు కాకుండా... గోదావరి నీళ్లు వాడుతున్నాం. కృష్ణా డెల్టాకు గోదావరి నీళ్లు 120 టీఎంసీ వాడి... ఆ మిగులు జలాలను సీమకు ఇస్తున్నాం. పోలవరం ఏపీకి వరం. గోదావరి నుంచి 2 వేల టీఎంసీ నీరు ఏటా సముద్రంలో కలుస్తోంది. అందులో 200 టీఎంసీ ఏపీ వాడుకున్నా, 100 నుంచి 200 టీఎంసీ తెలంగాణ వాడుకున్నా రెండు రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయి. దిగువన మనం... ఎగువన తెలంగాణ నీటిని వాడుకోవచ్చు' అని సీఎం వివరించారు.

## సీమ అభివృద్ధికి బ్లూ ప్రింట్

'సీమకు ఏం చేయాలో నా వద్ద బ్లూ ప్రింట్ ఉంది.దేశంలో ఎక్కడా లేనివిధంగా సీమలో రహదారి వ్యవస్థ ఉంది. సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేసి సీమను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. గతంలో సీమలో జొన్నలు, సజ్జలు, రాగులు తినేవారు. ఎన్టీఆర్ వచ్చాక రూ.2కే కేజీ బియ్యం ఇచ్చాక అందరూ తెల్ల అన్నానికి అలవాటుపడ్డారు. కానీ ఇప్పుడు ఆహారంలో మార్పులు వచ్చి అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పండ్లకు మంచి డిమాండ్ వచ్చింది. దానికి అనుకూలమైన ప్రాంతం మన రాయలసీమ. గతంలో మన ప్రభుత్వం ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్‌ను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. ఇప్పుడు మళ్లీ 90శాతం సబ్సిడీ అందిస్తున్నాం' అని సీఎం స్పష్టం చేశారు.

## ఏ జిల్లాకు ఏం చేయాలో స్పష్టత ఉంది

'ఎప్పుడూ లేనివిధంగా సీమకు పరిశ్రమలు తరలి వస్తున్నాయి. కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ పార్కులు ఏర్పాటు అవుతున్నాయి. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీతో విద్యుదుత్పత్తి చేసుకోవచ్చు. పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఏ జిల్లాకు ఏం చేయాలో నాకు స్పష్టత ఉంది. శ్రీశైలం, తిరుపతి, ఒంటిమిట్ట, కాళహస్తి, కాణిపాకం, అహోబిలం, కడప దర్గా, మంత్రాలయం, పుట్టపర్తివంటి ఆలయాలు మనకు పెద్ద ఆస్తులు. రాయలసీమలో ఆధునిక దేవాలయాలైన శ్రీశైలం ప్రాజెక్టు, జీడిపల్లి, పీఏబీఆర్, పెన్నార్, చాగల్లు, గండికోట, బ్రహ్మంసాగర్, భైరవానితిప్ప, గొల్లపల్లి, అడవిపల్లి, అవుకు, సర్వారాయసాగర్, మల్లెమడుగు, కండలేరు, సోమశిల వంటి ప్రాజెక్టులు ఉన్నాయి. అన్ని రిజర్వాయర్లను నేను దేవాలయాలుగా భావిస్తున్నా. కోరికలు తీర్చమని, చల్లగా చూడాలని దేవుడికి పూజలు చేస్తాం. రిజర్వాయర్లకు, జలాశయాలకు కూడా పూజలు చేస్తే భూతల్లి కూడా చల్లగా ఉండి మన సంపదను పెంచుతుంది' అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం

'ప్రాధాన్యతా క్రమంలో పెండింగులో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తాం. నదులు అనుసంధానం చేయాలి. వంశధార- పోలవరం, పోలవరం -బనకచర్లకు నీళ్లు రావాలి. అప్పుడు కృష్ణానదికి ఎక్కువ నీళ్లు రాకపోయినా కరవు ఉండదు. తెలుగుగంగ, కేసీ కెనాల్, ఎస్ఆర్బీసీ, నగరి గాలేరు, హంద్రీనీవా కింద ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. రాష్ట్రంలో 1,004 టీఎంసీ నీటిని నిల్వ చేసుకునే అవకాశముంది. ప్రస్తుతం 554 టీఎంసీ నీళ్లు ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్నాయి. మరో 450 టీఎంసీ వస్తే రాష్ట్ర జలాశయాలన్నీ కళకళలాడతాయి. మన ఆదాయం పెంచుకోవడానికి మెట్ట పంటలు కూడా వేయాలి' అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

## ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం..

'ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం. ఆదాయాన్ని పెంచి సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకెళ్తాం. దేశంలో ఎక్కడా లేనివిధంగా నెలకు రూ.4 వేలు పింఛను ఇస్తున్నాం. గత ప్రభుత్వానికి రూ.వెయ్యి పెంచడానికి ఐదేళ్లు పట్టింది. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలనుంచే రూ.వెయ్యి పెంచి ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు ఇస్తున్నాం. కిడ్నీ పేషంట్లకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. 204 అన్న క్యాంటీన్లు పెట్టాం. మరో 70 క్యాంటీన్లు ప్రారంభిస్తాం. అన్ని దేవాలయాల్లో నిత్యాన్నదాన సత్రాలు ప్రారంభిస్తాం. ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం ఇచ్చాం. రైతులకు కూడా అన్నదాత సుఖీభవ అందిస్తాం. మహిళలు జిల్లాలో ఎక్కడ తిరగాలన్నా ఆగస్టు 15నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చు' అని చంద్రబాబు ప్రకటించారు.

## భూగర్భ జలాలు పెంచుకుని జలాశయంగా మార్చుకుందాం

'సంక్షేమ కార్యక్రమాలు మరిన్ని అదనంగా ఇవ్వాలంటే నీటి సంపద పెంచుకోవాలి. సాగునీటి సంఘాలు, డ్వాక్రా, విద్యా కమిటీలు నేనే తీసుకొచ్చాను. రాష్ట్రంలో 6,047 సాగునీటి సంఘాలు, 267 పంపిణీ కమిటీలు, 58 ప్రాజెక్టు కమిటీలున్నాయి. ఈ సంఘాలన్నింటితో త్వరలో అమరావతిలో సమావేశం నిర్వహిస్తాం. ఏం చేయాలో చెప్పి అధికారాలు, నిధులు సమకూర్చుతాం. చెరువులు, రిజర్వాయర్లు, ప్రాజెక్టులు, జలాశయాల నుంచి వచ్చే నీళ్లన్నీ వాడుకుంటాం. భూగర్భ జలాలు కూడా పెంచుకుని భూమిని కూడా జలాశయంగా మార్చుకోవాలి. భూగర్భ జలాలు వెయ్యి అడుగులకు పడిపోయాయి. అందుకే సాగునీటికి సంఘాలకు బాధ్యతలు అప్పగించి పెంచేందుకు చర్యలు ప్రారంభిస్తాం' అని చంద్రబాబు అన్నారు.

## ప్రజలే ప్రత్యక్ష దేవుళ్లు

'రైతులు ముందుకొస్తే పీఎం కుసుమ్ పథకం కింద సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేస్తాం. ఉత్పత్తి అయిన విద్యుత్తులో రైతులు వినియోగించుకోగా మిగిలింది ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. నేను తెచ్చే ప్రతి విధానం ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకురావడానికే. జలాశయాలన్నీ నీళ్లతో నిండాలని, పుష్కలంగా నీరు అందుబాటులో ఉండాలని మల్లికార్జునస్వామిని కోరుకుంటున్నా. పరోక్షంగా వరాలు ఇచ్చేది దేవుడు. ప్రత్యక్షంగా సహకరించేది ప్రజా దేవుళ్లు. మంచి పనులకు కులం, మతం, ప్రాంతం అడ్డురాకూడదు. ఏ ప్రభుత్వ విధానాల వల్ల మీకు మంచి జరుగుతుందో చూసుకుని మద్దతుగా నిలిస్తే మీ పిల్లల భవిష్యత్ బాగుంటుంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.











# మల్లన్నను దర్శించుకున్న చంద్రన్న

శ్రీశైలం(చైతన్య రథం):శ్రీశైల మహాక్షేత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు సందర్శించారు. ఆయనకు ఆలయఅధికారులు,పండితులు స్వాగతం పలికారు. భ్రమరాంబ,మల్లికార్జున స్వామివార్లను దర్శించుకుని సీఎం ప్రత్యేకపూజలు నిర్వహించారు. అక్కడినుంచి శ్రీశైలం ప్రాజెక్టువద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చేందుకుతరలి వెళ్లారు.

## కృష్ణమ్మకు జలహారతి

ఏపీ సీఎం చంద్రబాబు శ్రీశైలం ప్రాజెక్టును పరిశీలించారు. తొలుత ప్రాజెక్టు వద్ద ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం కృష్ణమ్మకు చంద్రబాబు జలహారతి ఇచ్చారు. తర్వాత రైతులతో కలిసి శ్రీశైలం ప్రాజెక్టులోని 6, 7, 8, 11 నంబర్ గేట్లు ఎత్తారు. దీంతో కృష్ణమ్మ దిగువకు పరవళ్లు తొక్కుతోంది. సీఎం వెంట మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనర్ధనరెడ్డి, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.







# వ్యక్తిత్వ హననమే వైసీపీ రాజకీయమా?

- మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించను
- వైసీపీ వైఖరి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవు
- ఎక్స్ పోస్టులో హెచ్చరించిన సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్య రథం): కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

ఈ మేరకు ఎక్స్ వేదికపై ఒక పోస్టు పెడుతూ.. 'ప్రశాంతిరెడ్డిపై చేసిన వైసీపీ నేత చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. వైసీపీ నేతల తీరులో మార్పు రావడం లేదు. మహిళలను దూషించడం, బూతులు తిట్టడం, కించపరచడం అనేది ఆ పార్టీ రాజకీయ సిద్ధాంతంగా పెట్టుకుంది. మహిళలను అవమానపరచడం, వ్యక్తిత్వ హననానికి పాల్పడటం ఆ పార్టీ డీఎన్‌ఏలోనే ఉంది. వారి ఘోర ఓటమికి ఇలాంటి పోకడలు ఒక కారణమని తెలిసినా.. వారి సహజ గుణంలో మార్పు రావడం లేదు. చెల్లి పుట్టుకపైనా వ్యాఖ్యలు చేసిన వారి నాయకత్వంలో పనిచేస్తోన్న నేతలు అంతే దారుణంగా, అసహ్యంగా మాట్లాడుతూ వారి నీచ సంస్కృతిని చాటుకుంటున్నారు.

మహిళలపై వ్యక్తిగత విమర్శలు చేసి వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న వీరు మనుషులేనా? ఇది రాజకీయమా? మహిళల, మహిళా నాయకుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, ప్రణాళికాబద్ధంగా వైసీపీ చేస్తోన్న కుట్రలను ప్రతి పౌరుడూ గర్హించాలి. మహిళలపట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిపై చట్టపరంగా కఠినచర్యలుంటాయి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు.

# శివశక్తి దత్తా మృతి సినీ ప్రపంచానికి తీరని లోటు

**కుటుంబానికి సంతాపం ప్రకటించిన సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): సంగీత దర్శకుడు కీరవాణి తండ్రి, రచయిత శివశక్తి దత్తా మృతి బాధాకరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళి అర్పించారు. ఈమేరకు మంగళవారం ఎక్స్ వేదికపై పోస్టు పెడుతూ.. 'తన అద్భుత రచనలతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న శివదత్తా మరణం తెలుగు చలనచిత్ర రంగానికి తీరని లోటు. ఆయన రాసిన పాటలు పాన్ ఇండియా స్థాయిలో విజయాలు సాధించాయంటే అది తెలుగువారికి దక్కిన గౌరవం. శివదత్తా ఆత్మకు శాంతిచేకూరాలని కోరుకుంటున్నాను. కీరవాణి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## ప్రణాళికలతో పాటు

# పనులు, ఫలితాలూ ఉండాలి

- భూములు పొందిన సంస్థలకు అనుమతుల్లో జాప్యం ఉండదు
- రాజధానిలో భూ కేటాయింపులు జరిపిన సంస్థల ప్రతినిధులతో సీఎం భేటీ
- అదనంగా భూమి కావాలన్న వివిధ సంస్థల ప్రతినిధులు
- రాజధాని అమరావతిలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల నిర్మాణాలపై సీఎం చంద్రబాబు కీలక సమీక్ష



అమరావతి,(చైతన్య రథం): రాజధానిలో భూములు తీసుకున్న సంస్థలు నిర్దేశించిన సమయానికే తమ నిర్మాణాలు పూర్తిచేయాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు సూచించారు. సీఆర్డీఏ పరిధిలో భూములు కేటాయించిన వివిధ సంస్థల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ప్రయివేట్ కార్పొరేట్‌సంస్థలు, విద్యాసంస్థలు, హోటళ్లు, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ ప్రాజె క్టుల కోసం కేటాయించిన స్థలాల్లో నిర్మాణ ప్రగతిపై ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. భూములు కేటా యించిన సంస్థల ప్రతినిధులతో కలిసి ఈతరహా సమా వేశం తొలిసారి నిర్వహించారు. భూములు తీసుకున్న 61సంస్థలకు చెందిన ప్రతినిధులు సమావేశానికి హాజ రయ్యారు. భూములు కేటాయించిన సంస్థల ప్రతినిధు లు కొందరు జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. భూములు తీసుకున్న ఆయా సంస్థల ప్రతినిధులు ఎప్పటిలోగా తమ నిర్మాణాలను పూర్తిచేస్తారనే అంశంతోపాటు... నిర్మాణాలకు సంబంధించి వారి వద్ద ఉన్న ప్రణాళికలపైనా ముఖ్యమంత్రి ఆరా తీశారు.

### అమరావతి అభివృద్ధిలో మీరూ భాగస్వాములే

"భూములు తీసుకున్న ఆయా సంస్థల ప్రతినిధుల ను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడుతూ.. "అమరావతి నగరాన్ని ప్రత్యేక ప్రాంతంగా.. ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దుతున్నాం. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అమరావతి నిర్మాణం జరుగుతోంది. ఇది రొటీన్ సిటీలా ఉండదు. హై ఎండ్ టెక్నాలజీ అందు బాటులో ఉండేలా నగరాన్ని అభివృద్ధి చేయనున్నాం. ఏఐ క్వాంటమ్ వ్యాలీ వంటి వాటితో అమరావతి భవిష్యత్ నగరంగా మారుతుంది. దీనికోసం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. అమరావతి నగర నిర్మాణంలో భూములు తీసుకున్న సంస్థలు కూడా భాగస్వాములే. ప్రపంచ ప్రసిద్ది చెందిన సంస్థలు.. కంపెనీలు ఇక్కడికి రాబోతున్నాయి. అమరావతి నగర నిర్మాణంలో భూములు తీసుకున్న మీకు ఇప్పుడు చాలా అంశాలు కలిసివస్తాయి. గ్రీన్, బ్లూ సిటీగా అమరావతి ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. జీరో ఎమిషన్ సిటీగా అమరావతి ఉండబోతోంది. ఎలక్ట్రిక్ వాహనాలకు రాజధానిలో పెద్ద పీట వేస్తాం" అని చంద్రబాబు ప్రకటించారు.

### చెప్పడమే కాదు..
### నిర్మాణాలు పూర్తి చేసి చూపాలి

భూములు తీసుకున్న ప్రాంతాల్లో ఆయా సంస్థలు ఎప్పటినుంచి తమపనులు ప్రారంభించనున్నాయో అనే అంశంపై ఆయా కంపెనీల ప్రతినిధులతో చంద్రబాబు మాట్లాడారు. ఎప్పటిలోగా నిర్మాణాలు ప్రారంభిస్తారు.. ఎప్పటిలోగా భవనాలు పూర్తి అవుతాయనే అంశంపై సీఎం ఆరా తీశారు. ఈ సందర్భంగా రాజధానిలో భూములు తీసుకున్నసంస్థల ప్రతినిధులకు చంద్రబాబు కొన్నిసూచనలు చేశారు."భూములు తీసుకున్న వారు... చెప్పిన విధంగా నిర్మాణాలు మొదలు పెట్టాలి. చెప్పిన విధంగా నిర్మాణాలు పూర్తిచేయాలి. ఇప్పుడు భూములు తీసుకున్న వారు తమ పూర్తిస్థాయి నిర్మాణాలను రెండున్నరేళ్లు.. మూడేళ్లల్లో పూర్తి చేయాలి. నిర్దేశించిన లక్ష్యానికి మించి ఒక్క రోజు కూడా జాప్యం కాకూడదు. నిర్మాణాల విషయంలో మీకు ఎలాంటి అనుమతులు కావాలన్నా.. జాప్యం లేకుండా ప్రభుత్వం వైపునుంచి పూర్తి సహకారం అందిస్తాం. సింగిల్ విండో సిస్టం ద్వారా పర్మిషన్లు ఇస్తాం. అధికారుల వైపు నుంచి ఏమైనా ఆలస్యం జరిగితే నేరుగా నన్ను వచ్చి కల వొచ్చు. మీరు కట్టబోయే నిర్మాణాలు కూడా రొటీన్ పద్ధతిలో కాకుండా.. ప్రపంచస్థాయి ప్రమాణాలకు తగ్గట్టుగా ఉండేలా మాస్టర్ ప్లాన్లు రూపొందించుకోవా లని కోరుతున్నా. మీరు చేపట్టబోయే నిర్మాణాలతో అమరావతి శోభ మరింతగా పెరగాలి. ప్రతి నిర్మాణ మూ కార్పొరేట్ లుక్ ఉండాలని చంద్రబాబు సూచిం చారు. భూములు తీసుకున్న సంస్థలు అమరావతి నుంచి కార్యకలాపాలు మొదలు పెట్టడంతోపాటు.. ఎక్కువ మందికి ఉపాధి కల్పించాలి. ప్రస్తుతం భూము లు తీసుకున్న వారిలో ఆర్బీఐ, హడ్కోవంటి సంస్థలతో పాటు.. వివిధ బ్యాంకులు కూడా ఉన్నాయి. ఫిన్ టెక్ వంటి సంస్థలతోపాటు.. వివిధ ఆర్థిక కార్యా కలాపాలు నిర్వహించే సంస్థలకు కేంద్రంగా అమరావతిని ఏవిధం గా తీర్చిదిద్దాలనే అంశంపై మీ సలహాలు అవసరం" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

### భూములిచ్చాం..ఉపాధి కల్పించండి.


ఈ సమావేశం సందర్భంగా వివిధ సంస్థల ప్రతి నిధులు ముఖ్యమంత్రికి తమకు అదనంగా భూములను కేటాయించాలని కోరారు. ప్రధానంగా హోటళ్లకు చెందిన వివిధ సంస్థల ప్రతినిధులు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం ప్రస్తుతం కేటాయించిన భూములతో పాటు.. అదనంగా రెండునుంచి రెండున్నర ఎకరాల భూములను కేటాయించాలని అడిగారు. అలాగే పార్కింగ్ కోసమూ అదనపు భూములు కావాలని మరి కొన్ని సంస్థలు కోరాయి. ఏపీ, తెలంగాణల్లోని తమ సిబ్బందికి శిక్షణనిచ్చే ట్రైనింగ్ సెంటర్ కోసం తమకు అదనంగా స్థలం కేటాయించాలని పోస్టల్‌శాఖ ప్రతి నిధులు సీఎంను కోరారు. అలాగే ఆయా సంస్థల కార్య కలాపాలు ప్రారంభించిన తర్వాత.. ఎంతమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామనే అంశాన్ని పలువురు ప్రతినిధులు ముఖ్యమంత్రికి వివరించారు. ఎప్పటిలోగా తామునిర్మాణాలు చేపడతామన్న అంశాన్ని ఆయా సంస్థల ప్రతినిధులు సీఎంకు తెలియచేశారు. తాము చేపట్టబోయే క్యాంపస్ నిర్మాణం ఎలా ఉండబో తోందనే అంశాన్ని బిట్స్ పిలానీ ప్రతినిధులు చంద్ర బాబుకు వివరించారు. దీనిపై ప్రత్యేకంగా మరో సమా వేశం నిర్వహిద్దామని ముఖ్యమంత్రి చెప్పారు.

### 72 సంస్థలు.. 948 ఎకరాలు

రాజధానిలో ఇప్పటి వరకు మొత్తంగా 72 సంస్థలకు 947 ఎకరాలను సీఆర్డీఏ కేటాయించింది. వీటిలో ఇప్పటికే 61 సంస్థలకు 886.21 ఎకరాలు కేటాయిస్తే.. మరో 11 సంస్థలకు 61.50 ఎకరాలను కేటాయించారు. స్థలాలు పొందిన వారిలో స్కూళ్లు, బ్యాంకులు, యూనివర్సిటీలు, హెూటళ్లు, హెల్త్ కేర్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ధార్మిక సంస్థలు, ఐటీ, టెక్ పార్కులకు చెందిన యాజమాన్యాలున్నాయి. నెలలో నిర్మాణాలు ప్రారంభిస్తామని మూడు సంస్థలు చెప్పాయి. రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని 15 సంస్థలు, 5 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 13 సంస్థలు, 6 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 17 సంస్థలు చెప్పాయి. ఇప్పటికే 10 సంస్థలు తమ నిర్మాణ పనులను ప్రారంభించాయి. మూడు సంస్థలు నిర్మాణాలు పూర్తి చేసుకున్నాయి. సమావేశంలో మున్సిపల్ మంత్రి నారాయణ, మున్సిపల్ శాఖ, సీఆర్డీఏలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

---

# ఏపీ స్థానికత ఉన్న హోంగార్డులను రాష్ట్రానికి రప్పించండి



- హెూంగార్డులు, విదేశీ వైద్య విద్యా గ్రాడ్యుయేట్ల సమస్యలపై సీఎంకు వినతి పత్రాలు
- సీఎం చంద్రబాబుకు వేర్వేరుగా విజ్ఞాపన పత్రాలు ఇచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి

అమరావతి (చైతన్య రథం): హోంగార్డుల వేతనాల పెంపు, విదేశీ వైద్య విద్య పట్టభద్రుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూసీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ముఖ్యమంత్రి చంద్రబాబు కు వేర్వేరుగా వినతిపత్రాలు అందించారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఆయన.. విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన పట్టభద్రులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్క రించాలనికోరారు.వైద్యవిద్యలో విదేశాల్లో గ్రాడ్యు యేషన్ పూర్తిచేసిన ఏపీకి చెందిన విద్యార్థులకు ఏపీ వైద్య మండలి శాశ్వత రిజిస్ట్రేషన్ నిరాకరి స్తోందని..ఈనిబంధనను సవరించేలా చూడాలని ముఖ్యమంత్రిని కోరారు. వైద్య నిపుణుల కొరత ఉన్న ప్రస్తుత తరుణంలో ఏపీఎంసీ నిబంధనల్ని మార్చుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణ, మహారాష్ట్ర, ఒడిశా, యూపీలాంటి రాష్ట్రాల్లో ఇప్పటికే నిబంధనల్ని సవరించారని చంద్రబాబు దృష్టికి తెచ్చారు.మరోవైపు రాష్ట్రంలో హెూంగార్డుల వేతనాలపెంపు,పోలీసు సెలక్షన్లలో రాయితీలు కల్పించే అంశంపైనా నిర్ణయం తీసు కోవాలని రామకృష్ణ కోరారు. ఏపీ తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హెూం గార్డులను సొంత రాష్ట్రాలకు బదిలీ చేసేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం 400మంది ఏపీ స్థానికతకలిగిన హోంగార్డులు తెలంగాణలో పనిచేస్తున్నారని..వారిని రాష్ట్రానికి రప్పించేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వేతనం పెంపుతోపాటు పోలీసు సెలక్షన్లలో నిబంధనలను సడలించి హెూంగార్డులకు అవకా శాలు కల్పించాలని విజ్ఞప్తిచేశారు.ఈ అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసు కుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు.



ముఖ్యమంత్రి చంద్రబాబును మంగళవారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర బీజేపీ కొత్త అధ్యక్షుడు మాధవ్. మాధవ్ ఎంపికపట్ల సీఎం చంద్రబాబు ఆనందం వ్యక్తం చేస్తూ.. శుభాకాంక్షలు తెలిపారు.

# మరో ఆరునెలల్లోనే అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ




- భారత సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్
- ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం
- జీసీసీ గ్లోబల్ లీడర్లకు మంత్రి నారా లోకేష్ పిలుపు

బెంగుళూరు (చైతన్యరథం): ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ టెక్నాలజీ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల (జీసీసీ)పై పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఏపీ ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. దేశంలో పేరెన్నిగన్న దిగ్గజ జీసీసీ సంస్థల ప్రతినిధులతో కలిసి మంత్రి లోకేష్ బెంగుళూరు మాన్యత ఎంబసీ బిజినెస్ పార్కులో మంగళవారం రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఇప్పుడు ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయం. టీసీఎస్, ఐబిఎం, ఎల్ అండ్ టి వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో దేశంలోనే తొలిసారిగా ఏపీ రాజధాని అమరావతిలో మరో ఆరునెలల్లోనే క్వాంటమ్ వ్యాలీ ఆవిష్కృతం కాబోతోందన్నారు. ఇది భారత్ సాంకేతిక విప్లవంలో గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుంది.

మరోవైపు విశాఖ మహా నగరం ఐటి హబ్‌గా తయారవుతోంది. విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రస్తుతం ఏపీలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలు చేస్తున్నాం. దేశం లో మరే రాష్ట్రం ఇవ్వని విధంగా రాయితీలు అందజే స్తున్నాం. అధునాతన సాంకేతికతలకు నిలయంగా మారుతున్న ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

ఈ రోడ్ షోలో లోవ్స్ ఇండియా ఎండి అంకుర్ మిట్టల్, రోల్స్ రాయ్స్ వైస్ ప్రెసిడెంట్ హరిహరన్ గణేశన్, శాక్స్ గ్లోబల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మధు నటేశన్, జెసి పెన్నీ ఇండియా ఎండి కౌశిక్ దాస్, లులూ లెమన్ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ మైసూర్, డెల్టా ఎయిర్ లైన్స్ డైరెక్టర్ సైఫ్ అహమ్మద్ షరీఫ్, విక్టోరియా సీక్రెట్ వైస్ ప్రెసిడెంట్ వసుధారిణి శ్రీనివాసన్, నసుని ఇండియా సీనియర్ డైరెక్టర్ పెద్దరెడ్డెప్ప, ఎఎన్ జెసిఎఫ్ఓ కవితా రమేష్, ఆస్ట్రల్ ల్యాబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శివానంద ఆర్.కోటేశ్వర్, జాగ్వర్ ల్యాండ్ రోవర్ సిఇఓ లలితా ఇంద్రకంటి, ఏపీ ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు.

# విశాఖలో జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్

- ఏఎన్ఎస్ఆర్ సంస్థతో ఎంఓయూ
- 10వేల ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం
- జీసీసీ, ఐటీ రంగాల్లో 5లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం
- ఏడాదిలోనే ప్రపంచ దిగ్గజాలను ఆకర్షించడం మా తొలి విజయం
- ఏఎన్ఎస్ఆర్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్






బెంగళూరు (చైతన్యరథం): గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ) స్థాపన, నిర్వహణలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖపట్నంలో జీసీసీలకోసం ఒక ప్రత్యేకమైన ఇన్నోవేషన్ క్యాంపస్‌ను స్థాపించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయూ)పై సంతకంచేసింది. రాష్ట్ర ఐటి,ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్‌సమక్షంలో ఈమేరకు కుదిరిన ఒప్పందం ప్రకారం ఏఎన్ఎస్ఆర్ సంస్థ మధురవాడ ఐటీ క్లస్టర్‌లో అత్యాధునిక జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు పెట్టుబడులు పెట్టనుంది. ఈక్యాంపస్ ద్వారా రాబోయే ఐదు సంవత్సరాల్లో 10వేలమందికి పైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఆంధ్రప్రదేశ్‌లోని అత్యుత్తమ ప్రతిభ గల పర్యావరణ వ్యవస్థను ఉపయోగించుకోవడంలో ప్రపంచస్థాయి సంస్థలకు ఏఎన్ఎస్ఆర్ మద్దతునిస్తుంది. ఏఎన్ఎస్ఆర్ సంస్థ సిఇఓ లలిత్ అహూజా మాట్లాడుతూ... ప్రపంచ స్థాయి ప్రతిభ,బలమైన మౌలిక సదుపాయాలు, విజనరీ లీడర్ షిప్ మేలు కలయికగా ఉన్న విశాఖ మహానగరం అద్భుతాలను సృష్టిస్తుందన్నారు. విశాఖలో తాము ఏర్పాటుచేసే ఇన్నోవేషన్ క్యాంపస్ ప్రపంచస్థాయి ప్రతిష్టాత్మక సంస్థలకు గమ్యస్థానంగా మారబోతోందని చెప్పారు.

### 20 లక్షల ఉద్యోగాలు లక్ష్యం: మంత్రి లోకేష్

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే నాలుగేళ్లలో ఏపీలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది తమ లక్ష్యం అన్నారు. ఇందులో ఐటీ, జీసీసీ రంగాల్లోనే 5లక్షల ఉద్యోగాలు కల్పించబోతున్నాం. ఇందుకోసం విశాఖ మహానగరం నుంచే మా ప్రయాణం ప్రారంభించాం. దీనిని మేం టార్గెట్‌గా మాత్రమేగాక ఒక ఉద్యమంలా స్వీకరించాం. బెంగళూరు, గోవా నగరాల మేలు కలయిక విశాఖ నగరం. వ్యాపారానికి అనుకూలమైన నగరంగానే గాక ప్రతిభను ఆకర్షించే ప్రాంతంగా విశాఖను తయారు చేయాలన్నది మా విధానం.ఇందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### జీసీసీలదే కీలకపాత్ర

మా ఆర్థిక వృద్ధి వ్యూహంలో జీసీసీలదే కీలకపాత్ర, కొద్దినెలల్లోనే మేము ఈ రంగంలో గ్లోబల్ ప్లేయర్లను ఆకర్షించడం మా తొలి విజయం. జీసీసీలను స్ట్రాటజిక్ హబ్ లుగా మార్చేందుకు ఇప్పటికే చర్యలు చేపట్టాం. ఇందులో భాగంగా టీసీఎస్, కాగ్నిజెంట్‌లకు ఎకరా 99 పైసలకే భూములను కేటాయించాం. భారత్ లోని టాప్–100ఐటికంపెనీలను ఏపీకి రప్పించాలన్నదే మా లక్ష్యం. కేవలం ప్రోత్సహకాలు అందించడమేగాక అందుకు తగ్గ ఎకో సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. జీసీసీల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాలు, క్లౌడ్, ఏఐ సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ ఇంజనీరింగ్‌ను బలోపేతం చేస్తూ టాలెంట్ పైప్‌లైన్ కోసం పలు కంపెనీలతో కలసిపనిచేస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

### విశాఖపై ప్రపంచస్థాయి సంస్థల దృష్టి

విశాఖ నగరంపై ఇప్పటికే ప్రపంచస్థాయి సంస్థలు దృష్టి సారించాయి. గూగుల్ సంస్థ అమెరికా వెలుపల తొలిసారిగా అతిపెద్ద డేటా సెంటర్‌ను నిర్మించబోతోంది. భారతదేశంలోనే అతిపెద్ద డేటా సిటీని విశాఖలో అభివృద్ధి చేస్తున్నాం. ఇక్కడ హైపర్ స్కేల్ క్లౌడ్ మౌలిక సదుపాయాలు, ఏఐ ల్యాబ్‌లు, ఎనలిటిక్ హబ్‌లు, కంప్యూటింగ్ క్లస్టర్లతో కలసి ఉంటాయి. విశాఖ నగరం ప్రపంచంలోనే డిజిటల్ లీడర్ షిప్‌కు సిద్ధం ఉందనడానికి ఇదొక సంకేతం. మేము కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం కాకుండా ఫలితాలపై శ్రద్ధ వహిస్తున్నాం. టీసీఎస్, కాగ్నిజెంట్ రాకతో ఐటీ, జీసీసీ రంగాల్లో 5లక్షల ఉద్యోగాలు సాధించాలన్న మా లక్ష్యంలో 12శాతం ఇప్పటికే నెరవేరింది. ఎమర్జింగ్ సిటీస్ ఫ్రేమ్ వర్క్‌లో భాగంగా అమరావతి, తిరుపతి, అనంతపురం, కాకినాడ వంటి నగరాల్లో స్మార్ట్ ఇన్‌ఫ్రాస్ట్రర్ అభివృద్ధి చేస్తున్నాం. గ్లోబల్ సిటీ విశాఖకు మెరుగైన ఎయిర్ కనెక్టివిటీ కోసం భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు నిర్మిస్తున్నాం. విశాఖ నగరాన్ని ప్రపంచ జీసీసీ నూతన రాజధానిగా మార్చేందుకు మాతో కలసి పనిచేయండి.విశాఖలో నూతనాధ్యాయం కోసం మేం చేస్తున్న కృషిలో భాగస్వాములు కావాలని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ పాల్గొన్నారు.



# విశాఖకు ప్రతిష్టాత్మక సత్వా గ్రూప్

- సాధించిన మంత్రి నారా లోకేష్
- 30 ఎకరాల్లో అత్యాధునిక ప్రాజెక్ట్ అభివృద్ధి
- రూ.1500 కోట్ల పెట్టుబడి, 25 వేల ఉద్యోగాలు
- సంస్థ ఎండీతో ఫలించిన మంత్రి లోకేష్ చర్చలు
- అంతకుముందే జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ఏఎన్ఎస్ఆర్ సంస్థతో ఎంఓయూ
- విశాఖ వచ్చేందుకు ఒకే రోజు రెండు దిగ్గజ కంపెనీల సంసిద్ధత
- మంత్రి లోకేష్ బెంగళూరు పర్యటన సూపర్ సక్సెస్



బెంగళూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల కోసం మంత్రి నారా లోకేష్ జరిపిన బెంగళూరు పర్యటన సూపర్‌సక్సెస్ అయింది. ప్రముఖ రియాలిటీ సంస్థ సత్వా గ్రూపు ప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ చర్చలు జరిపిన కొద్ది గంటల్లోనే ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేస్తూ ఆ సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. సత్వా గ్రూపు ఆధ్వర్యాన విశాఖ నగరంలో 30 ఎకరాల విస్తీర్ణంలో సత్వా వాంటేజ్ మిక్స్‌డ్ డెవలప్‌మెంట్ క్యాంపస్‌ను రూ.1500కోట్లతో ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించింది. దీనిద్వారా ప్రత్యక్షంగా 25వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయి. అదే విధంగా మంత్రి లోకేష్ బెంగుళూరు పర్యటన లోనే ఏఎన్ఎస్ఆర్ సంస్థ విశాఖలో 10వేల ఉద్యోగాలు కల్పించే జీసీసీ ఇన్నోవేషన్ క్యాంపస్ ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వంతో ఎంఓయు కుదుర్చు కుంది. మంత్రి నారా లోకేష్ చర్చల ద్వారా ఒకేరోజు విశాఖపట్నంలో 35వేల మందికి ఉద్యోగాలు కల్పించే రెండు భారీ ప్రాజెక్టులను రప్పించి రికార్డు సృష్టించారు.

రూ.1,500కోట్ల ప్రణాళికాబద్ధమైన పెట్టుబడితో సత్వా గ్రూప్ విశాఖలో అభివృద్ధి చేసే ప్రాజెక్ట్.. గ్రేడ్ ఏ కార్యాలయ స్థలాలు, ప్రీమియం నివాస వసతులు, ఇంటిగ్రేటెడ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్‌ను కలిగి ఉంటుంది. వీటిని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభి వృద్ధి చేస్తారు. నివాస అపార్ట్‌మెంట్లతో పాటు, అత్యాధు నిక వసతులతో కార్యాలయ భవనాలు, రిటైల్ అవుట్ లెట్లు, వినోద కేంద్రాలు, రెస్టారెంట్లు ఉంటాయి. ఈ క్యాంపస్ అందుబాటులోకి వస్తే,25,000కంటే ఎక్కువ ప్రత్యక్ష ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని భావిస్తున్నా రు, ఇది వైజాగ్ సామాజిక-ఆర్థిక అభివృద్ధికి ఉత్ప్రేరకంగా నిలుస్తుంది.

అంతకు ముందు బెంగళూరులో సత్వా గ్రూపు ఎండీ బిజయ్ అగర్వాల్‌తో మంత్రి లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో జీసీసీలను ఆకర్షించడానికి ప్లగ్ అండ్ ప్లే మోడల్, ప్రీ-బిల్డ్ మౌలిక సదుపాయాలను అభివృద్ధికి సహకారం అందించాలని మంత్రి లోకేష్ కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ రంగానికి పూర్తి అనుకూల వాతావరణం నెలకొని ఉంది, పెట్టుబడులు పెట్టాల్సిందిగా విజ్ఞప్తిచేశారు. మంత్రి లోకేష్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన సత్వా గ్రూప్ కొద్ది గంటల్లోనే విశాఖలో ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక క్యాంపస్ అభివృద్ధికి సంసిద్ధత వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేసింది.

ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ల మంత్రి నారా లోకేష్ ఇచ్చిన ప్రెజెంటేషన్ తమకు ఎంతగానో ఆకట్టుకుందని ఆ ప్రకటనలో సత్వా గ్రూప్ తెలిపింది. మంత్రి లోకేష్ చురుకైన నాయకత్వం, పరిశ్రమలపై ఆయన దూరదృష్టి, మొక్కవోని నిబద్ధతను హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపింది. ఏపీలో అమలు చేస్తున్న ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, సింగిల్ విండో అనుమతులు పెట్టుబడులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయన్నారు.

1986లో ఏర్పాటైన సత్వ గ్రూప్.. రియల్ ఎస్టేట్ అభివృద్ధి, వాణిజ్య, నివాస, విద్య, డీ అండ్ బీ సొల్యూషన్స్, హాస్పిటాలిటీ, రిటైల్, కో-లివింగ్, కో-వర్కింగ్ అండ్ డేటా సెంటర్లతోపాటు జీసీసీ ఆర్గనైజేషన్ గ్రౌండింగ్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, క్లయింట్ మేనేజ్‌మెంట్‌లో పేరొందింది. దేశవ్యాప్తంగా ఎన్నో అత్యాధునిక ప్రాజెక్టులను చేపట్టింది. బెంగళూరులో ఆకాశహర్మ్యాల నిర్మాణంలో, అంతర్జాతీయ స్థాయి కార్యాలయాలు, కమ్యూనిటీల అభివృద్ధితో ఈ సంస్థ పాత్ర ఎనలేనది. సత్వ గ్రూప్‌కు నేడు దేశవ్యాప్తంగా ప్రపంచ స్థాయి ఐటీ పార్కులు, వాణిజ్య కేంద్రాలు, నివాస టౌన్‌షిప్‌లు, హాస్పిటాలిటీ, ప్రధాన నగరాల్లో రిటైల్ అవుట్‌లెట్లు ఉన్నాయి. దేశంలోని పలు నగరాల్లో ఇప్పటివరకు 142 ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేసిన డైనమిక్ రియల్ ఎస్టేట్ సమ్మేళనం సత్వ గ్రూప్. 80మిలియన్ చదరపు అడుగులకు పైగా ప్రణాళికలు, అభివృద్ధి దశలో ఉన్నాయి. కేవలం రియల్ ఎస్టేట్ రంగంలోనేగాక ఈ గ్రూప్ గ్రీన్‌వుడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ చైన్ కలిగి ఉంది. సత్వా గ్రూపు విశాఖలో చేపట్టబోయే వాంటేజ్ ప్రాజెక్టులో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా గ్రేడ్ - ఏ ఆఫీసులు, ప్రీమియం రెసిడెన్షియల్ యూనిట్లు, స్టార్ అర్బన్ సదుపాయాలు ఏర్పాటుచేస్తారు. అధునాతన సాంకేతికతలతో దూసుకెళ్తున్న విశాఖ మహానగర అభివృద్ధిలో సత్వా క్యాంపస్ మైలురాయి కానుంది.



# ఆంధ్రప్రదేశ్ రియాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టండి

## - ప్రెస్టేజ్ గ్రూప్ చైర్మన్ ఇర్ఫాన్‌కు మంత్రి లోకేష్ వినతి





బెంగుళూరు(చైతన్యరథం): శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని ప్రెస్టేజ్ గ్రూపు ప్రతినిధులకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్‌శాఖల మంత్రి నారా లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రెస్టేజ్ గ్రూప్ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ జాయాద్ నోమాన్‌లతో మంగళవారం మంత్రి లోకేష్ బెంగుళూరులో భేటీఅయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు పూర్తి అనుకూలవాతావరణం నెలకొని ఉందన్నారు. సుమారు రూ.65వేలకోట్ల రూపాయలతో అమరావతి రాజధాని పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థల రాకతో విశాఖపట్నం ఐటి హబ్‌గా మారుతోంది. రిలయన్స్, రెన్యూ వంటి సంస్థలు రాయలసీమలో ఫుడ్ ప్రాసెసింగ్, గ్రీన్ ఎనర్జీ రంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్ట బోతున్నాయి.ఏడాది కాలంలోనే రాష్ట్రంలో వివిధ సంస్థలు రూ.9.5లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. అన్నివిధాల అనుకూలమైన వాతావరణం కలిగిన ఏపీ రియాలిటీ రంగంలో పెట్టు బడులు పెట్టండి. ప్లగ్ అండ్ ప్లే మోడల్ ప్రీ బిల్డ్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకారం అందించాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు.

దేశంలో ప్రఖ్యాత రియల్ ఎస్టేట్ డెవలపర్స్ కంపెనీల్లో ప్రెస్టేజ్ గ్రూప్ ఒకటి. బెంగళూరు, చెన్నై,హైదరాబాద్, కొచ్చి, ముంబై, మంగళూరు, గోవా, ఢిల్లీ-ఎన్‌సీఆర్ సహా 13ప్రధాన భారతీయనగరాల్లో ప్రెస్టీజ్ గ్రూప్ బలమైన ఉనికిని కలిగి ఉంది. ఈ కంపెనీ సుమారు 180 మిలియన్ చదరపు అడుగుల అభివృద్ధి చెందిన ప్రాంతాన్ని కవర్‌చేస్తూ 350కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేసింది. ప్రస్తుతం 56ప్రాజెక్టులు భవిష్యత్ అభివృద్ధికి పైప్ లైన్‌లో ఉన్నాయి.భారతదేశంలో CRISIL DA 1+ రేటింగ్‌ను అందుకున్న ఏకైక రియల్ ఎస్టేట్ డెవలపర్ సంస్థ ప్రెస్టీజ్.మంత్రి లోకేష్ వినతిపై ప్రెస్టేజ్ చైర్మన్ ఇర్ఫాన్ రజాక్ స్పందిస్తూ...ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

చైతన్యరథం

## మహిళలంటే
# ఇంత ద్వేషభావమా

**- వైసీపీ నేతలపై మంత్రి లోకేష్ మండిపాటు**



అమరావతి (చైతన్యరథం): నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్రంగా తప్పుబట్టారు. వైసీపీ నాయకులకు మహిళలంటే ఇంత ద్వేషభావమా అని ప్రశ్నించారు. పెద్ద పెద్ద చదువులు చదివితే సరిపోదు. కనీస ఇంగితజ్ఞానం ఉండాలి. మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం నేరం, దారుణం. తల్లి, చెల్లిని తరిమేసిన అధినేత జగన్ రెడ్డిని ఆ పార్టీ నేతలు ఆదర్శంగా తీసుకున్నట్టున్నారు. మహిళల జోలికి వచ్చినా, ఆడవారిపై అవాకులు చెవాకులు పేలినా ఊరుకునేందుకు ఇది జగన్ జంగిల్ రాజ్ కాదు.. మహిళలకు అండగా నిలిచే ప్రజాప్రభుత్వం అని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

## శివశక్తి దత్తా ఆత్మకు శాంతి చేకూరాలి

**- మంత్రి లోకేష్ సంతాపం**



అమరావతి (చైతన్యరథం): ప్రముఖ సంగీత దర్శకులు ఎం.ఎం కీరవాణి తండ్రి శివశక్తి దత్తా పరమపదించడం పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం తెలియజేశారు. కళలపై ఆసక్తి కలిగిన శివశక్తి దత్తా చిత్రకారుడిగా, గీత రచయితగా సినీ రంగానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. తన అసాధారణ ప్రతిభతో అందరినీ ఆకట్టుకున్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రోజురోజుకీ మరింత దిగజారుతున్న వైసీపీ నేతలు

- ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు దారుణం
- జగన్‌రెడ్డి మద్దతుతోనే పేట్రేగిపోతున్న ఆ పార్టీ నేతలు
- మహిళాలోకానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలి
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా డిమాండ్



అమరావతి (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి డైరెక్షన్‌లో వైసీపీ నేతలు రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా విద్వేషం సృష్టించేలా, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మండిపడ్డారు. రోజుకో రూపంలో కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని, బడుగు బలహీన వర్గాల సంక్షేమాన్ని అడ్డుకునే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడ బిడ్డల పట్ల వైసీపీ నేతలు రోజు రోజుకు దిగజారిపోయి మాట్లాడుతున్నారు.టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలపై ఇంతవరకు జగన్ రెడ్డి స్పందించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. రాజకీయంగా విమర్శలు చేసినప్పుడు రాజకీయంగానే ఎదుర్కోవాలని కానీ... ఇలా సంస్కారహీనంగా మాట్లాడటం వైసీపీ నేతలకే చెల్లింది. మహిళలను వేశ్యలు, సంకర జాతి అంటూ వైసీపీ నేతలు కుసంసస్కారంతో మాట్లాడినా జగన్ రెడ్డి ఒక్కరోజు కూడా ఖండించలేదు. జగన్ రెడ్డి మద్దతుతోనే వైసీపీ నేతలు మహిళల పట్ల పేట్రేగిపోయి మాట్లాడుతున్నారు. జగన్ రెడ్డి వెంటనే యావత్ మహిళా లోకానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని పల్లా డిమాండ్ చేశారు.

## పాపాలు చేసిన మీరు..
# నాకు శాపాలు పెట్టడం ఏమిటి

- కడప ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థులతో ఆడుకుంది మీరే
- లోపాలు సవరిస్తూ గాడిన పెడుతున్న కూటమి ప్రభుత్వం
- జగన్‌కు మంత్రి లోకేష్ కౌంటర్



అమరావతి (చైతన్యరథం): కడప ఆర్కిటెక్చర్ అండ్‌ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంది మీరే కదా జగన్, ఇప్పుడు దొంగే.. దొంగా దొంగ అన్నట్టు, ఎందుకీ నాటకాలు.. అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్‌లో లోకేష్ పోస్ట్ చేశారు. 2020-21లో మొదటి బ్యాచ్ ప్రారంభమయింది.యూనివర్సిటీకి కనీసం సొంత బిల్డింగ్ లేకుండా, ఫుల్‌టైం ఫ్యాకల్టీ కూడా లేకుండా 3 ఏళ్ళు నడిపించింది మీ ప్రభుత్వంలో కాదా? కనీసం ఫుల్ టైం ఫ్యాకల్టీ కూడా లేకుండా కన్సల్టెంట్లతో నడిపించి, విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు. కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్(సీఓఏ) అనుమతి లేకుండా మీరు చేసిన నిర్వాకం వల్ల, 2020-21, 2021-22, 2022-23 బ్యాచ్‌కి సంబంధించిన విద్యార్థులు నష్టపోయారు. దీని ప్రభావం ఈ ఏడాది ADCETపై కూడా పడింది. తనిఖీల కోసం వచ్చిన సీఓఏ.. 2024 జూలై 1,2తేదీల్లో యూనివర్సిటీని సంద ర్శించి,కనీస సౌకర్యాలు కూడా లేవంటూ, యూనివర్సిటీలో లోపాలపై అదే నెల 26న నోటీసులు ఇచ్చింది.దీనిపై ఆగస్ట్ 7న మా ప్రభుత్వం ప్రభుత్వం వివరణ ఇచ్చింది.క్యాడర్ వైజ్ ఫ్యాకల్టీలేదు అంటూ 2020-21, 2021-22, 2022-23 బ్యాచ్‌కి అనుమతులు ఇచ్చేదిలేదని 2024 అక్టోబర్ 25న సీఓఏ తెలిపింది. తరువా త నవంబర్ 20న ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రిన్సిపాల్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లని తాత్కాలిక పద్ధతిలో నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించి ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఈ ఏడాది జూలై 2న అనుమతి మంజూరుచేసి, ఇదే విషయాన్ని 3వ తేదీన సీఓఏకి తెలియ చేసిందని మంత్రి లోకేష్ వివరించారు.

### మా ప్రభుత్వం తీసుకున్న చర్యలు

కనీస సిబ్బంది లేకపోవడం వల్ల, APSCHEకి లేఖలుపంపి, ADCET-2025 కి కన్వీనర్‌ను నియమించాల్సిందిగా కోరాం.

యూనివర్సిటీ శాశ్వత భవనాల నిర్మాణం కోసం ఏర్పాట్లు చేస్తున్నాం.

మీ హయాంలో ఇచ్చిన రెగ్యులర్ అధ్యాపక నియామక నోటిఫికేషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టే ఆర్డర్ ఇవ్వడంతో, విద్యార్థులు నష్ట పోకుండా సిబ్బందిని నియమించటానికి చర్యలు తీసుకున్నాం

మీ హయాంలో కనీసం రెగ్యులర్ అధ్యాపకులు లేకుండా కన్సల్టెంట్లతో నడిపించారు. యూనివర్సిటీకి కనీసమైన సౌకర్యాలు, భవనాలు కూడా లేకుండా నడిపింది మీరు. మీ పాపాలను సరి చేస్తూ, విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి లోకేష్ తెలిపారు.

# జగన్ భయంకర కుట్ర

- రాష్ట్ర ఇమేజ్ దెబ్బతీయటమే ధ్యేయం
- ఏపీఎండీసీ రుణం అడ్డుకునేందుకు కుయుక్తులు
- పెట్టుబడిదారులకు ఈ-మెయిల్స్, కోర్టులో పిటిషన్లు, ఆర్బీఐ/సెబీకి ఫిర్యాదులు
- ఇన్నిచేసినా బాండ్లు ఓవర్ సబ్‌స్క్రైబ్
- జగన్ అండ్ కోపై దేశద్రోహం కేసులు పెట్టాలి
- ఆర్థికమంత్రి పయ్యావుల ధ్వజం




అమరావతి (చైతన్యరథం): ఏపీకి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేందుకు వైసీపీ అధ్యక్షుడు జగన్ కుట్రలు పన్నుతున్నారని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ అండ్ కో చేస్తున్న కుట్రలను దేశద్రోహంగా పరిగణించి వారిపై కేసులు నమోదు చేయాలని సీఎం చంద్రబాబును ఆయన కోరారు. అమరావతిలో మంగళవారం నిర్వహించినమీడియా సమావేశంలో పయ్యావుల మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ప్రభుత్వ ఖజానా, ప్రజలపై అవ్యాజమైన ప్రేమను చూపిస్తున్నట్లు నటిస్తూ రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజల్లోకి అసత్యాలు తీసుకెళ్లేందుకు వైసీపీహయాంలో ఆర్థిక మంత్రిగా పనిచేసిన బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రెస్‌మీట్లు పెడుతుంటే జగన్ 'ఎక్స్' లో పోస్టులు చేస్తున్నారు. ప్రజలు తమకు ఓట్లేయలేదనే అక్కసును రాష్ట్రంపై చూపుతూ కుట్రలు పన్నుతున్నారనేందుకు బలమైన ఆధారాలే ఉన్నాయి. రాష్ట్రాభివృద్ధికై ఏపీఎండీసీ బాండ్ల ద్వారా రూ.9 వేల కోట్ల మేర ఋణాలు తెచ్చేందుకు ప్రభుత్వం జి.ఓ.నెం.32ను ఈ ఏడాది మార్చిలో జారీ చేసినప్పటి నుండి ఆ ఋణం రాకుండా అడ్డు పడేందుకు విఫలయత్నం చేశారు. దీనిని అడ్డుకునేందుకు జర్మనీలో పనిచేస్తున్న వైసీపీ అభిమాని, విప్రో ఉద్యోగి ఉదయభాస్కర్‌తో బాంబే మార్కెట్‌లోని పెట్టుబడిదారులకు 200 ఈ- మెయిల్స్ పెట్టించారు. పెట్టుబడిదారులు దీన్ని సీరియస్‌గా తీసుకోకపోవడంతో బుగ్గన, జగన్ ప్రెస్‌మీట్లు, ఎక్స్ పోస్టులతో రంగంలోకి దిగారు. అవి పనిచేయకపోవటంతో వైసీనీ నేత లేళ్ల అప్పిరెడ్డితో న్యాయస్థానంలో పిటిషన్ వేయించారు.ఆ పాచిక కూడా పారకపోవడంతో వైసీపీకిచెందిన రాజ్యసభ సభ్యులు, ఫైనాన్సు స్టాండింగ్ కమిటీ సభ్యులతో కేంద్ర ప్రభుత్వానికి, ఆర్.బి.ఐ.కి, సెబీకి ఫిర్యాదు చేయించారు. గతంలో వారు ప్రవేశపెట్టిన డైరెక్టు డెబిట్ మెకానిజమ్ తప్పని గగ్గోలుపెడుతూ ఎంతో రాద్ధాంతం చేశారు. కానీ ఈ విధానాన్నే దేశ వ్యాప్తంగా అనుసరిస్తున్నారు. ఇన్ని చేసినప్పటికీ ఆర్బీఐ, సెబీ క్లియరెన్సు ఇవ్వడంతో పెట్టుబడిదారులు ముందుకు వచ్చారు. వీళ్లు ఎన్ని కుట్రలు చేసినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేదు. ఏపీఎండీసీ బాండ్లు ఓవర్‌గా సబ్ స్క్రైబ్ చేశారని మంత్రి పయ్యావుల తెలిపారు.

### నీచ రాజకీయం..

ఈ కుట్ర వల్ల 4 గంటల్లో రావాల్సిన ఆర్థికపరమైన అనుమతులు 15 రోజుల ఆలస్యంగా వచ్చాయి. ఏ తప్పూ చేయలేదు కాబట్టి విచారణ పూర్తవ్వాలని వేచి చూశాం. జగన్ హయాంలో తాకట్టు పెట్టి మరీ రుణాలు తీసుకున్న జాబితా బయట పెట్టాలా? సెబీ, ఆర్బీఐ ఇప్పుడు ఇచ్చిన క్లీన్‌చిట్‌పై వైసీపీ నేతలు ఏం సమాధానం చెబుతారని మంత్రి పయ్యావుల నిలదీశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పయ్యావుల తెలిపారు. రాష్ట్రం బాగుండాలని ఉద్యోగులు పడిన తపన, వాళ్ళు చేసిన పోరాటాలు తమకు తెలుసన్నారు.

ఇప్పటికైనా వాళ్లు ఏడుపులు ఆపితే మంచిది. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా వీరు చేసిన తప్పుడు ప్రచారానికి, రాద్ధాంతానికి వీరిపై దేశ ద్రోహం కేసులు పెట్టాలని పయ్యావుల డిమాండ్ చేశారు. ప్రజలపై అవ్యాజమైన ప్రేమ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులపై ఆవేదన అంటూ వారు చూపిస్తున్నదంతా నటనే. ప్రజలు తమకు ఓట్లు వేయలేదన్న అక్కసుతో, ప్రజల సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని పరోక్షంగా అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది ఎంతటి నీచ రాజకీయం. రాష్ట్రానికి మంచి జరగాలని, పెట్టుబడులు రావాలని, తద్వారా వేల మందికి ఉపాధి లభించాలని కోరుకునే ఏ వ్యక్తైనా ఇలా చేస్తాడా అని మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# చెల్లెలు వరుసయ్యే నాపై నీచ వ్యాఖ్యలు

- వైసీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డిపై ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆగ్రహం
- చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు
- జగన్‌రెడ్డికి, ఆయన పార్టీ వారికి చెల్లెళ్లను గౌరవించే సంస్కృతి లేదని ఆవేదన






నెల్లూరు (చైతన్యరథం): జగన్ పార్టీ నీచసంస్కృతికి తెరదీసిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మండిపడ్డారు. తనపై అభ్యంతరకర, అసభ్య వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలంటూ నెల్లూరు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ప్రశాంతిరెడ్డి మంగళవారం ఫిర్యాదు చేశారు. ప్రసన్నకుమార్ రెడ్డి తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఈ ఫిర్యాదులో ప్రశాంతిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రసన్న కుమార్ రెడ్డి తనపై వ్యక్తిగతంగా అసభ్యకర పదజాలంతో ధూషణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఏఎస్పీకి ప్రసన్న కుమార్ రెడ్డిపై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశానని, పోలీసులు చట్టపరంగా ఆయనపై చర్యలు తీసుకుని అరెస్టు చేయాలని కోరారు. తనపై ప్రసన్న కుమార్ రెడ్డి దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలందరినీ వైసీపీ నేతలు దారుణంగా కించపరుస్తున్నారని ధ్వజమెత్తారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక వైసీపీ నేతలు తప్పుడు మార్గాన్ని ఎన్నుకున్నారని విమర్శించారు. భర్త చనిపోయిన తాను, అత్తవారింట్లో అందరి అనుమతితో ఎంపీ వేమిరెడ్డిని వివాహం చేసుకున్నానని తెలిపారు. గత ఎన్నికల సమయం నుంచి తన మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రసన్న కుమార్ రెడ్డి, వైసీపీ నేతలు నీచపు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆవేదన వ్యక్త చేశారు. అప్పటి నుంచి కోవూరు మహిళాలోకం తన వెంట అండగా నిలిచిందని తెలిపారు. చెల్లెలు వరుసయ్యే తనపై ప్రసన్న కుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. జగన్ మోహన్ రెడ్డికి, వైసీపీ నేతలకి చెల్లెళ్లని గౌరవించే సంస్కారం లేదని దుయ్యబట్టారు. మహిళలని కించపరుస్తూ, వారి మానసిక స్థైరాన్ని దెబ్బతీసేందుకు జగన్ పార్టీ కుట్రలు చేస్తోందని ధ్వజమెత్తారు.

మహిళలపై వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తే, జగన్ ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. మహిళలు ఎదగకూడదనే పగతోనే వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ.. మహిళలకి అన్నిరంగాల్లో 33శాతం రిజర్వేషన్లు ఇస్తోందని స్పష్టం చేశారు. మంత్రి నారా లోకేష్ నెల్లూరు పర్యటన సక్సెస్ కావడంతో వైసీపీ నేతలు తట్టుకోలేకపోయారని.. ఆ వెంటనే ప్రసన్న కుమార్ రెడ్డి తనపై దుర్మార్గమైన వ్యాఖ్యలు చేశారని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఆగ్రహించిన మహిళలు**

ప్రసన్న డౌన్ డౌన్ అన్న నినాదాలతో కోవూరు మారుమోగింది. సభ్య సమాజం తలదించుకునేలా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అనుచిత వాఖ్యలకు నిరసిస్తూ వందలాదిగా మహిళలు ప్ల కార్డులు చేతపట్టుకొని రోడెక్కారు. ఆగ్రహించిన మహిళా జనం ప్రసన్నను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను కించపరిచే ప్రసన్న దుష్ట చేష్టలను నిరసిద్దాం..స్త్రీలను కించపరిచే నీచ సంస్కృతకి సమాధి చేద్దామంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ప్రసన్నా నీకు అక్క చెల్లెళ్ళు లేరా .. మహిళలను కించపరిచే శిఖండి చేష్టల మానవా.. అంటూ శాపనార్ధాలు పెట్టారు. మహిళలను కించపరిచే దిగజారుడు రాజకీయాలు చేసే క్యారెక్టర్ లెస్ ప్రసన్నను రాజకీయాల నుంచి శాశ్వతంగా బహిష్కరించాలంటూ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. కోవూరు జనం ఛీ కొట్టినా నిన్ను చిత్తూ చిత్తుగా ఓడించినా నీకు బుద్ధి రాలేదా.. ప్రశాంతమ్మ జోలికొస్తే సమాధి కడతాం అంటూ హెచ్చరించారు.

## నోటి దురుసు తగ్గని వైసీపీ నేతలు

- మహిళలపై అసభ్య వ్యాఖ్యలకు చట్టప్రకారం చర్యలు
- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి (చైతన్యరథం): మహిళల వ్యక్తిత్వాన్ని అవహేళన చేస్తూ కించపరచే వ్యాఖ్యలు చేయడం వైసీపీ నాయకులకు ఒక అలవాటుగా మారిపోయిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆగ్రహవ వ్యక్తం చేశారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అత్యంత అభ్యంతరకరమన్నారు. ఆ మాటలకి సభ్య సమాజం సిగ్గుపడుతుంది. వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం, మహిళలను కించపరచడాన్ని ప్రజాస్వామికవాదులందరూ ఖండించాలి. ప్రశాంతి రెడ్డిపైనా, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డిపైనా ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అందరికీ బాధ కలిగించాయి. మహిళల గౌరవానికి భంగం కలిగించినా, అసభ్య వ్యాఖ్యలు చేసినా చట్ట ప్రకారం చర్యలుంటాయి. అధికారంలో ఉన్నప్పుడూ ఆ పార్టీ నాయకులు నోటి దురుసుతో అసభ్యంగా వ్యాఖ్యలు చేశారు. నిండు శాసనసభలో కూడా అదే విధంగా మాట్లాడటంతో.. ప్రజలు సరైన రీతిలో తీర్పు చెప్పారు. అయినప్పటికీ వదరుబోతు మాటలు వదల్లేకపోతున్నారు. మహిళా సమాజం మరోసారి ఆ పార్టీకి తగిన విధంగా సమాధానం చెబుతుందని పవన్ హెచ్చరించారు.

## ఇష్టానుసారం మాట్లాడితే సహించేది లేదు

- సభ్య సమాజం తలదించుకునేలా ప్రసన్న వ్యాఖ్యలు
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

అమరావతి (చైతన్యరథం): కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిపై వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మండిపడ్డారు. ఒక మహిళా ఎమ్మెల్యేపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసిన ప్రసన్న కుమార్ రెడ్డి మానవజాతికే కళంకమన్నారు. పవిత్ర నదులకు గంగా, యమునా, కావేరి అని స్త్రీమూర్తుల పేర్లు పెట్టుకుని దుర్గా, కాళీ, అమ్మవార్లను ఆరాధించే మన సంస్కృతి.. స్త్రీ మూర్తులకు చేతులెత్తి మొక్కమంటుంటే, వైసీపీ నేతలు మాత్రం నోటికొచ్చినట్లు దూషించడం దుర్మార్గమని మండిపడ్డారు. దేశాన్ని మాతృభూమిగా పిలుచుకొని తరించే ప్రతి భారతీయుడు గౌరవించే మహిళలను వైసీపీ నేతలు ఇష్టానుసారంగా మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. సొంత తల్లిని, చెల్లిని గౌరవించలేని జగన్ దగ్గర పనిచేసిన వైసీపీ నేతలకు ఇంతకంటే గొప్ప సంస్కారం ఎలా ఉంటుందని ఎద్దేవా చేశారు. పవిత్రమైన అసెంబ్లీని బూతులకు కేంద్రంగా మార్చారని ప్రజలు 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని ఓడించి బుద్ధి చెప్పినా బూతులు మానలేకపోవడం ఆ పార్టీ నేతల వ్యక్తిత్వానికి అద్దం పడుతుందన్నారు. జగన్ రెడ్డి



ప్రభుత్వంలో మాట్లాడినట్టు కూటమి ప్రభుత్వ పాలనలో ఇష్టానుసారంగా మహిళలపై మాట్లాడితే సహించేది లేదని మంత్రి బాల వీరాంజనేయస్వామి హెచ్చరించారు.

## ప్రసన్నది కాళ్లబేర రాజకీయం

- అతడు క్యారక్టర్‌లెస్ పాలిటీషియన్
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎమ్మెల్యే సోమిరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): తిట్టడం, తరువాత తప్పయిందని కాళ్ళు పట్టుకోవడం వైసీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డికి అలవాటేనని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. లక్ష్మీపార్వతి పార్టీలో వున్నప్పుడు చంద్రబాబు నాయుడి ఇంటికెళ్లి కొడతానని నోరు పారేసుకున్న ప్రసన్న నెల రోజుల వ్యవధిలో తప్పయిందని కాళ్ళు పట్టుకున్న సంఘటన తాను కళ్లారా చూశానన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రిని నోటికొచ్చినట్లు తిట్టి మీ ఆశీర్వాదం కావాలంటూ కాళ్ళు పట్టుకున్న సంఘటన జిల్లా వాసులందరికీ తెలుసన్నారు. ప్రసన్న ఓర్వలేనితనంతో అప్పట్లో రాజకీయ ప్రత్యర్థి దినేష్ రెడ్డిని చంపిస్తానని అనుచరులతో బెదిరించాడన్నారు. తన తల్లి ప్రసన్నకు స్వంత మేనత్త అని చెబుతూ.. తన తల్లితండ్రుల గురించి మాజీమంత్రి కాకాణి అనరాని మాటలు అంటుంటే మద్దతుగా నిలిచిన ప్రసన్నకు మానవత్వం లేదని మండి పడ్డారు. ప్రసన్న ఓ క్యారక్టర్ లెస్ పొలిటీషియన్ అంటూ ఎమ్మెల్యే సోమిరెడ్డి నిప్పులు చెరిగారు.

## అసభ్యవ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలి

- ప్రజలు బుద్ధిచెప్పినా వైసీపీ భాష మారలేదు
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ నేత ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలపై దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఘాటుగా స్పందించారు. సభ్యసమాజం తలదించుకునేలా మహిళ శాసన సభ్యురాలిపై ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. మహిళలపై ఇష్టానుసారంగా మాట్లాడే వైసీపీ నేతల సంస్కృతి ఎంతమాత్రం ఆమోదనీయం కాదన్నారు. ప్రజలు పట్టుమని 11 సీట్లతో బుద్ధి చెప్పినా... వైసీపీ నేతల వైఖరిలో, భాషలో మార్పు రావడం లేదు. వైసీపీ నేతల మాటలు మహిళల ఆత్మగౌరవానికి తూట్లు పొడుస్తున్నాయి. మహిళలపై అసభ్యంగా మాట్లాడిన వారిపై కఠినంగా వ్యవహరించాలి. వైసీపీ నాయకత్వం కూడా తక్షణమే స్పందించి ప్రసన్న పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రసన్న వ్యాఖ్యలు అత్యంత నీచం

- *ప్రజా జీవితం నుండి బహిష్కరించాలి*
- *మంత్రి పొంగూరు నారాయణ*



నెల్లూరు (చైతన్యరథం): కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి వ్యాఖ్యలను పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తీవ్రంగా ఖండించారు. మహిళ అని కూడా చూడకుండా సంస్కార రహితంగా మాట్లాడడం దారుణమన్నారు. మహిళలపై నోరు పారేసుకోవడం వైసీపీ నేతలకు కొత్తేమీ కాదన్నారు. గతంలో ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డి.. సొంత చెల్లెలినే దుర్భాషలాడిన ఉదంతాన్ని ఈ సందర్భంగా నారాయణ గుర్తు చేశారు.

పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలిసేందుకు వెళ్లారని షర్మిలపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ అధినేతకు సభ్యత, సంస్కారాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధినేత బాటలోనే మిగిలిన నేతలూ నడుస్తున్నారన్నారు.

మహిళల పట్ల వైసీపీ నేతలకి ఎలాంటి అభిప్రాయం ఉందో ప్రసన్న వ్యాఖ్యలతో మరోసారి బయటపడిందన్నారు. మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడే వైసీపీ నేతలను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలని మంత్రి నారాయణ డిమాండ్ చేశారు.

# మహిళా ఎమ్మెల్యేపై వ్యాఖ్యలు నీచం

- **వైసీపీ నేతల తీరుతో భయపడుతున్నారు**
- **ప్రసన్నకుమార్‌రెడ్డిని సస్పెండ్ చేయాలి**
- **ఆయన వ్యాఖ్యలపై జగన్ జవాబు చెప్పాలి**
- **హోంమంత్రి వంగలపూడి అనిత**

విజయనగరం (చైతన్యరథం): బొబ్బిలి నియోజకవర్గంలో మంగళవారం హోంమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు, టీడీపీ శ్రేణులు స్వాగతం పలికారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలం లో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. బొబ్బిలి రావు వారి వీధిలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశం అంటే స్త్రీలను గౌరవించే దేశం. ప్రపం చ దేశాలు మన దేశాన్ని చూసి మహిళలను గౌరవిస్తారు. వైసీపీ మహిళలను అగౌరపరుస్తుంది. తల్లి, చెల్లిని గౌరవించని నాయకుడు ఒక నాయకుడా? అని ప్రశ్నించారు. మహిళా ఎమ్మెల్యేపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న దిగజారి మాట్లాడడం దుర్మార్గం. ఆయన మాట్లాడిన వీడియో మీ తల్లి, భార్య, బిడ్డ దగ్గరకు వెళ్ళి చూపించండి..ప్రసన్న గతంలో నాపైనా ఇష్టం వచ్చినట్లు మాట్లా డారు. సజ్జల రామకృష్ణ మహిళలను ఇటీవలే పిశాచాలు, సంకర జాతి అని మాట్లాడారు. సాక్షి స్టూడియోలో అమరావతి మహిళలపై నీచంగా మాట్లాడారు. మీరు మాట్లాడుతున్నది ఒక ఆడబిడ్డ కోసం. మాకు ప్రతిపక్ష హోదా ఇవ్వండి అనే అడుగుకునే పరిస్థి తికి వచ్చారు. గతంలో బోరుగోడ్డ అనిల్, శ్రీరెడ్డి, అంబటి లాంటి వారు ఎందరో ఇష్టానుసారంగా మాట్లాడారు. జగన్‌రెడ్డికి రాజకీ యం ముఖ్యమా? విలువలు ముఖ్యమా? రాజకీయాల్లో ఆడవాళ్లు రావాలంటే భయపడుతున్నారు. ఆ రోజు అసెంబ్లీలో భువనమ్మ కోసం మాట్లాడారు. సొంత తల్లి, చెల్లిని గౌరవించలేదు. దమ్ము ఉంటే ఆ మహిళా ఎమ్మెల్యేను ఎదుర్కోండి. జగన్‌రెడ్డి ఆమెపై చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పాలని కోరారు.

**వైసీపీ మహిళా నాయకులు ప్రసన్న మాటలను హర్షిస్తారా?**

వైసీపీలో మహిళలకు గౌరవం లేదు. గౌరవం ఉంటే ప్రసన్నను మీ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కోరారు. గతంలో అనంత బాబును కూడా ఏమీ చేయలేదు. జగన్ నేరప్రవృత్తిని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వేదికగా ఇస్తానుసారంగా మాట్లాడుతున్నారు. ప్రసన్న



కుమార్‌రెడ్డిపై చర్యలు తీసుకుని మహిళల గౌరవాన్ని కాపాడాలని హితవుపలికారు. పరా మర్శల పేరుతో రాజకీయం చేస్తున్నారని వ్యాఖ్యానించారు.

# ప్రసన్నకుమార్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలి

- **మహిళలపై వ్యక్తిగత దూషణలు సిగ్గుచేటు**
- **జగన్‌రెడ్డికి నైతిక విలువలుంటే..**
- **ఆయనను పార్టీ నుంచి బహిష్కరించాలి**
- **మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి**
- **టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య**



మంగళగిరి (చైతన్యరథం): వైసీపీ నేతల తీరు యథారాజా తథా ప్రజా అన్నట్లు ఉంది.. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుం దా? జగన్‌రెడ్డిలానే ఆయన అనుచరులు కూడా వ్యవహరిస్తున్నార ని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డికి నైతిక విలువలు ఉంటే మహిళలపై గౌరవం ఉంటే ఉచ్చనీచాలు మరచి దిగజారి మాట్లా డిన ప్రసన్న కుమార్‌రెడ్డిని వెంటనే వైసీపీ నుంచి బహిష్కరించాలని కోరారు. గతంలో జగన్‌రెడ్డి తన చెల్లి కట్టుకున్న చీరపై కామెంట్ చేశాడు. నిన్న ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న చేసిన వ్యాఖ్యలు భారతీయ కుటుంబ వ్యవస్థపై చేసిన దాడే. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన ఆయన పై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేసి జుడీషియల్ కస్టడీకి పంపాలి. మహిళలను అగౌరవ పరుస్తూ పీహెచ్ డీలంటూ మాట్లాడటం దుర్మార్గం. జగన్‌రెడ్డి తన దొంగ ఆస్తులు, డొల్ల కంపెనీలను కాపాడుకోవడానికి పార్టీ పెట్టాడు.. ప్రజా సంక్షేమం కోసం పెట్టిన పార్టీ కాదన్నారు. వైసీపీకి భజన చేసే వ్యక్తి అమరావతి మహిళలను అవమానపరిచాడు.. అద్దంకిలో బీరు బాటిల్స్‌తో దాడులు చేయించారు. మహిళలను సంకరజాతి అని సజ్జల అన్నాడు.. అన్నం తినే ఏ వ్యక్తి అయినా ఇలా మాట్లాడుతాడా? జక్కంపూడి మహిళల్లా గాజులు తొడుక్కోలేదంటూ మహిళా లోకాన్ని అవమానించాడు. ఇలాంటి వారి వెనకేసుకొస్తున్న జగన్ వెంటనే మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వైసీపీని వద్దను కుని మహిళంతా చంద్రబాబు వెనుక ఉన్నందుకే నేడు వైసీపీ నేతలు మహిళలపై ఇష్టం వచ్చినట్లు దాడి చేస్తున్నారు. మహిళలను అగౌరవపర చవద్దని వెంటనే జగన్‌రెడ్డి తన అనుయాయులకు ఇప్పటికైనా ఒక సర్క్యులర్ పంపాలి. నాడు రోజా చీర, గాజులు పంపిస్తాననంటే.. పంపించు అక్క చెల్లెమ్మలకు పసుపు కుంకుమగా పెడతానని లోకేష్ హుందాగా వ్యవహరించారు. వైసీపీ నేతలు దిగజారి చివరకు ఇంట్లో ఆడబిడ్డలపై కూడా విమర్శలు చేస్తున్నార ని ధ్వజమెత్తారు. ఇలాంటి వారి వల్ల సమాజం ఎలా మారుతుందో ప్రజలు గమనించాలి.. మహిళలను గౌరవించే ప్రభుత్వానికి ఎప్పుడూ అండగా ఉండాలని కోరారు.

# రాష్ట్రంలో హోపిట్ మొబిలిటీ యాప్

**మంత్రి మండిపల్లితో చర్చించిన ప్రతినిధులు - యువతకు ఉపాధి, రవాణా సేవలపై చర్చ**



అమరావతి(చైతన్యరథం): రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని సచివాలయంలోని ఆయన ఛాంబర్‌లో మంగళవారం హోపిట్ రైడ్స్ సంస్థ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో సమగ్ర రవాణా సేవ ల వికాసం కోసం మొబిలిటీ యాప్‌ను ప్రవేశపెట్టే విషయంపై చర్చించారు. ఈ యాప్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ట్యాక్సీలు, ఆటోలు వంటి రవాణా సేవలను ప్రజలకు సులభంగా, పారదర్శ కంగా అందుబాటులోకి తీసుకువచ్చే వెసులుబాటు ఉంటుం దని, రవాణా రంగ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల సృష్టికి ఇది దోహదం చేయనుందని ఆ సంస్థ ప్రతినిధులు వివ రించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రభుత్వ విధానాలు స్పష్టం చేస్తూ ప్రజలకు మేలు కలిగే విధంగా ప్రతిపాదనలను పరిశీలిస్తామని వెల్లడించారు.

# ఐఐటీ, నీట్‌లో సీట్లు సాధించిన అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు రూ.లక్ష ప్రోత్సాహం

**- A.P.SWREIS బోర్డు ఆఫ్ గవర్నెన్స్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం**

అమరావతి (చైతన్యరథం): ఐఐటీ, నీట్ లో అర్హత సాధించి మెడిసిన్, ఇంజనీరింగ్ లో సీట్లు సాధించిన డా.బి. ఆర్ అంబేద్కర్ గురుకులాల విద్యార్థులకు రూ.1 లక్ష ప్రభుత్వ ప్రోత్సాహం అందించాలని A.P.SWREIS బోర్డు ఆఫ్ గవర్నెన్స్ నిర్ణయించింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధ్యక్షతన మంగళవారం నాడు తాడేపల్లిలోని ఘ్యా.ాఔ=జు×ూ కార్యాలయంలో 75 వ బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ ఆమోదం తెలిపింది.

ఐఐటి, నీట్ లో అర్హత సాధించి మెడిసిన్, ఇంజనీరింగ్ లో సీట్లు సాధించిన డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులకు రూ.1 లక్ష ప్రభుత్వ ప్రోత్సాహం. ఐఐటి, నీట్ లో అతి తక్కువ మార్కులతో అర్హత సాధించలేకపోయిన 120 మంది విద్యార్థులకు లాంగ్ టర్మ్ కోచింగ్. రాష్ట్రంలోని 10 ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లలో డిప్యూటేషన్ పై గురుకులాల్లో పనిచేసే ఉత్తమ ఉపాధ్యాయుల నియామకం. గురుకులాలు, ఎస్సీ సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మోటిక్ కిట్స్. ప్రతి గురుకులంలో వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు. గురుకులాల్లో మిగిలిపోయిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు. వీటితో పాటు గురుకులాల్లో పదవ తరగతి, ఇంటర్ సెకండియర్ లో ఖాళీ సీట్ల అడ్మిషన్లకు బోర్డ్ ఆఫ్ గవర్నెన్స్ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరంలో అనారోగ్యంతో మృతి చెందిన పల్నాడు జిల్లా వినుకొండ డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులానికి చెందిన ఆరో తరగతి విద్యార్థిని సంకీర్తన బాయి తల్లిదండ్రులకు సాంత్వన పథకం కింద ఆర్థిక సాయంగా రూ.3 లక్షల చెక్కును మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అందజేశారు.

# గరివిడి వెటర్నరీ కాలేజీ పునరుద్ధరణ

- **విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ సదుపాయం**
- **కేంద్ర పశుసంవర్ధక మంత్రి లలన్‌సింగ్ హామీ**
- **ఢిల్లీలో ఆయనతో రామ్మోహన్, అచ్చెన్న భేటీ**



అమరావతి (చైతన్యరథం): విజయనగరం జిల్లా గరివిడిలో వెటర్నరీ కాలేజి విద్యార్థులకు కేంద్రం శుభవార్త చెప్పింది. కాలేజీకి శాశ్వత సభ్యత్వం కొనసాగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. చివరి సంవత్సరం చదివే విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సదుపాయం కూడా కల్పించాలని నిర్ణయించింది. మరో కాలేజీకి తరలిం చి విద్యార్థులకు వెసులుబాటు కల్పించేందుకు కేంద్ర మంత్రి అంగీ కరించారు. జగన్ ప్రభుత్వం నిర్వాకంతో గతంలో కాలేజీకి కేంద్రం అనుమతులు నిలిపివేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రత్యేక దృష్టి సారించింది. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ మంత్రి అచ్చన్నాయుడు మంగళవారం ఢిల్లీలో కేంద్ర పశుసంవర్ధక శాఖ మంత్రి లలన్‌సింగ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. గరివిడి కాలేజీకి ఉన్న ప్రాధాన్యతను వివరిం చారు. 2018లో గరివిడి వెటర్నరీ కాలేజీని అప్పటి టీడీపీ ప్రభు త్వం ప్రారంభించిందని వివరించారు. తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం కాలేజీ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోలేద న్నారు. 2023లో జరిగిన తనిఖీల్లో కాలేజీలో నిబంధనలకు అనుగుణంగా పురోభివృద్ధి లేకపోవడంతో కేంద్రం అనుమతులు రద్దు చేసిందని వివరించారు. వచ్చే నాలుగైదు నెలల్లో కాలేజీలో నిబంధనలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకుంటామని లల న్ సింగ్ వారికి హామీ ఇచ్చారు. కాలేజీకి అనుమతులు పునరు ద్ధరిస్తామని హామీ ఇచ్చారు.

# మహిళలకు జగన్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి

- అనుచరులను ఊరిమీదకొదిలారు
- పెద్ద ఊసరవెల్లి నల్లపరెడ్డి..ఖబడ్దార్
- ఉచ్ఛనీచాలు మరచి మాట్లాడతారా?
- కోవూరులో అభివృద్ధి ఓర్వలేకే
- ప్రశాంతిరెడ్డిపై నీచమైన వ్యాఖ్యలు
- ఆ మాటలను వెనక్కి తీసుకోవాలి
- మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ



మంగళగిరి(చైతన్యరథం): ఉచ్చ నీచాలు మరచి మహిళలను కించపరిచేలా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు..వైసీపీ నాయ కులూ ఖబడ్దార్ అని మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ హెచ్చరించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో నల్లపరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ జగన్‌రెడ్డి తీరును ఎండగట్టారు. వైసీపీ మూకలతో మహిళలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడిస్తున్న జగన్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పెద్ద ఊసరవెల్లి.. నియోజకవర్గంలో ప్రశాంతిరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేక ఆమె వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతు న్నారని ధ్వజమెత్తారు. వెంటనే తన మాటలను ప్రసన్నకుమార్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని కోరారు. 54,500 మెజార్టీతో నియోజకవర్గంలో వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గెలిచి ప్రజలకు దగ్గర అయ్యారు. అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. తన సొంత ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యంతో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. అది చూసి ఓర్వలేక నల్లపురెడ్డి పిచ్చెక్కి పిచ్చిపిచ్చిగా మాట్లాడతున్నాడు. మహిళలంటే గౌరవం లేకుండా మాట్లాడుతున్నాడు. ప్రశాంతి రెడ్డి పనితీరు చూసి రాజకీయ సన్యాసం తీసుకోవాల్సి వస్తుందన్న భయంతో నీచాతినీచంగా దిగజారి మాట్లాడుతున్నాడని మండిప డ్డారు. ఆయన ఇంట్లో ఆడవారు ఉంటే ఆయన చేసిన వ్యాఖ్యలకు ఖచ్చితంగా చెప్పుతో కొట్టేవారు..తన మాటలకు ఎవరైనా బెదిరిపో తారానుకుంటున్నాడేమో? ఒక క్రిమినల్ పార్టీ, మురికి పార్టీని పెట్టి జగన్‌రెడ్డి ఇలాంటి క్రిమినల్స్‌ను ఊరిమీదకు వదిలాడు. సజ్జల రామకృష్ణారెడ్డి, అంబటి రాంబాబు, కారుమూరి నాగేశ్వర రావు, అనిల్‌కుమార్ యాదవ్, ప్రసన్నకుమార్‌రెడ్డి, నందిగం సురేష్, గోరంట్ల మాధవ్ ఇలాంటి విలువలు లేని వ్యక్తులతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడిస్తున్నాడు. తల్లికి, చెల్లికి విలువ ఇవ్వని జగన్‌రె డ్డినే ఆదర్శంగా తీసుకుని ఆయన అనుచరులు కూడా రోడ్డుపైకి వచ్చి మహిళలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. రాజకీయ ముగుసులో ఇష్టం వచ్చినట్లు మాట్లాడటమేనా వైసీపీ నేతల సంస్కారం. మొదటి నుంచి జగన్‌రెడ్డి మహిళలను టార్గెట్ చేసు కుని విమర్శలు చేయిస్తున్నాడు. మహిళలపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నా కనీసం ఖండించడం లేదు. సొంతచెల్లి పసుపు చీరకట్టుకుని ఇళ్లమ్మిటి తిరిగిందని విమర్శించారు. పిశాచులు, సంకరజాతి అంటూ మహిళలన్న గౌరవం లేకుండా మాట్లాడిం చారు, అక్రమ సంబంధాలు అంటగడుతున్నారు. హోంమినిస్టర్ అనిత, గౌతు శిరీష, భువనమ్మలను ఇష్టం వచ్చినట్లు గతంలో మాట్లాడారు. లోకేష నెల్లూరులో పర్యటించి పెద్దఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతుంటే.. అది ప్రజల్లోకి వెళ్లకుండా డైవర్షన్ పాలిటిక్స్‌తో వైసీపీ మూకలు కుట్రలు చేస్తున్నారు. టీడీపీ ఎమ్మెల్యేలు గాలికి గెలిచారంటూ రోజా పిచ్చి పిచ్చిగా మాట్లాడు తున్నారు. వైసీపీ మనుషులు ఉన్న పార్టీ కాదు. ఉచ్ఛనీచాలు మరిచిన పార్టీ. గత వైసీపీ పాలనలో రేపులు జరుగుతున్నాయి రక్షించమంటే.. రెండు రేపులేగా ఏమైందని మాట్లాడారు. వైసీపీ నేతల తీరు కరెక్ట్ కాదని హితవుపలికారు. వైసీపీ పిలుపిస్తే మహిళ లు రావడంలేదన్న అక్కసుతో మహిళలపై కక్షగట్టి మాట్లాడటం సిగ్గుచేటు అని ధ్వజమెత్తారు.

## ప్రసన్నపై చట్టపర చర్యలు తీసుకుంటాం

### జగన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుంటున్న వైసీపీ నేతలు - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసీపీ నేత ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అభ్యంతరకర వాఖ్యలను వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఖండించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వ్యక్తిగత జీవితాన్ని కించపరుస్తూ మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. వైసీపీ నేతల బూతులు, తిట్ల కారణంగానే 2024 ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమయ్యారన్నారు. మహిళలను కించపరచడం వైసీపీ సంస్కృతిలో భాగనేనన్నారు. మహిళలపై అనుచిత వాఖ్యలు చేయడంలో వైసీపీ అధినేత జగన్ రెడ్డిని ఆ పార్టీ నేతలు ఆదర్శంగా తీసుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గౌరవ మర్యాదలకు భంగం కలిగించేలా మాట్లాడిన ప్రసన్న పై ప్రభుత్వం చట్టపర చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## మహిళలంటే ఎందుకంత చులకన

- జగన్, వైసీపీ నేతలను నిలదీసిన మంత్రి సవిత
- ప్రసన్నపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టీకరణ

అమరావతి (చైతన్యరథం): మహిళలంటే జగన్‌కు, వైసీపీ నేతలకు ఎందుకంత చులకన భావమని బీసీ సంక్షేయశాఖ మంత్రి ఎస్ సవిత ప్రశ్నించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసీపీ నేత ప్రసన్న కుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను మంత్రి సవిత తీవ్రంగా ఖండించారు. మహిళల వ్యక్తిత్వాన్ని అవ హేళన చేస్తూ, కించపరచే వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకి ఒక అలవాటుగా మారిపోయిందని తప్పుబట్టారు. ప్రసన్న మాటలకి సభ్య సమాజం సిగ్గుపడుతోందన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం, మహిళలని కించపరచడాన్ని ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని మంత్రి సవిత కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గౌరవానికి భంగం కలిగిస్తూ అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ప్రసన్నపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## ప్రసన్న వ్యాఖ్యలు వైసీపీ కండకావరానికి నిదర్శనం

### కఠిన చర్యలు తీసుకోవాలి : మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి (చైతన్యరథం): తల్లిని, చెల్లిని సోషల్ మీడియా సైకోలతో దుర్భాషలాడించిన జగన్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని వైసీపీ నేతలంతా అంతకు మించిన సైకోలుగా మారిపోతున్నారని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన అసభ్యకర వ్యాఖ్యలను మంత్రి రవీంద్ర తీవ్రంగా ఖండించారు. ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మహిళా లోకం మొత్తాన్ని అవమానించేలా ఉన్నాయి. భారతీయ సంస్కృతిని అవహేళన చేసేలా ఉన్నాయి. మహిళల ఆత్మగౌరవంతో ఆడుకోవాలని చూస్తే శిక్ష తప్పదని మంత్రి హెచ్చరించారు. ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలతో వైసీపీ నాయకుల మనస్తత్వం ఎంత భయంకరంగా ఉందో అర్ధమవుతోంది. గతంలో అమరావతి మహిళల పట్ల అత్యంత జుగుప్సాకరంగా వ్యవహరించారు. దాడులు చేశారు. జుట్టు పట్టి ఈడ్చి అవమానించారు. ఇప్పుడు నిస్సిగ్గుగా బహిరంగ కార్యక్రమాల్లోనే మహిళల పట్ల ఇంతగా ఉచ్ఛనీచాలు మరిచి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు. మహిళల్ని అవమానించిన వైసీపీ చీడపురుగులు చట్టం నుండి తప్పించుకోలేరు. జగన్ రెడ్డి తక్షణమే మహిళా లోకానికి క్షమాపణలు చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు.

## బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి

# ‘నాట్స్’ రూ.85 లక్షల విరాళం

హైదరాబాద్(చైతన్యరథం): బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) రూ.85 లక్షలు (లక్ష డాలర్ల) విరాళం అందచేసింది. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం టంపాలో నాట్స్ 8వ తెలుగు సంబరాల ముగింపు రోజైన ఆదివా రం ఈ విరాళాన్ని ఆసుపత్రి చైర్మన్, సినీనటులు నందమూరి బాలకృష్ణకు అందజేశారు. నాట్స్ మాజీ అధ్యక్షుడు, ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, నాట్స్ సభల కన్వీనర్ గుత్తికొండ శ్రీనివాస్, బోర్డు చైర్మన్ పిన్నమనేని ప్రశాంత్, అధ్య క్షుడు మందాడి శ్రీహరి, మాజీ అధ్యక్షుడు మదన్ పాములపాటి చేతులమీదుగా చెక్కు అందజేశారు. బాలకృష్ణ-వసుంధర దంపతు లను జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించారు. సంగీత దర్శ కుడు థమన్ బృందంతో కలిసి బాలకృష్ణ పాటలు పాడి అలరిం చారు. నటీమణులు జయసుధ, మీనా, శ్రీలీలను నాట్స్ ప్రతినిధు లు సత్కరించారు. ఎన్టీఆర్ గ్లోబల్ లిటరేచర్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన ‘శక పురుషుడు’ పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నటుడు విక్టరీ వెంక టేష్, ఏపీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎమ్మె ల్యేలు తంగిరాల సౌమ్య, గౌతు శిరీష, వసంత కృష్ణప్రసాద్, చదల వాడ అరవింద బాబు తదితరులు పాల్గొన్నారు.



# తోతాపురి మామిడి రైతులకు అండగా నిలవాలి

- రూ.260 కోట్లు ఆర్థికసాయం అందచేయండి
- మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంచాలి
- శ్రీకాకుళంలో అగ్రి విశ్వవిద్యాలయం ఏర్పాటు
- వ్యవసాయ అభివృద్ధికి సహకారం అందించండి
- కేంద్ర వ్యవసాయమంత్రికి అచ్చెన్నాయుడు వినతి



ఢిల్లీ: రాష్ట్రంలో చిత్తూరు జిల్లా తోతాపురి మామిడిని పండించిన రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలబడాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో పౌరవిమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్‌తో కలిసి భేటీ అయ్యారు. రాష్ట్రంలో రైతుల సమస్యలపై కేంద్ర మంత్రితో మంత్రి అచ్చెన్నాయుడు చర్చించారు. వ్యవసాయ రంగ సమగ్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా రాష్ట్రంలో తోతాపురి మామిడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తోతాపురి మామిడి ధర తగ్గడంతో రైతులకు వచ్చే నష్టాన్ని ముందుగానే గ్రహించి, ధర రూ.8 కన్నా తక్కువకు పడిపోవడంతో ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన పరిస్థి తి ఏర్పడిందని తెలిపారు. ధరల లోటు చెల్లింపు పథకం కింద మద్దతు ధరగా రూ.12 నిర్ణయించినట్లు వివరించారు. 6.5 లక్షల మెట్రిక్ టన్నుల తౌతాపురి మామిడి పంట కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.260 కోట్లు ఖర్చు చేస్తుందని.. కేంద్ర ప్రభుత్వం తగిన తోడ్పాటును అందచేయాలని కోరారు. మార్కెట్ మద్దతు పథకం కింద తోతాపురి మామిడి పండ్లను ఫ్యాక్టరీలు లేదా వ్యాపారుల ద్వారా ప్రతి కిలో రూ.12.. ఇందులో రూ.8 ఫ్యాక్టరీలు/వ్యాపారులు చెల్లించగా మిగిలిన రూ.4 లు రైతుల ప్రయోజనార్థం ప్రభుత్వం భరిస్తుందని వివరించారు. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధులు అందించాలని కేంద్ర మంత్రికి వివరించారు. ప్రతిపాదిత పంట కోసం ఎంఐఎస్ కింద ధర లోటు చెల్లింపు అమలులో కనీస మద్దతు ధరలో 50శాతం ను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, కేంద్ర ప్రభుత్వం 100 శాతం భరించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా వెనుకబడిన జిల్లాల కోసం మైక్రో ఇరిగేషన్ పథకానికి రాయితీ పెంచాలని కోరారు. ఉత్తర్ ప్రదేశ్ లోని బుందేల్?ఖండ్ తరహాలో ఏపీకి కేంద్రం అదనపు సాయం చేయాలన్నారు. గుంటూరులో చిల్లీ బోర్డ్, శ్రీకా కుళంలో జీడిపప్పు బోర్డ్, చిత్తూరులో మామిడి బోర్డ్ లను ఏర్పాటు చేస్తే రైతులకు ఎంతో ప్రయోజనకరమైన ఫలితాలను రాబట్టవ చ్చని వివరించారు. విభజన చట్టం ప్రకారం శ్రీకాకుళం జిల్లాలో కేంద్ర అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సంవత్సరంలో మామిడిపండు గుజ్జు ఫ్యాక్టరీల్లో నిల్వలు పెరగడం, ఉత్పత్తి అధికంగా ఉండటం వల్ల, రైతులకు న్యాయమై న ధర లభించేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు అవసరం ఉంద న్నారు. రూ.12 కిలో ధరకు మొత్తం అంచనా వ్యయం రూ.780 కోట్లు అవుతుందని, ఇందులో ఫ్యాక్టరీలు / వ్యాపారులు ప్రతి కిలోకు రూ.8 చెల్లించగా, అంచనా వ్యయం రూ.520 కోట్లు, మిగిలిన రూ.260 కోట్లు (రూ.4 కిలోకు) ప్రభుత్వ భాగస్వా మ్యంగా ఉంటుంద న్నారు. పై అంశాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభు త్వం రైతుల ప్రయోజనాన్ని కాపాడటానికి రూ.260 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

**మైక్రో ఇరిగేషన్ అమలు**

మైక్రో ఇరిగేషన్ అమలు ద్వారా వ్యవసాయ స్థాయిలో నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఎరువుల వినియోగం, కూలీ ఖర్చులు మరియు ఇతర పెట్టుబడులను తగ్గించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచడమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఏపీ పునర్విభజన చట్టం – 2014 సెక్షన్ 46(2) ప్రకారం, రాయలసీమ, ప్రకాశం, ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రాంతాల్లోని వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ ఎనిమి ది వెనుకబడిన జిల్లాలలో తోట పంటల సాగుకు మైక్రో ఇరిగేషన్ వ్యవస్థల ఏర్పాటుకు అవసరమైన 45శాతం రైతుల వాటాను భరించలేని స్థితిలో ఉన్నారని వివరించారు. వ్యవసాయ రంగంలో సుస్థిరత కోసం మైక్రో ఇరిగేషన్ ప్రాధాన్యతను గుర్తించి ఈ ఎనిమిది వెనుకబడిన జిల్లాల్లో మైక్రో ఇరిగేషన్ విస్తరణను లక్ష్యం గా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. 2025–26 సంవత్సరంలో సుమారు 3 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణతో పాటు, తదుపరి ఐదేళ్లలో మొత్తం 15 లక్షల హెక్టార్ల మైక్రో ఇరిగేషన్ విస్తరణను లక్ష్యంగా పెట్టుకున్నామని వివరిం చారు. 15 శాతం వృద్ధి సాధించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ పథకాలను ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ పథ కం కింద, చిన్న, అతి చిన్న రైతులకు 90 శాతం సబ్సిడీతో, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100 శాతం సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ అమలు చేస్తున్నామని తెలిపారు.

# పేదరిక నిర్మూలనతోనే అసలైన అభివృద్ధి

**ఆర్థిక అసమానతలు తొలగింపే పీ4 లక్ష్యం - పేదలను మార్గదర్శకులు దత్తత తీసుకోవాలి - విజన్ డాక్యుమెంట్‌లో మంత్రి కొల్లు రవీంద్ర**



మచిలీపట్నం (చైతన్యరథం): సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగించినపుడే అసలైన అభివృద్ధి సాధ్యమవుతుందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం జెడ్పీ కన్వెన్షన్ హాలులో మంగళవారం స్వర్ణాంధ్ర–విజన్ డాక్యుమెంట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, ప్రముఖ వ్యక్తులతో సమావేశం నిర్వహించారు. వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గంలో చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తు న్నామని తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, సాగునీరు, విద్యుత్ లైన్ల వంటి అనేక పనులకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేశాం. ఇప్పటికే సీఎస్ఆర్ లాంటి పథకాల ద్వారా మున్సిపాలిటీలో అనేక పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. పేదరికం నిర్మూలన లక్ష్యంగా ప్రకటించిన పీ4 కార్యక్రమం గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్ర మం చేపట్టామని తెలిపారు. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న వారు ఆర్థికంగా వెనుకబడిన వారిని ప్రోత్సహించడం ద్వారా పీ 4 లక్ష్యం సాకారమవుతుంది. మార్గదర్శులు, బంగారు కుటుం బాలు నినాదంతో పీ4 కార్యక్రమం జరుగుతోంది. మచిలీపట్నం నియోజక వర్గంలో 9778 మంది బంగారు కుటుంబాలను గుర్తించామని అందులో గ్రామీణ ప్రాంతాల్లో 2607, పట్టణ ప్రాంతంలో 7174 కుటుంబాలను గుర్తించినట్లు చెప్పారు. మార్గదర్శకులు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తోడ్పాటు అందించడంతో పాటుగా, వారికి ఆర్థికంగా కూడా ప్రోత్సాహం అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. అందుకోసం రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకు న్నట్లు వివరించారు. దాతలు ఇచ్చిన సొమ్ము సక్రమంగా ఖర్చు చేస్తారో లేదో అనే అనుమానం ఉండేది. కానీ ఇప్పుడు నేరుగా లబ్ధిదారులకే అందించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రపంచంలోనే తొలిసారిగా రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. 2029 నాటికి పేదరికాన్ని నిర్మూలించడంతో పాటుగా ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామిక వేత్త ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వారంలో మార్గదర్శకులను గుర్తించి పథకాన్ని వివరిస్తాం. ముఖ్యమంత్రి సలహాలు సూచనల మేరకు ముందుకు వెళతాం.. సేవా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఇందులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# నకిలీ పత్రాలతో ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలు

**జగన్‌రెడ్డి పాలనలో దండుకున్న వైసీపీ నేతలు - భూ కబ్జా చేసి బెదిరిస్తున్నారని మరో ఫిర్యాదు - చర్యలు తీసుకోవాలని ప్రజావినతుల్లో గోడు**



మంగళగిరి (చైతన్యరథం): ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపు 20 మందికి పైగా గత వైసీపీ ప్రభుత్వంలో ఫేక్ సర్టిఫికెట్లతో ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాల్లో నియమితుల య్యారని.. ఈ నియామకాలపై విచారణ జరిపి చర్యలు తీసుకో వాలని ఎస్.కిరణ్‌కుమార్ కోరారు. టీడీపీ కేంద్ర కార్యాలయం లో మంగళవారం ప్రజా వినతుల కార్యక్రమంలో ఈ మేరకు ఫిర్యాదు చేశారు. బొబ్బిలి అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ తెంటు లక్ష్మీనాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ అర్జీలు స్వీకరించారు.

ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలం దివిపల్లె గ్రామం లో తమ పొలాన్ని వైసీపీ చెందిన వ్యక్తులు కబ్జా చేసి చంపుతా మని బెదిరిస్తున్నారని గుంటూరు జిల్లా గుంటూరుకు చెందిన పి.శివకుమార్ ఫిర్యాదు చేశాడు. తమను బెదిరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం సన్నిపాయ గ్రామంలో పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విజిలెన్స్ విచారణ జరిపించాలని ఎన్.రామ్మోహన్ ఫిర్యాదు చేశాడు.

గత వైసీపీ ప్రభుత్వంలో టెక్నికల్ అసిస్టెంట్‌గా ఉన్న తనను టీడీపీ కార్యకర్తగా భావించి ఉద్యోగం నుంచి తొలగిం చారని ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ముడిచర్ల గ్రామా నికి చెందిన కఠారి రాంబాబు ఆవేదన వ్యక్తం చేశాడు. తన ఉద్యోగం తొలగించి మూడేళ్లు అవుతున్నా ఆన్‌లైన్ ఎన్ఎంఎం పోర్టల్‌లో ఉద్యోగిగా చూపుతుండటంతో తమ కుటుంబానికి ఎటువంటి సంక్షేమ పథకాలు రావడం లేదని వివరించారు. రేషన్ కార్డుకు కూడా ఇబ్బందిగా ఉందని.. తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశాడు.

తమ పెద్దల నుంచి వచ్చిన భూమిలో తాము మామిడి మొక్కలు నాటేందుకు వెళ్లగా అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్న వ్యక్తులు భూమిలోకి వెళ్లకుండా దౌర్జన్యం చేస్తున్నారని అనంతపురం జిల్లా ముదిగుబ్బ మండలం సానేవారిపల్లి గ్రామానికి చెందిన గోగుల శ్రీరాములు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారించి తమపై దౌర్జన్యం చేస్తున్న వ్యక్తుల మీద చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



వేముల కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న తాను లాక్‌రోస్ గేములో ఇండియా టీమ్‌కు సెలక్ట్ చేశారని కడప జిల్లా పెండ్లిమర్రి మండలానికి చెందిన బత్తిన మహాలక్ష్మి వివరించింది. అయితే ఈ గేమ్ శాప్ పరిధిలో లేనందున ప్రభుత్వ సాయం అందడం లేదని తెలిపింది. సౌదీ అరేబియాలో జరిగే గేమ్‌లో పాల్గొనేందుకు రూ.3 లక్షలు ఖర్చు అవుతుందని, అంత డబ్బు తన తల్లిదండ్రులు పెట్టుకోలేరని, సాయం చేయాల ని విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

# ప్రజలకు మరింత చేరువగా ఆర్టీసీ సేవలు

- పాత బస్సులకు స్వస్తి..కొత్త సర్వీసులతో భర్తీ
- ప్రయాణీకుల భద్రతే ప్రభుత్వ లక్ష్యం
- విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్
- అద్దంకి నుంచి కొత్త సర్వీసుల ప్రారంభం

అద్దంకి (చైతన్యరథం): సామాన్య ప్రజానీకానికి ఆర్టీసీని దగ్గర చేసే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇందులో భాగం గానే కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే రాష్ట్ర వ్యాప్తంగా 1500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొ న్నారు. అద్దంకి బస్టాండ్ నుంచి తిరుపతికి ఒక ఎక్స్‌ప్రెస్ సర్వీస్, శ్రీశైలానికి రెండు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, హైదరాబాద్‌కు 2 సూపర్ లగ్జరీ సర్వీసులతో కలిపి మొత్తం ఐదు బస్సులను రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌తో కలిపి మంగళవారం మంత్రి గొట్టిపాటి ప్రారంభించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత అద్దంకి డిపోకు మొత్తం 20 కొత్త బస్సులు కేటాయిం చినట్లు తెలిపారు. ఇప్పటివరకు 7 బస్సులు నియోజకవర్గం ప్రజల కు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. మిగిలినవి కూడా త్వరలోనే అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. అదేవిధంగా అద్దంకి బస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి రవాణా మంత్రి రాంప్రసాద్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. దీంతో అద్దంకి నుంచి హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వెళ్లే సర్వీసులకు ఏసీ బస్సులను కేటాయించాలని కోరినట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రయాణికుల రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. 13 లక్షల కిలోమీటర్లకు పైబడి



ప్రయాణించిన అన్ని ఆర్టీసీ బస్సులను కొత్త వాటితో భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోలకు సుమారు 2000 కొత్త బస్సులు కేటా యించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని పేర్కొన్నా రు. గత ఐదేళ్లలో ఒక్క కొత్త బస్సునూ కొనుగోలు చేయని వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తానని మోసగించిందని విమర్శించారు. దాంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని ఆరో పించారు. ఆర్టీసీతో పాటు రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను వైసీపీ నేతలు నాశనం చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబా బు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వస్తున్నారని తెలిపారు.

### కూటమి హయాంలో గాడిన పడుతున్న వ్యవస్థలు

రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కూట మి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నారని పేర్కొన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణ సేవలను అమలు చేస్తామ న్నారు. ప్రతి నియోజకవర్గానికి పల్లె బస్సుల నుంచి హైటెక్ బస్సుల వరకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ 2006లో తాను ఆర్టీసీ ఎండీగా విధులు నిర్వహించే సమయంలో ఆర్టీసీని ప్రజలకు మరింత దగ్గర చేసే పల్లె వెలుగు సర్వీసులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. అద్దంకి నుంచి మెట్రో నగరాలకు ఏసీ సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తే అద్దంకి పరిసర ప్రాంత వాసులకు ఉపయోగంగా ఉంటుందని, దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బాపట్ల ఆర్ అండ్ బీ అతిథిగృహంలో 53 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు, ఎల్‌ఓసీలను పంపిణీ చేశారు. మెప్మా మహిళలకు ట్యాబ్‌లను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటమురళి, పలువురు అధికారులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

### స్వర్ణాంధ్ర మిషన్‌ను సాకారం చేయాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర మిషన్ ను సాకారం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సార్ శంకరన్ కాన్ఫరెన్స్ హాలులో మంగళ వారం స్వర్ణ ఆంధ్ర జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్, స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ జిల్లా చాప్టర్‌పై సమీక్ష నిర్వహించారు. కార్యక్ర మంలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు,ఎమ్మెల్యేలు కన్నా లక్ష్మీనారాయణ, జూలకంటి బ్రహ్మానం దరెడ్డి, భాష్యం ప్రవీణ్, కలెక్టర్ పి.అరుణ్‌బాబు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు మామిడి రైతులకు చేసిందేమిటి?

- జగన్‌కు బయో డైవర్శిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం సూటి ప్రశ్న
- అప్పుడు ధరలు తగ్గినా పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం
- దిగుబడి పెరిగి, ఫ్యాక్టరీల సిండికేట్‌తో నేడు ధర పతనం
- టన్నుకు రూ.4 వేల అదనపు చెల్లింపులతో ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వం
- పరామర్శ పేరిట అల్లర్లకే భారీ జన సమీకరణతో జగన్ పర్యటన

తిరుపతి (చైతన్యరథం): అధికారంలో ఉన్నప్పుడు మామిడి రైతులకు జగన్ చేసిందేమిటో చెప్పాలని ఏపీ బయో డైవర్శిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. పదవి పోయాక జగన్‌కు మామిడి రైతులు గుర్తొచ్చారని ఎద్దేవా చేశారు. తిరుపతిలో మంగళవారం మీడియాతో మాట్లాడిన విజయ్‌కుమార్.. మామిడి సీజన్ ముగుస్తున్న తరుణంలో మామిడి రైతుల పరామర్శ పేరిట బంగారుపాళ్యం మార్కెట్‌యార్డుకు జగన్ రావటాన్ని తప్పుబట్టారు. మామిడి సీజన్ ముగిసిందని స్థానికులు చెప్పినా ఏదో విధంగా అల్లర్లు సృష్టించే దురుద్దేశంతో జగన్ పర్యటన పెట్టుకున్నారని విమర్శించారు.

ఆ ఏడాది తోతాపురి మామిడి దిగుబడి అంచనాలకు మించి వచ్చి మార్కెట్‌లో ధరలు పడిపోయాయి. గతంలో రెండున్నర లక్షల టన్నులకు మించి దిగుబడి రాలేదు ఈ ఏడాది ఆరు లక్షల టన్నులకు పైగా దిగుబడి వచ్చింది. అదే సమయంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆ పార్టీ సానుభూతి పరుల యాజమాన్యాల్లోని గుజ్జు పరిశ్రమలు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించాయి. ఈ



పరిస్థితుల్లో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మామిడి రైతును ఆదుకునేందుకు రంగంలోకి దిగింది. టన్నుకు రూ.4 వేల రూపాయల చొప్పున ప్రోత్సాహక ధర ప్రకటించి రైతులకు అందిస్తోంది. వ్యాపారులు ఇచ్చే ధరకు అదనంగా ప్రభుత్వం టన్నుకు రూ.4 వేలు ఇచ్చి ఆదుకుంటోంది. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు నాలుగు లక్షల టన్నుల మామిడి కొనుగోళ్లు జరిగాయి. 60 వేల మందికి పైగా రైతులకు టన్నుకు అదనంగా రూ. 4వేల చొప్పున చెల్లించేందుకు ప్రభుత్వం రూ.200 కోట్లు ఖర్చు చేసింది. మరో రూ.100 కోట్లు ఖర్చు చేసేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. చివరి రైతు వరకు ప్రభుత్వం ప్రోత్సాహకం అందివ్వడానికి సిద్ధంగా ఉంది. రైతులు పండించిన మామిడి మొత్తానికి అదనపు ధర చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని విజయ్‌కుమార్ తెలిపారు.

### ఫ్యాక్టరీల వద్దకు వెళ్లండి

జగన్ అధికారంలో ఉన్నప్పుడు 2021, 2023లో ఇదే తరహాలో ధరలు పడిపోయాయి. అప్పుడు రైతులకు రూపాయి సాయం కూడా చేయలేదు. ఇప్పుడు పరామర్శల పేరిట అల్లర్లు చేసేందుకు బయలుదేరారు. జగన్ వెళ్లాల్సింది బంగారుపాళ్యం మార్కెట్ యార్డుకు కాదు. వైసీపీ నేత పెద్దిరెడ్డికి చెందిన పీఎల్‌ఆర్ ఫుడ్స్ ఫ్యాక్టరీ వద్దకు వెళ్లాలి. మామిడి ధరలు ఎందుకు తగ్గించారో అడగాలి. అదే విధంగా వైసీపీ నాయకుడు ప్రకాష్ యాజమాన్యంలోని సీజీఆర్ ఫుడ్స్ కూడా ఈ సిండికేట్‌లో భాగమే. వైసీపీ నేతల ప్రోద్బలంతో సన్నిధి, టాన్స్ ఫుడ్స్ ఫ్యాక్టరీలు కూడా మామిడి ధరలు తగ్గించాయి. మామిడి గుజ్జు తయారుజేసే ఈ ఫ్యాక్టరీల దగ్గరకు వెళ్లి ధరలు ఎందుకు తగ్గించారో జగన్ అడగాలి. రైతులపై ప్రేమ, సానుభూతి ఉంటే అదనపు ధరతో మామిడి కొనుగోలు చేసేలా ఈ ఫ్యాక్టరీలను ఒప్పించాలి. ఇవన్నీ వదిలేసి ఏదో విధంగా గొడవలు సృష్టించేందుకే జగన్ చిత్తూరు జిల్లాకు వస్తున్నారు. రైతుల పరామర్శకు 25 వేల మందిలో రావాల్సిన అవసరం ఏమిటి. జగన్ పర్యటన సందర్భంగా బంగారుపాళ్యంకు పెద్ద సంఖ్యలో రావాలని వైసీపీ తమ కార్యకర్తలందరినీ కోరినట్లు పత్రికల్లో వార్తలు వచ్చాయని విజయ్‌కుమార్ తెలిపారు.

బల ప్రదర్శనపైనే దృష్టి

ఇటీవల జగన్.. సత్తెనపల్లి, పొదిలి, గుంటూట్ మార్కెట్ యార్డుల పర్యటనల్లో జరిగిన దురదృష్టకర సంఘటనలను బట్టి చూస్తే ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలను సమీకరించడం వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తడమే కాకుండా ప్రాణనష్టం కూడా జరుగుతోంది. ప్రజలను సమీకరించడానికి వైసీపీ మండల స్థాయి నాయకులకు లక్ష్యాలను నిర్దేశించడం చాలా దురదృష్టకరం. మామిడి రైతులతో సంబంధం లేని కర్నూలు జిల్లా నుంచి కూడా జనసమీకరణ చేస్తున్నారు. ఇవన్నీ చూస్తుంటే రైతుల సంక్షేమం కంటే జగన్ తన బలాన్ని ప్రదర్శించడంపైనే దృష్టి పెట్టారనే విషయం స్పష్టంగా తెలుస్తోంది. రాజకీయాల కోసం రైతులను, మార్కెట్ యార్డులు కేంద్రంగా చేసుకుంటున్నారని విజయ్‌కుమార్ తప్పుబట్టారు.

# డీసీహెచ్‌ఎస్‌ల పనితీరులో మార్పు రావాలి

- జిల్లా అధికారులు చురుకుగా పనిచేయాలి
- సమయపాలన పాటించని డాక్టర్లను ఉపేక్షించం
- ఎన్టీఆర్ వైద్యసేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- వైద్యఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్
- నాలుగురోజుల రాష్ట్రస్థాయి శిక్షణ ప్రారంభం
- సెకండరీ హెల్త్ సమగ్ర యాప్ ఆవిష్కరణ




తాడేపల్లి (చైతన్యరథం): జిల్లా ఆరోగ్య సేవల సమన్వయాధి కారుల (డీసీహెచ్‌ఎస్‌ల) పనితీరులో మార్పురావాలని వైద్య ఆరోగ్యమంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. రెండు నెలల క్రితం డీసీహెచ్‌ఎస్‌లు, డీఎంహెచ్‌వోల సమీక్షలో పలు కీలకాంశాలు గమనించి వాటిని సరిచేసేందుకు శిక్షణ ఇవ్వాలని భావించామని తెలిపారు. జిల్లాల్లో టీంను లీడ్ చేసే లీడర్లుగా జిల్లా అధికారులు ఎదగాలన్నారు. తాడేపల్లిలోని సెకండరీ హెల్త్ డైరెక్టర్ కార్యాల యంలో 26 జిల్లాల డీసీహెచ్‌ఎస్‌లకు నాలుగు రోజుల రాష్ట్రస్థా యి శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం మంత్రి ప్రారంభించారు. సెకండరీ హెల్త్ డైరెక్టరేట్ రూపొందించిన సమగ్ర యాప్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ అవినీతిని ఏ మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. సమన్వ యంతో పనిచేయడం ద్వారా వైద్యసేవల్లో ఆశించిన మార్పు తీసుకురావా లని, డీసీహెచ్‌ఎస్‌ల మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉండాలని మంత్రి సూచించారు. సమయపాలన పాటించని డాక్టర్ల విషయం లో ఉపేక్షించేది లేదని తెలిపారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని చేరుకునే దిశగా అంకితభావంతో పనిచేయాలని మంత్రి తెలిపారు. సెకండరీ ఆసుపత్రుల్లో సిజేరియన్ ఆపరేషన్లను బాగా తగ్గించి సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సెకండరీ ఆసుపత్రుల్లో ఎన్టీఆర్ వైద్య సేవలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ప్రిఆథరైజేషన్లు పెంచాలని మంత్రి ఆదేశించారు. గతేడాది జూన్‌లో 15 శాతమున్న ప్రి ఆథరైజేషన్లు ఈ ఏడాది జూన్ నాటికి 24 శాతానికి పెరిగాయని, దీన్ని 80 శాతానికి పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో 80 నుంచి 90 శాతం మేర ప్రిఆథరైజేషన్లు జరుగుతున్నాయని, సెకండరీ ఆసుపత్రుల్లో కూడా ఇదే స్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో సేవలపై ప్రజాభిప్రాయంతో అవినీతి తగ్గిందని తెలిసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజారోగ్య రంగంలో ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించగలిగామన్నారు. గతంలో సెకండరీ ఆసుపత్రుల్లో 60 శాతం హాజరు శాతం ఉండేదని, కూటమి ప్రభుత్వం అధికారంలో కొచ్చాక ఇది 84శాతానికి పెరిగిందని, దీన్ని 95 శాతానికి పెంచగలిగితే పూర్తిస్థాయిలో సేవలందించినవారమవుతామని మంత్రి తెలిపారు.

# ఇంటింటికీ టీడీపీతో సమస్యల పరిష్కారం

విశాఖపట్టణం, (చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి



అడుగు కార్యక్రమం 59వార్డు హిమాచల్ నగర్ నుండి ములగాడ హౌసింగ్ గవర్నమెంట్ హాస్పటల్ వరకు ఇంటింటికీ తిరిగి గడిచిన సంవత్సరం లో చేసిన అభివృద్ధి, అందించిన సంక్షేమ ఫలాల గురించి ప్రతి ఇంటికి వివరిస్తూ పర్యటనలో ప్రజలు చెప్పిన సమస్యలు నివృత్తి చేశారు. ప్రభుత్వ విప్ గణబాబు, ఎంపీ భరత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నక్క లక్ష్మణరావు, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రామ్మోహన్ నాయుడు, వార్డు అధ్యక్షులు ఉరుకుటి హరిబాబు, క్లస్టర్, డొంకన రాంబాబు, ప్రధాని కార్యదర్శి మిత్తి రెడ్డి శంకర్ యూనిట్ ఇన్చార్జిలు, బూత్ కన్వీనర్, స్టేట్ నాయకులు జిల్లా నాయకులు, మహిళానాయకులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మినీ జెట్టి మంజూరు చేయండి

## కేంద్రమంత్రికి శ్రీకాకుళం ఎమ్మెల్యే వినతి

శ్రీకాకుళం, (చైతన్యరథం): శ్రీకాకుళం నియోజకవర్గ రూరల్ మండలం పెద్ద గనగలవానిపేట వద్ద మినీ జెట్టి నిర్మాణానికి, ఫిష్ లాండింగ్ సెంటర్ మంజూరు చేయమని కేంద్ర మత్స్య శాఖ మంత్రి లాలన్ సింగ్ కు శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ వినతి పత్రం అందించారు. రాష్ట్ర మంత్రి



కింజరాపు అచ్చం నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో కలిసి వినత పత్రం అందజేయడం జరిగిందని శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకాకుళం నియోజకవర్గ పరిధిలోని మత్స్యకారి గ్రామాలకు ఈ మినీ జెట్టి వల్ల ఎంతో ఉపయోగం కలుగుతుందని చేపల నిల్వలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ సదుపాయాలు లేకే మత్స్యకారులు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని ఈ విషయం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు, జట్టి నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని మంజూరు చేసేందుకు కేంద్రమంత్రి సానుకూలంగా ఉన్నారని, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవ తో ఈ విషయం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువెళ్లగలిగామని పెద్ద గనగలవానిపేట మినీ జట్టి నిర్మాణం త్వరలో జరుగుతుందని

# ఒంగోలులో వనమహోత్సవం

## పాల్గొన్న ఎమ్మెలే, కలెక్టర్

ఒంగోలు, (చైతన్యరథం): కొత్తపట్నం మండలం/గ్రామంలో ఉద్యమ స్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమం(వన మహోత్సవం)లో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందన్నారు. అందుకు తమవంతుగా అందరూ మొక్కలు నాటాలని అన్నారు. ఈ పథకంలో భాగంగా రైతులందరకీ ఉచితంగా మొక్కలు అందించి వారిని ఆర్థికంగా కూడా పైకి తీసుకురావడమే కాకుండా పర్యావరణాన్ని కాపాడడమే ముఖ్య లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించారని అన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ గోపాలకృష్ణ, అధికారులు, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రసన్న కుమార్‌రెడ్డి మతిలేని మాటలు

## వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వ్యాఖ్యలకు ఖండన



అనకాపల్లి, (చైతన్యరథం): ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై ఓటమిని జీర్ణించుకోలేక వైసీపీ నేత ప్రసన్న నీతి తక్కువ మాటలు మాట్లాడుతున్నారన్నారని, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ఎక్స్‌వేదికగా ఆయన స్పందిస్తూ ప్రసన్న అసభ్యకర వ్యాఖ్యలను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని పిలుపు నిచ్చారు. ప్రసన్న మాటలకి సభ్య సమాజం సిగ్గుపడుతుందన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం రాజకీయ నాయకులకు తగదని ఎంపీ సిఎం రమేష్ హితవు పలికారు.

# ప్రజలకిచ్చిన ఇంటి స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు

## ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్

ధర్మవరం, (చైతన్యరథం): ఇళ్లు లేని నిరుపేదలకు ఇచ్చిన స్థలాలతో కొందరు వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన ధర్మవరంలోని పలు కాలనీల్లో పర్యటించారు. ధర్మవరం పట్టణంలోని 21, 22వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఎల్పీ సర్కిల్‌లోని అన్న క్యాంటీన్ వద్ద నుంచి సిద్దయ్యగుట్ట, సాయి నగర్‌లలో ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. చాలా చోట్ల ప్రజలు ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. డ్రైనేజీలు, రోడ్లు, ఇళ్ల స్థలాల గురించి ఆయనకు విజ్ఞప్తులు చేశారు. స్థానికంగా ఉన్న సచివాలయం సిబ్బందిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి ప్రజల సమస్యలు పరిష్కారం చేసే విధంగా శ్రీరామ్ చొరవ చూపారు. కొన్ని సమస్యలకు ఎక్కడికక్కడే పరిష్కారం చూపారు మరికొన్నింటిని నిర్దేశిత సమయంలోపు పరిష్కరించే విధంగా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాల్లో చాలామంది అనర్హులకు దక్కాయని కొందరు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో పేదల ఇంటి స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. దీనిపై శ్రీరామ్ మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన స్థలాలతో ఇలా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వంలో చాలామంది అనర్హులు ఇళ్ల పట్టాలు తీసుకున్నారని, అలాగే పేదలకు ఎక్కడ స్థలం ఇచ్చారో చెప్పకపోవడం వల్ల వారుఇళ్లు నిర్మించుకోలేకపోయారన్నారు. ప్రస్తుతం ఆ స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని అన్నారు. దీనిని వెంటనే అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించే ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.

తాము ఏడాది పాలన గురించి ప్రజలకు వివరించడమే కాకుండా.. వారిని నేరుగా కలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా వచ్చిందని అన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలు కూడా పరిష్కరించేలా చూస్తున్నామని శ్రీరామ్ స్పష్టం చేశారు



# 10న ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్తచెరువు పర్యటనను విజయవంతం చేయండి

## మాజీమంత్రి పల్లె రఘునాథరెడ్డి పిలుపు

కొత్త చెరువు, (చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జులై 11న ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా వస్తున్న సందర్భంగా ఈ పర్యటనను విజయవంతం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా కలెక్టర్ టీఎస్ చేతన్ , జిల్లా ఎస్పీ రత్న , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి కొత్తచెరువు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. కొత్తచెరువు ప్రభుత్వ బాలురు, ప్రభుత్వ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 11న నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేసే విధంగా కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాత్రమే హాజరుకావాలని కోరారు. ఇందుకు నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి



వచ్చిన తర్వాత తొలిసారిగా కొత్తచెరువు ప్రాంతానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి ఘనంగా స్వాగతం పలకాలనీ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. కొత్త చెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశానికి విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాత్రమే హాజరుకావాలని కోరారు. మన నియోజకవర్గానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి నీరాజనాలు పలుకుదామని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ బాబును కలవాలని ఎంతోమంది కార్యకర్తలు అభిమానులు కోరుతున్నారని, అయితే ప్రభుత్వపరంగా ఇది విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నిర్వహించే కార్యక్రమమని అందుకు నియోజకవర్గంలోని టీడీపీ, బీజేపీ జనసేన కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పార్టీ అధినేత చంద్రబాబును జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా కలిసేందుకు మరోసారి ఆహ్వానిస్తామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పల్లె రఘునాథ్ రెడ్డి కార్యకర్తలను ప్రత్యేకంగా కోరారు.

# మానవాళి మనుగడకు చెట్లే ఆధారం

## చెట్లను పెంచుదాం -పర్యావరణాన్ని కాపాడుదాం

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్, ఎంపీ హరీష్

రామచంద్రపురం, (చైతన్యరథం): మానవాళి మనుగడ జీవ వైవిధ్యానికి పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో దోహదపడతాయని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం రామచంద్రపురం మండల పరిధిలోని వెల్ల గ్రామంలో బంగారం చెరువు చుట్టూ సుమారు రూ. 2.50 లక్షల అంచనా వ్యయంతో 200 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి సుభాష్, అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్‌లు ప్రారంభించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ మొక్కలు జీవవైవిధ్యం తోపాటు పర్యావరణ పరిరక్షణకు వాతావరణ సమతుల్యతకు ఉపకరి స్తాయని తెలిపారు ఆహారం, ఫైబర్ ఇతర



ఉత్పత్తుల కోసం మొక్కలను పెంచే ప్రక్రియ నిర్వహించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుతుందనీ జీవవై విధ్యాన్ని పెంచుతుందన్నారు. ఆర్థికాభివృద్ధికి దోహదంచేస్తుందనీ, మొక్కల పెంపకం ద్వారా అధిక దిగుబడినిచ్చే, పోషక విలువలు కలిగిన పంటలను ఉత్పత్తి చేయవచ్చునన్నారు, పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్ మాట్లా డుతూ ఆహార భద్రతకు మొక్కలు పెంపకం ఉప యోగపడుతుందన్నారు. చెట్లు గాలిని శుద్ధి చేయ డంతో పాటు వర్షాలు పడి పడే విధంగా వాతావరణ సమతుల్యత ను కాపాడి, వర్షాలు పడి భూగర్భ జలాలు పెరుగు తాయని నేల కోతను నివారిస్తాయ న్నారు. అడవుల పెంపకం ద్వారా, మనం పర్యావర ణాన్ని పరిరక్షించవచ్చుననీ వాతావరణ మార్పులను ఎదుర్కోవచ్చునన్నారు మొక్కల పెంపకం ద్వారా, అనేక రకాల మొక్కలను పెంచవచ్చు, జీవవైవిధ్యా పర్యావరణ వ్యవస్థలను బలోపేతం చేస్తుందన్నారు. మొక్కల పెంపకం అనేక మందికి ఉపాధి కల్పిస్తుందన్నారు.వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు ఔషధ మొక్కలు వైద్యానికి ఉపకరిస్తాయన్నారు. మొక్కలను పెంచడం వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి సత్యనారాయణ, ఏపీవో గణపతి, మండల ప్రజా పరిషత్ అధికారిని పద్మజ్యోతి, నరేగా అధికారి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకానికి నిదర్శనం సుపరిపాలన

## - ప్రతి ఇంటికీ సంక్షేమమే చంద్రబాబు సంకల్పం

## - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): ప్రజల నమ్మకానికి నిదర్శనం కూటమి ప్రభుత్వ సుపరిపాలన నిదర్శనమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మంగళవారం ఆయన 47, 48 డివిజన్లలో నిర్వహించారు. నాయకులు కాశి నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, బుడ్డిగ రాధా, రెడ్డి మణేశ్వరరావు తదితరులతో కలిసి 47వ డివిజన్లో ఇంచార్జ్ జేసరి చిన్ని, 48వ డివిజన్లో నాయకులు కానేటి ప్రభుదాస్, అజ్జరపు రమేష్ పర్యవేక్షణలో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంచుతూ.. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. మై టీడీపీ యాప్ లో ఫోటో అప్ లోడ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమం తీసుకెళ్లాలన్నదే చంద్రబాబు సంకల్పమని, సుపరిపాలన కార్యక్రమం ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో



రాష్ట్రం మెరుగైన పరిపాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, వాటిని వెంటనే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం చేపడుతున్నారన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే మార్గంలో విప్లవాత్మకంగా ఉంటాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి శాశ్వత భద్రత, అభివృద్ధి, ఉపాధి, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో పూర్తిస్థాయి మద్దతునిచ్చే విధంగా ఈ ఆరు పథకాలు రూపొందించబడినట్లు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల ద్వారా చంద్రబాబు ప్రతి కుటుంబ భద్రతకు ఒక శాశ్వత హామీ ఇస్తున్నారన్నారు. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లక్ష్యమని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నగరంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. నగరంలోని అన్ని డివిజన్లలో ప్రస్తుతం అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఏడాది కాలంలోనే నగరంలో రూ. 250 కోట్ల పనులు జరుగుతున్నాయన్నారు. అవన్నీ కూడా ప్రజల ఆలోచనలకు... వారి అవసరాలకు తగ్గట్టుగానే అభివృద్ధి పనులన్నీ జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కానేటి కృపామణి, బుడ్డిగ రవి, మొకమాటి సత్యనారాయణ, కేబుల్ మురళి, మరుకుర్తి రవి యాదవ్, స్థానిక నాయకులు కవులూరి వెంకట రావు, కొండంగి మహేష్, మేడికొండ అప్పారావు, నాగలక్ష్మి, అప్పలకొండ, శ్యామల, గుంట రాము, సూరిశెట్టి శ్రీను, టైలర్ రాము, రాంబాబు, శ్యామల, రామలక్ష్మి, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంతో కూటమి పాలన

## తొలిఅడుగు కార్యక్రమంలో వనమాడి కొండబాబు

కాకినాడ, (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగించడం జరుగుతుందని కాకినాడ సిటీ శాసనసభ్యుడు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక 32 మరియు 26 వ డివిజన్లలో ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ



కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఏపీని సువర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికీ వెళుతుంటే చైతన్యవంతులైన ప్రజలు ఆశీర్వదించి ఆదరిస్తున్నారన్నారు. కూటమి పాలనలో పెన్షన్ రూ.4 వేలు ఇవ్వడం, తల్లికి వందనం, దీపం పథకంలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చినట్లు వారే చెబుతున్నారని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రహీమ్, పలివెల రవి అనంత కుమార్, పంతాడి రాజు, డివిజన్ నాయకులు రిక్కా లక్ష్మి, సంఘాని నాగూర్, అన్సర్, సీరపు రమణారెడ్డి, కరీముల్లా, తోట రెడ్డి, చల్లా వెంకటరమణ, పాలెపు రాజు, రిక్క సత్తిబాబు, పి. ధర్మారావు, వి. దుర్గారావు, మేడ విజయలక్ష్మి, నాగేశ్వరరావు, ఓలేటి సీత, సంఘాని పెద్ద నూకరాజు, రమ్య, బాక్సర్, కొల్లు ప్రకాష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# ఆపదలో అండగా...

## రోడ్డు ప్రమాద బాధితులకు మంత్రి నారా లోకేష్ చేయూత

## రూ.15 వేలు ఆర్థిక సాయం, స్థానిక నేతల ద్వారా అందజేత

## కృతజ్ఞతలు తెలిపిన బాధితుని కుటుంబ సభ్యులు



విజయవాడ, (చైతన్యరథం): ఆపదలో ఎవరున్నా వారికి అండగా నిలుస్తున్నారు ఐటి, విద్య శాఖల మంత్రి స్థానిక ఎమ్మెల్యే నారా లోకేష్. కష్టంలో ఉన్నారని సమాచారం తెలిసిన వెంటనే స్పందించి, చేయూతనిచ్చి వారికి అండగా నిలుస్తున్నారు.వారి కుటుంబాల్లో ధైర్యాన్ని నింపుతున్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మంచానికి పరిమితమైన మంగళగిరి పరిధి టిడ్కో సముదాయంలో నివాసం ఉంటున్న వామనపల్లి యోగానంద్ దీన పరిస్థితిపై మంగళవారం ఆంధ్ర పత్రిక తో పాటు సోషల్ మీడియాలో కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో సమాచారం తెలుసుకొని వెంటనే స్పందించిన నారా లోకేష్ రూ.15 వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. 15 వేలు నగదును స్థానిక నేతల ద్వారా టిడ్కో సముదాయంలోని యోగానంద్ కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేయించారు. యోగానంద్ గతంలో ఆత్మకూరులో నివాసం ఉండేవాడు. స్వర్ణకార వృత్తి చేసుకుంటూ జీవనం సాగించేవాడు. పనులు తక్కువ కావడంతో ఇటీవల రాపిడ్ సంస్థ ద్వారా బైక్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఇటీవల విజయవాడలో బైక్‌పై వెళు తుండగా కారు ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. నాలుగు నెలల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. పేదరికం కారణంగా జీవనం ప్రశ్నార్థకమైంది. విషయం తెలుసుకొని మంత్రి లోకేష్ బాధిత కుటుంబానికి చేయూతనిచ్చారు. తమ పరిస్థితిని తెలుసుకొని ఆర్థిక సాయం అందజేయించిన నారా లోకేష్ కు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ యోగానంద్ కుటుంబానికి అండగా నిలుస్తామని లోకేష్ పేర్కొన్నట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వాసా పద్మావతి,ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్,బూదాటి శ్రీనివాసరావు,అన్నం ఆదినారాయణ,కొల్లి శ్రీనివాసరావు, జంజనం సాంబశివరావు, షేక్ అయూబ్,హనుమాన్ సింగ్,సల లీలావతి, కాకి మల్లికార్జున రావు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగులు

## పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు టౌన్, (చైతన్యరథం): బ్రిడ్జిపేటలో జరిగిన సుపరి పాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంల కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు తెలియజేశారు. త్వరలో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. డోర్ టు డోర్ తిరుగుతూ వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





గోపాలపురం నియోజకవర్గం గోపాలపురం మండలం కొవ్వూరుపాడు, కరగపాడు, సాగిపాడు దొండపూడి,రాజంపాలెం గ్రామాలలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం శాసనసభ్యుడు మద్దిపాటి వెంకట రాజు గ్రామాల నాయకులు, కార్యకర్తలు.

# ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి

## విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు

విజయవాడ, (చైతన్యరథం): సెంట్రల్ నియోజకవర్గంలోని 29వ డివిజన్ మధురానగర్ పప్పులమిల్లు సెంటర్‌లో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "సుపరిపాలనలో – తొలి అడుగు" అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు పాల్గొని ప్రజలకు కూటమి ప్రభుత్వ ఏడాది పాలన గురించి పథకాలు అమలుపై ముద్రించిన కరపత్రాలను అందజేసి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు వారి సమస్యలపై సమాచారాన్ని అడిగి తెలుసుకుని తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులను



ఆదేశించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో సెంట్రల్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశామన్నారు. నియోజకవర్గంలో 2.80 లక్షల ఓట్లర్లను కలుస్తామన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని, నియోజకవర్గంలో తాను శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత నుండి నేటి వరకు 240 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. ఈ ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, నిత్యం ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, కమ్యూనిటీ హాల్స్, ప్రైమరీ హెల్త్ సెంటర్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గం పార్టీ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు, 29వ డివిజన్ కార్పొరేటర్ కొంగి తల లక్ష్మీపతి, డివిజన్ అధ్యక్షులు, కడప కోటేశ్వరరావు, బర్మా శ్రీను, పైడ్రాజు, రమణ, రాజా, సెసి, కొండలరావు, తుంగం ఝాన్సీ రాణి, 1వ డివిజన్ అధ్యక్షులు కొమ్మినేని సురేష్, గౌతమ్ చౌదరి, మల్ల గిరి సాయిరాజ్, మాదాల సత్య, మురళి దేవి, కోటేశ్వరమ్మ, దివ్య తదితరులు పాల్గొన్నారు

# సుపరిపాలనలో తొలిఅడుగులు

గొల్లపూడి, (చైతన్యరథం): గొల్లపూడి గ్రామంలో తెలుగుదేశం నాయకుల 5వ రోజు ఇంటింటి ప్రచారం జరిగింది. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు, మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాంగా గొల్లపూడి అంబేద్కర్ నగర్‌లో టీడీపీ నేతలు ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పభుత్వం వచ్చి సంవత్సరం అయిన సందర్భంగా ఆయన రాష్ట్రనికి చేసిన అభివృద్ధి శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మైలవరం నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియజేశారు. బుడమేరు ముంపు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గౌరవ మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణ ప్రసాద్ చేసిన సేవలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చిన వైనం అన్నీ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వాసు , నూతలపాటిారాదా (గొల్లపూడి గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పద్మ శేఖర్, కొమ్మినేని. రామారావు, బొర్రా. తిరుపతిరావు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజయవాడ తూర్పులో..

విజయవాడ, (చైతన్యరథం): తూర్పు నియోజకవర్గం లోని 4వ డివిజన్ లో శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు డివిజన్ అధ్యక్షులుడుగొల్లపూడి నాగేశ్వరావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ వుడా చైర్మన్ తూమాటి ప్రేమనాథ్ గారు శ్రీ వేద వ్యాస్ వాసు, చలసానిరోజా, రాజామణి కాలనీ పెద్దలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇది ప్రజల కోసం సీఎం చంద్రబాబు సంధించిన బ్రహ్మాస్త్రం

## సుపరిపాలనలో తొలిఅడుగుపై ఎమ్మెల్యే బోడే ప్రసాద్

ఉయ్యూరు, (చైతన్యరథం): రూరల్ మండలం పెదఓగిరాల గ్రామంలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీసీ ఎస్సీ మైనార్టీ కాలనీలలో పర్యటించి, ప్రతి ఇంటిలో మహిళలను పెద్దలను పిలిచి మరీ పలకరించారు. సంక్షేమ పథకాల అమలుపై అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. వ్యక్తిగత సమస్యలు, డ్రైనేజీ, పరిశుభ్రత అంశాలపై నేరుగా అవగాహన చేసుకోవడం, అధికారులకు అభివృద్ధిపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ వైసీబీ రాజేంద్రప్రసాద్‌తో



కలిసి నేరుగా ప్రజల నుండి వారికి అవసరమైన ఇంటి లోను, రేషన్ కార్డు, డ్వాక్రా సంబంధిత అంశాలపై అర్జీలు తీసుకుని, సంబంధిత అధికారులకు పరిష్కారం కోసం తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ ప్రజలందరికీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సూపర్ 6 పథకాలను అందించడంతో పాటు, వేల కోట్ల రూపాయలతో అమరావతి అభివృద్ధి చేస్తూ తద్వారా మన కుటుంబాలలో చదువుకునే యువతకు విద్యా ఉపాధి అవకాశాల కోసం కృషి చేస్తున్నారని వెల్లడించారు. పెనమలూరు నియోజకవర్గ వ్యాప్తంగా 80 కోట్ల రూపాయల మేర అభివృద్ధి నిధులు మంజూరు చేయించి, పనులు పూర్తి చేయగలిగామని చెప్పడానికి సంతోషిస్తున్నానన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రాబోయే 4 సంవత్సరాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో అన్ని గ్రామాల్లో పూర్తి స్థాయి అభివృద్ధికి కష్టపడతామని ప్రజలకు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీ, పార్టీ అధ్యక్షులు ప్రసాదరెడ్డి, పోతిరెడ్డి, ముస్నంగి శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొండా ప్రవీణ్, తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, సుభాని, తహశీల్దార్ సురేష్, ఎంపిడిఒ, ఎస్సీ సురేష్, తదితర అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పశ్చిమలో ప్రజలంతా ఆనందంగా ఉన్నారు

## దూండి రాకేష్ వెల్లడి

విజయవాడ, (చైతన్యరథం): విజయవాడ పశ్చిమ నియోజక వర్గం 45వ డివిజన్ లో గల వివిధ బూత్ లలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌరవ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి తిరిగి ప్రజలు ఆనందంగా ఉన్నారని తెలుసుకున్నామని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ %ౘ% డెవలప్మెంట్ కార్పొరేషన్, చైర్మన్ దూండి రాకేష్ వెల్లడించారు. ఇంకా వారికి మెరుగైన సౌకర్యాలు అందించడానికి వారి ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి తెలుసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 45 వ డివిజన్ అధ్యక్షులు పేరం సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, 43,45 డివిజన్‌ల క్లస్టర్ ఇంచార్జ్ అలుగడ్డ సుబ్బారెడ్డి, తెలుగు వాణిజ్య విభాగం రాష్ట్ర నాయకురాలు ప్రసన్న లక్ష్మి వల్లభనేని, యూనిట్ ఇన్చార్జ్‌లు, బూత్ కన్వనర్స్ పడాల దయసాగర్, వంశీ గోపిపాత, గౌరి, గంగవరపు మురళీ, శ్రావణి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలు దుర్మార్గం

## జగన్ రెడ్డి బేషరతుగా ఆయనతో క్షమాపణ చెప్పించాలి

## కొండారెడ్డి నరహరి ప్రసాద్ డిమాండ్



అమరావతి, జూలై 8: వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు యావత్ తెలుగు మహిళా సమాజాన్ని తీవ్రంగా అవమానించాయని రాష్ట్ర ఎస్సీ-ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. మహిళల పట్ల ఇలాంటి దుష్ట వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై తక్షణమే చర్యలు తీసుకుని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయన్ని బహిరంగంగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పించాలన్నారు. 2024 ఎన్నికల్లో గిరిజనులు పెద్ద ఎత్తున వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేయడానికి ఇలాంటి నాయకుల వ్యవహారశైలి ప్రధాన కారణమని అన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో ప్రసన్న కుమార్ రెడ్డి పదే పదే మహిళలను కించపరచే వ్యాఖ్యలు చేశారు. గతంలో అమరావతి రాజధాని ఉద్యమంలో పాల్గొన్న మహిళా రైతులపై జగన్ అనుయాయులు బూతులు తిట్టిన సందర్భాలున్నాయని ఆయన గుర్తు చేశారు. అంతేగాక, సాక్షి మీడియా వేదికగా అమరావతి మహిళలపై తప్పుడు ఆరోపణలు చేస్తూ "వేశ్యలు" అని ప్రచారం చేయించిన జగన్ వ్యవహారాన్ని తీవ్రంగా ఖండించారు. తన సొంత బాబాయ్ హత్యపై న్యాయపోరాటం చేస్తున్న సునీత రెడ్డిపై, తన సోదరి షర్మిలపై, తల్లి విజయమ్మపై జగన్ వ్యవహరించిన తీరు దుర్మార్గానికి నిదర్శనమని అన్నారు. వైసీపీ నేతల్లో మహిళల పట్ల ఉన్న అనాగరిక భావజాలాన్ని జగన్ ధృవీకరించాడని, అసెంబ్లీలో భువనేశ్వరమ్మపై చేసిన దిగజారుడు వ్యాఖ్యలపైనా జగన్ స్పందించకుండా నిస్సహాయంగా నవ్విన సంఘటనను ఉదాహరణగా చూపించారు. వైసీపీ శ్రేణులు మహిళల పట్ల అసభ్య పదజాలం, దుర్భాషలు దృష్టిలో పెట్టుకుంటే ౦ వైసీపీకి వ్యతిరేకంగా మహిళలు గళమెత్తాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు మహిళల పక్షాన నిలిచి భరోసా ఇస్తున్నారని కొనియాడారు. మహిళల పట్ల జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ప్రసన్న కుమార్ రెడ్డిపై చర్యలు తీసుకుని, ఆయనతో బహిరంగంగా



# పేదకూరపాడులో తొలిఅడుగు

## పాల్గొన్న ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రవీణ్

పెదకూరపాడు, (చైతన్యరథం): బెల్లంకొండ మండలం, చంద్రాజు పాలెంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్, నాయకులతో ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# ఎమ్మెల్యే ప్రశాంతిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలు నీచం



పురపాలక మంత్రి నారాయణ ఖండన

నెల్లూరు, (చైతన్యరథం): కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలను మంత్రి నారాయణ గారు తీవ్రంగా ఖండించారు. బాధ్యత కలిగిన మహిళ అని కూడా చూడకుండా సంస్కార రహితంగా మాట్లాడడం దారుణమన్నారు. మహిళలపై నోరు పారేసుకోవడం వైసీపీ నేతలకు కొత్తేమి కాదన్నారు. గతంలో ఆ పార్టీ అధినేత సొంత చెల్లెలిపైనే దుర్భాషలాడిన ఉదంతాన్ని ఈ సందర్భంగా నారాయణ గుర్తు చేశారు. పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలిసేందుకు వెళ్లారని షర్మిలపై అసభ్యంగా మాట్లాడిన వైసిపి నేతలకు సభ్యతా సంస్కారాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధినేత బాటలోనే మిగిలిన నేతలూ నడుస్తున్నారన్నారు. మహిళల పట్ల వైసీపీ నేతలకి ఎలాంటి అభిప్రాయం ఉందో మరోసారి బయటపడిందన్నారు. మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడే వైసీపీ నేతలను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలన్నారు.

# ప్రసన్నది కాళ్లబేర రాజకీయం

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

సర్వేపల్లి, (చైతన్యరథం): తిట్టడం తప్పయిందని కాళ్ళు పట్టుకోవడం వైసీపీ నేత ప్రసన్నకు అలవాటేనని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. లక్ష్మీపార్వతి పార్టీలో వున్నప్పుడు చంద్రబాబు నాయుడు ఇంటికెళ్లి కొడతానని నోరు పారేసుకున్న ప్రసన్న నెల రోజుల వ్యవధిలో తప్పయిందని కాళ్ళు పట్టుకున్న సంఘటన తాను కళ్లారా చూశానన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రిని నోటికొచ్చినట్లు తిట్టి మీ ఆశీర్వాదం కావాలంటూ కాళ్ళు పట్టుకున్న సంఘటన జిల్లా వాసులందరికీ తెలుసన్నారు. ప్రసన్న ఓర్వలేనితనంతో అప్పట్లో రాజకీయ ప్రత్యర్థి దినేష్ రెడ్డిని చంపిస్తానని తన అనుచరులచే బెదిరించాడన్నారు. తన తల్లి ప్రసన్నకు



స్వంత మేనత్తని తన తల్లి తండ్రుల గురించి కాకాణి అనరాని మాటలు అంటుంటే కాకాణిని వాటేసుకొని తిరిగిన ప్రసన్నకు మానవత్వం లేదని మండి పడ్డారు. ప్రసన్న ఓ క్యారక్టర్ లెస్ పొలిటీషియన్ అంటూ ప్రసన్న పై ఎమ్మెల్యే సోమిరెడ్డి నిప్పులు చెరిగారు.

# సంస్కారహీన ప్రసన్నను ప్రజా జీవితం నుంచి బహిష్కరించండి

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

కోవూరు, (చైతన్యరథం): రాజకీయంగా ఎదుర్కోలేక మాజీ ఎమ్మెల్యే ప్రసన్న తనను అసభ్య పదజాలంతో దూషించారన్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మండిపడ్డారు. జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్ సౌజన్యను కలిసి ప్రసన్న అనుచిత



వ్యాఖ్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ తాను ప్రసన్న హయాంలో జరిగిన గ్రావెల్ దోపిడి, అవినీతి అక్రమాల గురించి మాట్లాడుతుంటే మహిళ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా సభ్య సమాజం తలదించుకునేలా నోరు పారేసుకున్న ప్రసన్నను మహిళా సమాజం క్షమించదన్నారు. నీ అవినీతి అక్రమాలు ఇక చెల్లవంటూ కోవూరు ప్రజానీకం ఛీ కొట్టి శాశ్వతంగా ప్రజా జీవితం నుంచి వెలివేశారన్నారు. సంస్కార రహితంగా మాట్లాడే ప్రసన్న పై చట్టపరంగా ఎదుర్కుంటానన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారితో అడిషనల్ ఎస్ పి గారిని కలిసిన వారిలో బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టీడీపీ మహిళా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి, వేగూరు సర్పంచ్ కరేటి అమరావతి తదితరులు వున్నారు.

# పుంగనూరులో తొలి అడుగు

పాల్గొన్న చల్లా రామచంద్రారెడ్డి

చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ%శీ% సోమల మండలం పెద్దఉప్పరపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీ చల్లా రామచంద్రారెడ్డి గారు ఈ కార్యక్రమంలో భాగంగా చల్లా రామచంద్ర రెడ్డి గారు పెద్దప్పరపల్లిలోని ఇల్లు ఇల్లు తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి ప్రభుత్వ పథకాలు అమ్ములు మరియు ప్రభుత్వ పనితీరు ప్రభుత్వం చేయవలసిన పనుల గురించి మరియు చేసిన పనుల గురించి ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సోమల మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

**నిడదవోలులో...**

నిడదవోలు, (చైతన్యరథం): నియోజకవర్గం ఉండ్రాజవరం మండలం పసలపూడి గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు, ఇంటి ఇంటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ శాసనసభ్యుడు, నిడదవోలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొన్నారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు శ్రీ సింహాద్రి రామకృష్ణ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కోమట్లపల్లి సుబ్బారావు, క్లస్టర్ ఇంచార్జ్ యిర్పిన సత్యనారాయణ, యూనిట్, బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు చీకొట్టినా మారని వక్రమార్కుడు ప్రసన్న కుమార్‌రెడ్డి

ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వ్యాఖ్యలు దారుణం, ప్రసన్న కుమార్ రెడ్డికి కోవూరు మహిళలే బుద్ధి చెబుతారు ఎమ్మెల్యే ఇంటూరి ఖండన

కందుకూరు, (చైతన్యరథం): కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన దిగజారుడు వ్యాఖ్యలను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. మహిళలపై ఇలాంటి సంస్కారహీన వ్యాఖ్యలు తగవన్నారు. ఇటువంటి వ్యవహారాలతో రాజకీయాల్లోకి చెడు సంస్కృతి వస్తుందని తెలిపారు



జరుగుతున్న సేవా కార్యక్రమాల వల్ల ప్రజల్లో ఆదరణ పెరుగుతోందన్నారు. ప్రజలంతా వేమిరెడ్డి దంపతుల వెంటే ఉన్నారన్నారు. వారు మళ్లీ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డినే గెలిపిస్తారన్న భయంతోనే ప్రసన్న కుమార్ రెడ్డి ఇలా దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నాడని మండిపడ్డారు.ఇది వ్యక్తిగత దూషణ మాత్రమే కాదు. ఇది మహిళ గౌరవంపై జరిగిన దాడి. సమాజంలోని మహిళలు మొత్తం ప్రశాంత్ రెడ్డి గారికి పక్షాన నిలుస్తుందని

సమాజానికి సేవ చేస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదించిన మహిళా నాయకురాలిపై అసభ్యంగా మాట్లాడటం ఆక్షేపణీయమని వ్యాఖ్యానించారు. వీపీఆర్ ట్రస్ట్ ద్వారా కోవూరు నియోజకవర్గంలో తెలిపారు..ప్రసన్న కుమార్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. లేనిపక్షంలో కోవూరు మహిళలే తగిన బుద్ధి చెబుతారని ఇంటూరి నాగేశ్వరరావు ఘాటుగా హెచ్చరించారు.



ఒంగోలు నగరంలోని 7వ డివిజన్, 8వ డివిజన్ల నందు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్దన్ రావు

# ప్రసన్న ఇంటి పై దాడికి టిడిపికి ఎటువంటి సంబంధం లేదు

బాధించిన విపిఆర్ దంపతుల అభిమానులు ఏమైనా చేశారేమో, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్

నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ శివ ప్రసాద్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ ఎంపీపీ రవీంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, ప్రశాంతి రెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ని పర్సంటేజీలో పీహెడ్డీ చేశారని విమర్శించారని భారతదేశంలో రాజకీయాల్లో అవినీతి ఆరోపణ రాని నాయకులు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు.? రాజకీయాల్లో అవినీతి



ఆరోపణల విమర్శలు చేయకుండా ఎవరైనా ఉన్నారా.? అని ప్రశ్నించారు. నిన్నటి రోజు రాజకీయాల్లో ఒక బ్లాక్ డే అని రాజకీయ చరిత్రలో లేని విధంగా ఒక మహిళ గురించి ఇంత అసభ్యకరంగా మాట్లాడిన ఏకైక వ్యక్తి ప్రసన్న కుమార్ రెడ్డి అని అన్నారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసే పనులను చూసి పై నుంచి ఆయన తండ్రి శ్రీనివాసులు రెడ్డి చూసి సిగ్గుపడుతుంటారని అన్నారు. ప్రశాంతి రెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి చెల్లెలు అవుతుందని చెల్లెలు బంధం ఉన్న మహిళపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదని అన్నారు. వీపీఆర్ దాంపత్య జీవితం గురించి మాట్లాడుతున్నారని, వారి దాంపత్య జీవితానికి రాజకీయాలకి ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. వేమిరెడ్డికి ఆయన భార్య ద్వారా ప్రాణహాని ఉందని అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రసన్నకుమార్ రెడ్డి పరామర్శకు వచ్చిన వైసీపీ నేతలు ఆ వీడియోను తమ భార్యలకు తల్లులకు బిడ్డలకు చూపాలని, ఆ వీడియో చూస్తే వారే చెప్పుతో కొడతారని అన్నారు. తల్లులు బిడ్డలు చెల్లెళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారైనా సహించబోరని అన్నారు. రాజకీయాల్లో అభియోగాలు రావడం సహజమేనని దానికోసం ఒక ఆడబిడ్డను అనుచిత వ్యాఖ్యలతో ఇంతలా చిత్రవధ చేయటం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి తెలుగుదేశం పార్టీకి ఎటువంటి సంబంధం లేదని, ఆగ్రహానికి లోనైన విపిఆర్ దంపతులు ఏమైనా చేశారేమో తమకు తెలియదని అన్నారు. నిజంగా తెలుగుదేశం పార్టీ నుంచి ఏదైనా చేసుంటే పరిస్థితి ఇంకోలా ఉండేదని అన్నారు. విపిఆర్ దంపతుల వల్ల లబ్ధి పొందిన వారు అనేకమంది ఉన్నారని చీమకు కూడా హాని కలిగించని వారు వేమిరెడ్డి దంపతులని అన్నారు. మహిళలను కించపరిచినందుకు టిడిపి కార్యకర్తలను సైతం అరెస్ట్ చేయించి జైలుకు పంపించిన ఘనత తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి చెబుతూనే ఉన్నామని రాజకీయ విమర్శలలో సభ్యతా సంస్కారాలు లేకుండా విమర్శించకూడదని అన్నారు. నిస్సిగ్గుగా దారుణంగా ఒక మహిళా శాసన సభ్యురాపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అదే రాయలసీమలో జరిగితే నరికేసి ఉండేవారని అన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలతో బాధించిన విపిఆర్ అభిమానులు ఏమైనా చేసి ఉండొచ్చేమోనని తెలుగుదేశం పార్టీకి దీనికి ఎటువంటి సంబంధం లేదని అన్నారు.

# సంస్కారహీనుడు ప్రసన్నకుమార్‌రెడ్డి

కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారి గౌరవానికి భంగం కలిగేలా నోరుపారేసుకున్న వైసిపి నేత ప్రసన్నపై వాఖ్యలపై ఎమ్మెల్యేలు రెడ్డెప్పగారి మాధవిరెడ్డి, బండారు శ్రావణి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ మండి పడ్డారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి వారు సంఘీభావం తెలియ చేశారు. గౌరవ మహిళా ఎమ్మెల్యే గురించి సంస్కార రహితంగా మాట్లాడిన ప్రసన్నపై చట్టపర చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళల పై నోరు పారేసుకోవడం వైసీపీ నేతలకు



## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి సహచర ఎమ్మెల్యేల సంఘీభావం

కొత్తేమి కాదన్నారు. గతంలో ఆ పార్టీ అధినేత సొంత చెల్లెలిపైనే దుర్భాషలాడిన ఉదంతాలున్నాయన్నారు. వైసీపీ నేతలకు సభ్యతా సంస్కారాలు లేవని ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధినేత బాటలోనే మిగిలిన వైసీపీ నేతలూ నడుస్తున్నారని మహిళల పట్ల వైసీపీ నేతలకి ఎలాంటి అభిప్రాయం ఉందో మరోసారి బయటపడిందన్నారు. ప్రసన్న మాటలకు సభ్య సమాజం సిగ్గుపడుతుందన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకొని ప్రసన్న చేసిన వ్యాఖ్యలను ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలన్నారు. వైసీపీ నేతల పొగరుబోతు మాటలకు గత ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం నేర్పినా ఆ పార్టీ నేతలలో మార్పు రాలేదన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకొని సంస్కారహీనంగా మాట్లాడే ప్రసన్న లాంటి నీచ రాజకీయ నాయకులకు రాజకీయాలలో కొనసాగే అర్హత లేదంటూ ఎమ్మెల్యేలు రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, బండారు శ్రావణి ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.



## రక్తదానం చేద్దాం రండి


### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పిలుపు

కడప, (చైతన్యరథం): ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత పిలుపునిచ్చారు. కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి నివాసంలో పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో చేపట్టే రక్తదాన వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి సవిత మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆయా స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేశానికే రోల్‌మోడల్‌గా ఏపీ

**త్వరలో రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే ఏపీలో సుపరిపాలన, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశల వారీగా అమలు చేస్తాం, ఇంటింటికీ కార్యక్రమంలో పల్లె సింధూర రెడ్డి**

నల్ల మాడ, (చైతన్యరథం): గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం అతి త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా తొలి విడుదల రైతుల ఖాతాలో నిధులు జమ చేస్తామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రైతులకు శుభవార్త తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లోని నల్లమాడ మండలం మసక వంకపల్లి లో మంగళవారం నిర్వహించిన ఇంటింటికీ కూటమి పాలన అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పాలన రాష్ట్రంలో కొనసాగుతోందని తెలిపారు. రాష్ట్రాన్ని దశ దిశ మార్చే అమరావతి రాజధాని పోలవరం నిర్మాణ ప్రాజెక్టు పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇవి పూర్తి అయితే ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారిపోయి దేశానికే ఒక రోల్ మోడల్ గా ఏపీ తయారవుతుందన్నారు. ఈ ఐదేళ్లలో పుట్టపర్తి నియోజకవర్గంలో అతి ప్రధానమైన 193 చెరువులకు, రెండు రిజర్వాయర్లకు కృష్ణా జిల్లాలో తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే తన కర్తవ్యం అన్నారు. ప్రతిపక్షాలు చేసే విమర్శలను తాము పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. మా అజెండా ప్రజల సమస్యల పరిష్కారమే మా ధ్యేయమన్నారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో చేసిన ఆర్థిక విధ్వంసం వల్ల రాష్ట్రానికి ఎనలేని నష్టం జరిగిందని దాన్ని పూడ్చుకుంటూ అభివృద్ధి దిశగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళు తున్నాడని కొనియాడారు. ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేసి తీరుద్దామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు. ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా పలువురు వృద్ధులు వితంతువులు పెన్షన్ ఐదేళ్లగా రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు . అలాగే తన భర్త వారం రోజుల నుంచి కనిపించలేదని మూలప్ప గారి పల్లి కి చెందిన రాజమ్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. అక్కడే ఉన్న పోలీసులు పిలిపించి తక్షణం రాజమ్మ భర్త దేవరకొండ రమణ ఆచూకీ తెలపాలని ఎమ్మెల్యే పోలీసులకు ఆదేశించారు. అనంతరం ఇంటింటికి ఎమ్మెల్యే పర్యటించి ఏడాదిలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను కరపత్రం ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లమాడ మండల టీడీడీ నాయకులు మైలే శివశంకర్ దొన్నికోట కేశవరెడ్డి, సలాం ఖాన్, ఎల్ఐసి నరసింహులు, గడ్డం రమణారెడ్డి, బుట్టి నాగభూషణం, మహేశ్వర్ రెడ్డి, సుబ్బరాయుడు, విష్ణు, పాపారాయుడు, మంజునాథ్ రెడ్డి, మణిమాల, మైలే రామచంద్ర, అరవింద్, మసవంకపల్లి పంచాయతీ టిడిపి నాయకులు కార్యకర్తలు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రసన్న వ్యాఖ్యలకుపల్లె ఖండన

పుట్టపర్తి, (చైతన్యరథం): ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరి కాదని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ వైసిపి నేతలపై మండిపడ్డారు. కొత్తచెరువులో మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మీడియాతో మాట్లాడారు. మహిళలంటే వైసిపి నాయకులకు ఎందుకంత చులకనగా కనబడుతున్నారో మాకు అర్థం కావడం లేదన్నారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నీ ఒకటే అడుగుతున్నాం. ప్రతి ఇంట్లో ఒక భార్య, అమ్మ,చెల్లి, కూతురు ,అడ బిడ్డలు ఉంటారనే విషయాన్ని వైసిపి అధినాయకత్వం గుర్తుపెట్టు కోవాలని సూచిస్తున్నాం. ఏ మహిళల గురించైనా మాట్లాడేటప్పుడు వారిని కుటుంబంలో ఒక మహిళగా గుర్తుపెట్టుకొని మసులుకుంటారనే విషయాన్ని వైసీపీ నాయకులకు ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా హితబోధ చేస్తారని భావిస్తున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ పార్టీ నేతలకు హితవు పలికారు. నెల్లూరు జిల్లా కొవ్వూరు టిడిపి మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి గారికి టిడిపి ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర మహిళలందరూ అండగా ఉంటామని ఎమ్మెల్యే సింధూర రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలంటే వైసిపి నేతలకు పడదని అన్నారు. తన తల్లి విజయమ్మను, చెల్లెలు షర్మిలమ్మను, సొంత బాబాయి కూతురైన సునితాను కన్నతల్లిని సొంత ఆడబిడ్డలను అని చూడకుండా ఎంతో హీనాతి హీనంగా మహిళలలు అని చూడకుండా స్వంత ఇంటి నుంచి వెళ్లగొట్టిన మహా ప్రబుద్ధుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు.

## కంకిపాడులో మాజీ ఎమ్మెల్యే ఉండవిల్లి శ్రీదేవి పర్యటన

### సుపరిపాలనలో తొలిఅడుగు ప్రచారం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని 7వరోజు మంగళవారం మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి ఘనంగా నిర్వహించారు. పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలం కంకిపాడు గ్రామం లో ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మహిళలకు కరపత్రాలు అందించి వివరించారు. భవిష్యత్ లో మహిళలకు కూటమి ప్రభుత్వం చేపడుతున్న పథకాల గురించి వివరించారు. తల్లివందనం పథకంపై మహిళ స్పందన తెలుసుకున్నారు. ప్రతి మహిళను, పట్టణ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహించారు. మహిళలను మీకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా? అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయా? ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా? మౌలిక సదుపాయాలు సవ్యంగా అందుతున్నాయా? వంటి విషయాలపై మహిళలను ఆరాతీశారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యేతో చెప్పి పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజా, క్లస్టర్, కో కన్వీనర్ పులి శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జ్ -1 శ్యామ్, యూనిట్ ఇంచార్జ్ -2 కాకుమాను రమేష్, తుమ్మలపల్లి హరికృష్ణ మరియు నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కడప జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి

కడప, (చైతన్యరథం): వైఎస్సార్ కడప జిల్లా అభివృద్ధి పై సమగ్రంగా సమీక్షించేందుకు మంగళవారం జిల్లా సచివాలయం లోని పిజిఆర్ఎస్ హాల్‌లో జిల్లా ఇంచార్జి మంత్రి ఎస్ సవిత అధ్యక్షతన కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వ విప్ జమ్మలమడుగు శాసన సభ్యుడు ఆదినారాయణ రెడ్డి, ప్రభుత్వ విప్ కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, కమలాపురం, మైదుకూరు, శాసన సభ్యుడు పుత్తా కృష్ణచైతన్య రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్‌లతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు ఆర్‌డిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ పాడి రైతులకు ఎంతో మేలు చేసేలా గోకులం షేడ్స్ నిర్మాణంపై ఎక్కువ దృష్టి పెట్టాలని ఆదేశించారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద అన్ని గ్రామాల అభివృద్ధి కి చర్యలు చేపట్టాలన్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ మెటీరియల్ కాంపోనెంట్ కింద కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 16 పనులను గ్రామాల అభివృద్ధిలో భాగంగా స్మశాన వాటికలకు, పాఠశాలలకు ప్రహరీ గోడ నిర్మాణం, తదితర పనులను చేపట్టాలన్నారు. సకాలంలో పశువులకు వైద్య సేవలు అందించాలన్నారు. కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ 2025 ఫిబ్రవరిలో డీఆర్సీ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఇంచుమించు అన్ని కూడా అమలు జరిగాయన్నారు. చాలా వరకు పనులు పూర్తయినా కొన్ని పనులు జరుగుతున్నాయన్నారు. గోకులం షెడ్స్ లక్ష్యాన్ని పూర్తి చేశామన్నారు. ప్రతి మండలానికి గోకులంతో పాటు మినీ గోకులం షెడ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నామన్నారు. హార్టీకల్చర్ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న జిల్లాలో ప్యాక్ హౌస్ నిర్మాణానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతోంది. గ్రామాలలో మౌలిక వసతులు కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు వారి అవసరాలకు అనుగుణంగా మైక్రో క్రెడిట్ ప్లాన్ ను సిద్ధం చేశామన్నారు. తద్వారా ఆర్థిక స్వావలంబనకు కృషి చేశామన్నారు.



# 67 ప్రాణాలు కాపాడిన కుక్క అరుపు

మండి: ఓ కుక్క అరుపు 67 మంది ప్రాణాలు కాపాడిన ఘటన హిమాచల్ ప్రదేశ్‌లో జరిగింది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సమాచారం మేరకు.. కొద్దిరోజులుగా భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. మండి జిల్లాలోని పలు ప్రాంతాల్లో గత నెల 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియలు విరిగిపడిన ఘటనలో పలువురు ప్రాణాలు కోల్పోయారు. సియతి గ్రామంలో జరిగిన ఘటనపై ఆ గ్రామస్థుడు నరేంద్ర మాట్లాడుతూ.. మా ఇంటి రెండో అంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే ఆ రోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది.

మరోవైపు కుంభవృష్టి కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. అది పైకి చూస్తూ మొరుగుతోంది. పైకి వెళ్లి చూడగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే అందరినీ నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో, లేదో.. మా గ్రామంపై కొండచరియ విరిగిపడింది. పదుల సంఖ్యలో ఇళ్లు దానికింద నేలమట్టం అయ్యాయి. ఒక నాలుగైదు ఇళ్లు మాత్రం దెబ్బతినకుండా కనిపించాయని ఆయన వెల్లడించారు.

ఇళ్లు ధ్వంసం కావడంతో గ్రామస్థులంతా తియంబాలా గ్రామంలోని నైనాదేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. సర్వం కోల్పోవడంతో నైరాశ్యం ఆవరించింది. ఇదిలాఉంటే.. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని కోఆపరేటివ్ బ్యాంక్‌ను వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అందులో ఉన్న బంగారం, నగదు ఏమైందో..? అని ఆందోళన వ్యక్తమవుతోంది. కాగా.. రుతుపవనాల రాకతో జూన్ 20 నుంచి కురుస్తున్న వర్షాలకు హిమాచల్‌లో 70మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయిందని రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన విభాగం వెల్లడించింది. భారత వాతావరణ విభాగం రాష్ట్రంలోని పది జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# సోషల్ మీడియా పోస్టులపై ఎన్ఐఏ ప్రత్యేక దృష్టి

న్యూఢిల్లీ: సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక పోస్టులపై జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఐఏ) ప్రత్యేకంగా దృష్టి సారించింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక పోస్టులు పెట్టే వారిపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) పలు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూ, గ్యాంగ్ స్టర్ గోల్డీబార్ వంటి వీడియోల పైనా నిషేధం విధించింది. దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో ఇలాంటి కంటెంట్‌ను కట్టడి చేసే విషయంపై దృష్టిసారించిన ఎన్ఐఏ.. ఖలిస్థానీ, దేశ వ్యతిరేక పోస్టులు చేసే వారిపై తాజాగా ఇతర ఏజెన్సీలతో కలిసి కఠిన చర్యలు తీసుకునేందుకు యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. రెచ్చగొట్టే ధోరణిలో ఉండే పోస్టులను కట్టడి చేసేందుకు దర్యాప్తు సంస్థ సరికొత్త వ్యూహం పన్నుతున్నట్లు తెలుస్తోంది.

అధికారిక వర్గాల ప్రకారం.. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక కంటెంట్‌ను కట్టడి చేసే ప్రణాళికలో భాగంగా కొత్త చట్టం రూపొందించి.. సోషల్ మీడియా ప్లాట్‌ఫాంలకు వాటి బాధ్యతల గురించి అధికారికంగా తెలియజేస్తారు. ఈ చట్టం ప్రకారం.. సంబంధిత మీడియాల్లో దేశ వ్యతిరేక పోస్టులపై ఆయా సంస్థలు తీసుకుంటున్న చర్యలపై ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సమాచారం అందించాల్సి ఉంటుంది. విదేశాలలో ఉన్నవారు పెట్టిన పోస్టుల పైనా అధికారులు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. కొత్త చట్టం ప్రకారం.. విదేశీయులు చేసిన దేశ వ్యతిరేక పోస్టులను రీపోస్టు చేసిన వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటారు.

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే ధోరణితో ఉండే పోస్టులను బ్లాక్ చేసేలా ఇప్పటికే ఓ ప్రణాళిక సిద్ధం చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ విషయంలో సదరు సోషల్ మీడియా ఖాతాదారులపై తీసుకోవాల్సిన చర్యలను ఖరారు చేయడానికి కేంద్ర హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ, న్యాయ మంత్రిత్వశాఖ, కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖ సీనియర్ అధికారులు ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. దేశ వ్యతిరేక కుట్రలు పన్నే వారిని, వారి మద్దతుదారులను సులభంగా గుర్తించేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశంలోని పాక్ గూఢచారులను గుర్తించేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ చర్యలను ముమ్మరం చేసింది. సోషల్ మీడియా ఖాతాలు, అనుమానాస్పద కదలికల ఆధారంగా ఇప్పటివరకు అనేకమంది పాక్, ఖలిస్థానీ ఉగ్రవాదుల మద్దతుదారులను గుర్తించి, అదుపులోకి తీసుకుంది. వారికి సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు, అనుమానాస్పద లావాదేవీలు మొదలైన వాటిని క్షుణ్ణంగా పరిశీలించి.. ఉగ్రసంస్థలతో వారికి ఉన్న సంబంధాలపైనా దర్యాప్తు చేస్తోంది.

### ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై

# కేంద్రానికి ఏఏఐబీ ప్రాథమిక నివేదిక



న్యూఢిల్లీ: గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో గత నెలలో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాద ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) ఈ ప్రమాదంపై ఇప్పటివరకు జరిపిన విశ్లేషణ, దర్యాప్తు ఆధారంగా రూపొందించిన ప్రాథమిక నివేదికను మంగళవారం కేంద్ర పౌరవిమాన మంత్రిత్వశాఖతో పాటు సంబంధిత ఇతర అధికారులకు సమర్పించినట్లు ప్రభుత్వ ఉన్నతస్థాయి వర్గాలు వెల్లడించాయి.

ప్రస్తుతానికి ఈ నివేదికను అధికారులు బయటపెట్టలేదు. ఈ వారాంతంలో విడుదల చేసే అవకాశమున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. విమాన డేటా, చివరి నిమిషంలో సిబ్బంది చర్యలు, వాతావరణ పరిస్థితులు తదితర అంశాలతో ఈ ప్రాథమిక నివేదిక రూపొందించినట్లు తెలుస్తోంది. ఈ నివేదికతో ప్రమాదానికి గల కారణాలపై విశ్లేషణ ఓ కొలిక్కి వచ్చే అవకాశాలు కన్పిస్తున్నాయి.

జూన్ 12న ఈ దుర్ఘటన చోటుచేసుకోగా.. ఆ మరుసటిరోజే ప్రమాదంపై దర్యాప్తునకు ఏఏఐబీ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. దీనికి ఏఏఐబీ డైరెక్టర్ జనరల్ జీవీజీ యుగంధర్ నేతృత్వం వహిస్తుండగా.. ఏవియేషన్ మెడిసిన్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ నిపుణులు, నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డు నిపుణులు సభ్యులుగా ఉన్నారు. ప్రమాదానికి గురైన విమానం నుంచి సేకరించిన బ్లాక్‌బాక్స్‌ను ఏఏఐబీ ల్యాబ్‌కు తరలించారు. అందులోని డేటాను విజయవంతంగా డౌన్‌లోడ్ చేసి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు.

అహ్మదాబాద్ నుంచి జూన్ 12న లండన్ బయలుదేరిన ఎయిరిండియా డ్రీమ్ లైనర్ విమానం.. టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే కుప్పకూలిపోయింది. ఘటన సమయంలో విమానంలో 242 మంది ఉండగా.. ఒకేఒక్క వ్యక్తి మాత్రం ప్రాణాలతో బయటపడ్డారు. మిగతా 241 మంది మృతి చెందారు. ఇక, ఈ విమానం మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అందులోని పలువురు మృతి చెందారు. మొత్తంగా ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 270 పైనే ఉన్నట్లు గుజరాత్ ప్రభుత్వం వెల్లడించింది.

# మెజారిటీ ఎమ్మెల్యేలు డీకే వైపే

- ఆయన సీఎం కావటం ఖాయం
- కర్ణాటక ఎమ్మెల్యే యోగేశ్వర్



బెంగళూరు: కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉండదని కాంగ్రెస్ అధిష్ఠానం చెప్పినా ఉత్కంఠ మాత్రం తొలగటం లేదు. ఐదేళ్లపాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని ఓ వైపు సిద్ధరామయ్య చెబుతున్నా.. అక్కడి పరిస్థితులు మాత్రం అందుకు ప్రతికూలంగా కనిపిస్తున్నాయి. సీఎం పదవిని ఆశించడంలో తప్పులేదు కదా.. అని డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బహిరంగంగా తన కోర్కెను వెల్లడించడంతో సీఎం మార్పు అంశం తార స్థాయికి వెళ్లింది. తాజాగా డీకేకు అనుకూలంగా ఎమ్మెల్యే సీపీ యోగేశ్వర్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీలోని మెజార్టీ ఎమ్మెల్యేల మద్దతు, ప్రజల మద్దతు డీకే కే ఉందని చెప్పారు. చాలా మంది ఎమ్మెల్యేలు ఒకే మాటపై ఉన్నారు. డీకే శివకుమార్ ముఖ్యమంత్రి కావడం ఖాయం. ఇది కేవలం నా ఒక్కడి అభిప్రాయం మాత్రమే కాదు. పలువురు ఎమ్మెల్యేలు, ప్రజలు ఇదే కోరుకుంటున్నారని మంగళవారం యోగేశ్వర్ అన్నారు. అయితే, నిర్ణయం మాత్రం అధిష్ఠానం చేతిలో ఉందని చెప్పారు. డీకేకు 100 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని మరో నేత చెప్పుకొచ్చారు.

సీఎం మార్పు సిద్ధరామయ్య, డీకే శివకుమార్ వర్గాల మధ్య తీవ్ర అంశంగా మారిన నేపథ్యంలో కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రణదీప్ సూర్జేవాలా ఇటీవల వారిద్దరితో సంప్రదింపులు జరిపిన సంగతి తెలిసిందే. అనంతరం రాష్ట్రంలో నాయకత్వ మార్పు లేదని ఆయన ప్రకటించారు. ఆ తర్వాత సోమవారం డీకే మాట్లాడుతూ.. సీఎం పదవిని ఆశించడంలో తప్పులేదు కదా.. అంటూ తన కోరికను పరోక్షంగా బయటపెట్టారు. ఈ తరుణంలో ఆయనకు మద్దతిస్తూ ఎమ్మెల్యేలు ప్రకటనలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే వీరిద్దరి మధ్య భేదాభిప్రాయాలు వచ్చాయి. దీని ప్రభావం ఎన్నికలపై పడుతుందని గ్రహించిన అధిష్ఠానం వీరి మధ్య ఓ ఒప్పందాన్ని కుదిర్చినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. మొదటి రెండున్నరేళ్లపాటు సిద్ధరామయ్య సీఎంగా ఉంటారనీ, ఆ తర్వాతి రెండున్నరేళ్లు డీకేను ముఖ్యమంత్రి చేయాలని ఆ ఒప్పందం సారాంశం. ఆ గడువు సెప్టెంబరుతో ముగియనుంది. ఈ నేపథ్యంలోనే సీఎం మార్పు వ్యవహారం తెరపైకి రావడం గమనార్హం.

# ప్రభుత్వోద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్

- బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ మరో ఎన్నికల అస్త్రం



పాట్నా: అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న తరుణంలో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మహిళలను ఆకర్షించేందుకు మరో అస్త్రం ప్రయోగించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారు. బీహార్‌లో శాశ్వత నివాసితులుగా ఉన్న మహిళలకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో భాగంగా ప్రతి విభాగంలోని అన్ని పోస్టులకు ఆ ప్రత్యేక రిజర్వేషన్ వర్తిస్తుందని సీఎం చెప్పారు. దీనివల్ల ప్రభుత్వ సర్వీసుల్లో స్త్రీల ప్రాతినిధ్యాన్ని పెంచడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పాట్నాలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మహిళా ఓటర్ల కోసం రిజర్వేషన్ ప్రకటించగా.. యువత కోసం బీహార్ యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. దీనికింద యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వారి సంక్షేమం, ఉన్నతికి సంబంధించిన అంశాలపై కమిషన్ సలహాలు ఇవ్వొచ్చు. అలాగే మెరుగైన విద్య, ఉపాధి అవకాశాల విషయంలో ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకోనుంది. సామాజిక పెన్షన్లను మూడు రెట్లు పెంచుతున్నట్లు ఇటీవలే నితీశ్‌కుమార్ ప్రకటించిన విషయం తెలిసిందే.

ఇదిలాఉంటే.. బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో అధికార పక్షమైన ఎన్డీయే, ప్రతిపక్ష మహాగట్ బంధన్ సీట్ల పంపిణీకి సిద్ధమవుతున్నాయి. ఈ మేరకు మిత్రపక్షాల మధ్య చర్చలు జరుగుతున్నాయి. ప్రధాన కూటములు రెండూ అంతర్గత విభేదాలను అధిగమించడానికి గతేడాది లోక్‌సభ ఎన్నికల ప్రాతిపదికన సీట్ల పంపకం చేసుకోవాలని నిర్ణయించుకున్నాయి. మరోవైపు.. విపక్ష కూటమి మహాగట్ బంధన్ సీట్ల పంపిణీపై ఇప్పటికే పలు సమావేశాలు నిర్వహించింది. దీనికి అన్ని పార్టీల ముఖ్య నేతలు హాజరయ్యారు. కొన్ని పార్టీలు తమకు ఎక్కువ సీట్లు కావాలని డిమాండ్ చేస్తున్నాయి. త్వరలోనే ఈ వ్యవహారం కొలిక్కి వస్తుందని భావిస్తున్నారు.

# రాముడు పుట్టింది నేపాల్‌లోనే

**- ఆ దేశ ప్రధాని మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు**



శ్రీరాముడి జన్మస్థలంపై నేపాల్ ప్రధానమంత్రి కేపీ శర్మ ఓలి మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. రాముడు తమ దేశంలోనే జన్మించాడన్నారు. సోమవారం కాఠ్మాండులో జరిగిన పార్టీ కార్యక్రమంలో ఓలి ఈ వ్యాఖ్యలు చేశారు. శ్రీరాముడు నేపాల్లోనే జన్మించాడని ఓలి పునరుద్ఘాటించారు. వాల్మీకి రాసిన అసలైన రామాయణం ఆధారంగానే తాను ఈ మాట చెబుతున్నానని తెలిపారు. ఈవిషయం ప్రచారం చేయడానికి దేశ ప్రజలు ఏమాత్రం సంకోచించవద్దని పిలుపునిచ్చారు. రామ జన్మస్థలంపై ఎవరైనా వేరే కథలను ఎలా సృష్టించగలరని ప్రశ్నించారు. రాముడు పుట్టిన స్థలం నేపాల్లోనే ఉందని, అది ఇప్పటికీ అక్కడే ఉందన్నారు. దీన్ని తాము అంతగా ప్రచారం చేయలేకపోతున్నామని వ్యాఖ్యానించారు. అది కొందరిని బాధిస్తుందని తాను భావిస్తున్నానన్నారు. ఈసందర్భంగా ఆయన శివుడు, విశ్వామిత్రుడు కూడా తమ దేశంలోనే జన్మించారని పేర్కొన్నారు. ఇది తాను సొంతంగా చెబుతున్నది కాదని, వాల్మీకి రాసిన రామాయణంలోనే ఇది కూడా ఉందన్నారు. ఇక, గతంలోనూ ఓలి ఇలాంటి వివాదాస్పద ప్రకటనలే చేశారు. 2020లో అయోధ్య తమ దేశంలోని చిత్వాన్‌లోని థోరిలో ఉందని పేర్కొన్నారు. ఇక్కడే రాముడు పుట్టాడని ఆయన అన్నారు. అలాగే దశరథుడు పుత్రకామేష్టి యాగం చేసిన ప్రాంతం కూడా తమ దేశంలోనే ఉందన్నారు. అప్పట్లో ఓలి చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈక్రమంలో నేపాల్ విదేశాంగ శాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. ఎవరి మనోభావాలు దెబ్బతీయడానికి ప్రధాని ఈ వ్యాఖ్యలు చేయలేదని స్పష్టం చేసింది. రాముడు జన్మస్థలంపై అనేక అభిప్రాయాలు ఉన్నాయని.. రామాయణంపై విస్తృతమైన సాంస్కృతిక భౌగోళిక అధ్యయనం జరపాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

# వీసా ఫీజు తడిసిమోపెడు!

**- అమెరికా కొత్త చట్టం తెచ్చిన తంటా**

**- చదువులు, ఉద్యోగాలకు వెళ్లేవాళ్లకు కష్టమే**

పన్నుల్లో కోత, వ్యయ నియంత్రణలు, వీసా ఫీజులను పెంచే లక్ష్యంతో అమెరికా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన 'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్లు' చట్టరూపం దాల్చడం తెలిసిందే. దీని ద్వారా వీసా దరఖాస్తుదారులపై అదనపు భారం పడనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నాన్-ఇమిగ్రెంట్లకు కొత్తగా 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు'ను డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్ సెక్యూరిటీని తప్పనిసరి చేసింది. అంతేకాకుండా 2026నుంచి దీన్ని మరింత పెంచేలా నిబంధనలు రూపొందించారు. ఇమిగ్రేషన్ సేవల సంస్థ ఫ్రాగోమెన్ నివేదిక ప్రకారం.. నాన్-ఇమిగ్రెంట్ వీసా జారీ చేసే సమయంలో 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు' కింద 250 డాలర్లు తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది. భవిష్యత్తులో ఈ రుసుమును పెంచే అధికారం డీహెచ్ఎస్‌కు కల్పించారు. వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారంగా 2026 నుంచి ఏటా దీన్ని పెంచే అవకాశం ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ఫీజును తగ్గించడం కానీ, రద్దు చేయడం కానీ ఉండదు. అయితే, కొన్ని పరిమితులకు లోబడి డీహెచ్ఎస్ మినహాయింపు ఇవ్వనుంది. వీసాదారుడు వీసా నిబంధనలన్నీ కచ్చితంగా పాటించాలి. అలా పాటించేవారికి.. ఐ-94 గడువు ముగిసే ఐదు రోజులకంటే ముందు (కొనసాగింపునకు లేదా స్టేటస్ మార్పు కోసం దరఖాస్తు చేసుకోకుండా) అమెరికాను వీడే వారికి; ఐ-94 గడువుకంటే ముందే చట్టపరంగా కొనసాగింపు, శాశ్వత నివాస అనుమతి లభించిన వారికి మాత్రమే వీసా ఇంటిగ్రిటీ ఫీజు రీఫండ్ అవకాశం ఉంటుంది.

**విదేశీ విద్యార్థులపై ప్రభావం..**

అమెరికాలో చదువులు, ఉద్యోగం కోసం వచ్చే వారిపై ఈ చట్టం ప్రభావం చూపనుంది. ముఖ్యంగా అంతర్జాతీయ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, టూరిస్టులు, హెచ్ 1బీ వీసాపై వచ్చే ఉద్యోగులకు ఆర్థికంగా కొంత భారంగా మారనున్నట్లు తెలుస్తోంది. వీసా ఇంటిగ్రిటీ ఫీజుతోపాటు ఐ-94, ఈఎస్‌టీఏ, ఈవీయూఎస్ ఫీజులు కూడా పెరగనున్నట్లు సమాచారం. శరణార్థులు కొత్తగా, రెన్యూవల్ కోసం దరఖాస్తు చేసుకునే వారిపైనా వీసా రుసుం భారం ఎక్కువ కానున్నట్లు తెలుస్తోంది.

# చక్రవర్తుల కాలం కాదిది..

**- అమెరికా అధ్యక్షుడికి బ్రెజిల్ అధ్యక్షుడి కౌంటర్**

**- ట్రూత్‌లో ట్రంప్ బెదిరింపులపై అసహనం..**



అమెరికా విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించే బ్రిక్స్ అనుకూల దేశాలపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తానన్న ట్రంప్ హెచ్చరికపై బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డిసిల్వా గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రపంచం ఇంతకుముందులా లేదని.. కాబట్టి చక్రవర్తి అవసరం లేదని వ్యాఖ్యానించారు. బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ముగింపు కార్యక్రమంలో లూలా మాట్లాడుతూ.. 'ప్రపంచం మునుపటిలా లేదు, మారిపోయింది. కాబట్టి మనకు చక్రవర్తి అవసరం లేదు. మన దేశాలు సార్వభౌమాధికారాన్ని కలిగిఉన్నాయి. ట్రంప్ సుంకాలను జారీ చేస్తే.. ఇతర దేశాలకు అదే చేసే హక్కు ఉంది. అగ్రరాజ్యానికి అధ్యక్షుడైన ఆయన సుంకాల గురించి సోషల్ మీడియాలో ప్రపంచాన్ని బెదిరించడం బాధ్యతారాహిత్యంగా భావిస్తున్నా. ఇలాంటి అంశాలపై ఇతర దేశాలతో మాట్లాడేందుకు చాలా వేదికలున్నాయి' అని పేర్కొన్నారు. ఒకరిని ఎదుర్కోవడం కోసం బ్రిక్స్ ఎవరికీ హాని చేయదని, కానీ రాజకీయాలు చేసేందుకు మరో ఉదాహరణ ఉండాలని మాత్రమే ఈ కూటమి కోరుకుంటోందని లూలా వ్యాఖ్యానించారు. బ్రిక్స్ సదస్సు జరుగుతున్న వేళ ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో ఒక పోస్టు పెట్టారు. అందులో 'అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతిచ్చే ఏ దేశానికైనా అదనంగా 10 శాతం టారిఫ్‌లు విధిస్తాం. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండవు' అని బ్రిక్స్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. ట్రంప్ హెచ్చరికలపై చైనా ఆచితూచి స్పందించింది. బ్రిక్స్ ఘర్షణను కోరుకునే కూటమి కాదని ఆ దేశ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మావో నింగ్ స్పష్టం చేశారు. ఏ ఒక్క దేశాన్నీ అది లక్ష్యంగా చేసుకోదన్నారు. ఈక్రమంలో ట్రంప్ వ్యాఖ్యలపై వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన లీవిట్ మాట్లాడుతూ.. బ్రిక్స్ సదస్సును ట్రంప్ నిశితంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అందులోని దేశాలు బలపడుతున్నాయని ఆయన అనుకోవడం లేదన్నారు. కానీ అమెరికా ప్రయోజనాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ట్రంప్ భావిస్తున్నారన్నారు. అమెరికా ఫస్ట్ విధానానికి అధ్యక్షుడు కట్టుబడి ఉన్నారని తెలిపారు.

# ఖండాలను చుట్టేయాలన్న కాంక్ష

***- అనుమతి లేకుండా వెళ్లిన యువ పైలట్ అరెస్ట్***



అమెరికాకు చెందిన 19 ఏళ్ల పైలట్ ఎటువంటి అనుమతి లేకుండా.. ఏడు ఖండాలు చుట్టేయడానికి ప్రయత్నించిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. యూఎస్‌కు చెందిన 19ఏళ్ల పైలట్ ఈథన్ గువ్ ఒంటరిగా ప్రపంచ దేశాలను చుట్టేయాలనే ఆలోచనతో తన విమాన ప్రయాణ మార్గాన్ని మార్చుకొని.. ఎలాంటి అనుమతి లేకుండా అంటార్కిటికాలో దిగే ప్రయత్నం చేశాడు. అయితే అప్పటికే అతడు పలు జాతీయ, అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన చిలీ అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం.. అమెరికాకు చెందిన ఈథన్ గువ్ అనే పైలట్ ఏడు ఖండాలను చుట్టివేయాలనే ఆలోచనతో అధికారులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తన విమాన ప్రయాణ ప్రణాళికలను మార్చివేశాడు. పలు జాతీయ, అంతర్జాతీయ నిబంధనలను ఉల్లంఘిస్తూ.. చివరికి అంటార్కిటికాలోని ఓ ప్రాంతంలో ల్యాండ్ అయ్యాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన చిలీ జనరల్ డైరెక్టరేట్ ఆఫ్ సివిల్ ఏరోనాటిక్స్ అధికారులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. సెస్నా-182 విమానంలో 140 రోజులు.. ఇప్పటికే అతడు ఆరు ఖండాల మీదుగా ప్రయాణించినట్లు పేర్కొన్నారు. అతడి వల్ల అంటార్కిటికా, మగల్లన్స్ ప్రాంతాలలో వాయురవాణా భద్రతకు అంతరాయం కలిగినట్లు అధికారులు తెలిపారు. పైలట్ తన ప్రయాణానికి సంబంధించిన సరైన ఆధారాలను చూపడంలో విఫలమయ్యారని అధికారులు పేర్కొన్నారు. పుంటా అరీనాస్ నగరం మీదుగా ప్రయాణించబోతున్నట్లు చూపే తప్పుడు ప్రణాళికను అతడు సమర్పించినట్లు తెలిపారు. అంతర్జాతీయ గగనతల సరిహద్దు నిబంధనలను ఉల్లంఘించినందుకుగాను అతడికి జైలు శిక్ష విధించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే సదరు పైలట్ ఒంటరిగా ఏడు ఖండాలకు ప్రయాణించి విరాళాలను సేకరించి వాటిని క్యాన్సర్ బాధితులకు ఇవ్వాలనే ఆలోచనతో ఈ ప్రయాణం మొదలుపెట్టారని అతడి తరఫు లాయర్ పేర్కొన్నారు.

# నేపాల్‌కు భారీ వరదలు



**- చైనా సరిహద్దులో పోటెత్తిన భోటెకోషి**

**- వంతెన సహా కొట్టుకుపోయిన వాహనాలు**

నేపాల్, చైనా సరిహద్దులో భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు పోటెత్తాయి. ఇరుదేశాల సరిహద్దులో ఉన్న భోటెకోషి నది ఉప్పొంగడంతో.. వరద తాకిడికి మిటేరి వంతెన కొట్టుకుపోయింది. దీంతో నదీతీరం వెంబడి డ్రైపోర్టులో నిలిపిఉంచిన వాహనాలు కొట్టుకుపోయాయని అధికారులు తెలిపారు. వరదల సమయంలో అక్కడ 200 వాహనాలు ఉన్నట్లు సమాచారం. నేపాల్ ప్రాంతంలో అనేకమంది వ్యాపారులు, నేపాల్‌కు చెందిన 12మంది పోలీసులు వరదల్లో చిక్కుకున్నట్లు తెలిపారు. స్థానిక అధికారులు నేపాల్ ఆర్మీ సహకారంతో వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున సహాయక చర్యలకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున వరద ఒక్కసారిగా ఈ ప్రాంతాన్ని ముంచెత్తడంతో పలు నివాసాలు నీట మునిగినట్లు అధికారులు పేర్కొన్నారు. వరదలో ఎంతమంది కొట్టుకుపోయారనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదని.. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. డ్రైపోర్టులోని పలు వాహనాలలో నిద్రిస్తున్న కొంతమంది వాహనాలతోపాటు కొట్టుకుపోయినట్లు స్థానికులు తెలిపారు. టిబెటన్ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగానే ఈ వరదలు సంభవించినట్లు అధికారులు పేర్కొన్నారు. స్థానికంగా ఉండే త్రిశూలి నదికి కూడా వరద పోటెత్తే అవకాశం ఉండడంతో నదీ తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చైతన్య రథం
# సినిమా
బుధవారం 9 జూలై 2025 20

## కీరవాణి తండ్రి కన్నుమూత



ప్రముఖ సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి ఇంట విషాదం నెలకొంది. ఆయన తండ్రి శివశక్తి దత్తా(92) మణికొండలోని తన నివాసంలో సోమవారం రాత్రి కన్నుమూశారు. ప్రముఖ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్‌కు సోదరుడు అయిన శివశక్తి.. పలు సినీ గీతాలను రచించారు. శివశక్తి దత్తా అసలు పేరు కోడూరి సుబ్బారావు. 1932 అక్టోబరు 8న రాజమహేంద్రవరం సమీపంలోని కొవ్వూరులో జన్మించారు. చిన్నతనంలోనే కళలపై ఆసక్తి ఉన్న ఆయన.. ఇంటినుంచి వెళ్లిపోయి ముంబయిలోని ఓ ఆర్ట్స్ కాలేజీలో చేరారు. రెండేళ్ల తర్వాత కొవ్వూరుకు తిరిగొచ్చి కమలేశ్ అనే కలం పేరుతో చిత్రకారుడిగా పనిచేశారు. ఆ తర్వాత సంగీతంపై ఇష్టంతో గిటార్, సితార్, హార్మోనియం నేర్చుకున్నారు. అనంతరం మద్రాసు వెళ్లిపోయి సోదరుడు విజయేంద్రప్రసాద్‌తో కలిసి సినీరంగంలోకి వచ్చారు. 1988లో వచ్చిన 'జానకి రాముడు' సినిమాతో వీరికి మంచి పేరొచ్చింది. ఈ సినిమాకు శివశక్తి దత్తా స్క్రీన్‌రైటర్‌గా పనిచేశారు. బాహుబలి 1(మమతల తల్లి, ధీవర), బాహుబలి 2 (సాహోరే బాహుబలి), ఎన్టీఆర్: కథానాయకుడు(కథానాయక), ఆర్ఆర్ఆర్ (రామం రాఘవమ్), హనుమాన్ (అంజనాద్రి థీమ్ సాంగ్), సై (నల్లా నల్లాని కళ్ల పిల్ల), ఛత్రపతి (మన్నేల తింటివిరా), రాజన్న (అమ్మా అవని) వంటి సినిమాల్లో కొన్ని పాటలకు లిరిక్స్ రాశారు. శివశక్తి దత్తాకు ముగ్గురు సంతానం. కీరవాణి, కల్యాణి మాలిక్, శివశ్రీ కంచి. ఆయనకు ఒక అన్న, అక్క, నలుగురు తమ్ముళ్లు ఉన్నారు. ఆయన తమ్ముడు ప్రముఖ సినీ రచయిత విజయేంద్ర ప్రసాద్. ప్రముఖ దర్శకుడు ఎస్ఎస్ రాజమౌళి, గాయని, సంగీత దర్శకురాలు ఎంఎం శ్రీలేఖకు శివశక్తి దత్తా పెద్దనాన్న.

## స్పెషల్ ఓపీఎస్2 వాయిదా..

ఓటీటీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న వెబ్ సిరీస్ 'స్పెషల్ ఓపీఎస్2' స్ట్రీమింగ్ వాయిదా పడింది. తొలుత అనుకున్న షెడ్యూల్ ప్రకారం జులై 11న సిరీస్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఓటీటీ వేదిక జియో హాట్‌స్టార్ ప్రకటించింది. ఇప్పుడు వారం ఆలస్యంగా జులై 18న స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ నటుడు కేకే మేనన్ వీడియోను పంచుకున్నారు. "స్పెషల్ ఓపీఎస్2 జులై 18కి వాయిదా పడింది. నా చేతుల్లో ఏమీ లేదు. అన్ని ఎపిసోడ్స్ ఆ రోజున స్ట్రీమింగుకు వస్తాయి. ఈసారి మరింత వినోదాన్ని పంచుతాం. కాకపోతే ఒకవారం ఆలస్యమవుతోందంతే" అని అన్నారు. కేకే మేనన్‌తో పాటు, కరణ్ ఠాకర్, వినయ్ పాఠక్, విపుల్ గుప్త తదితరులు కీలక పాత్రలు పోషించిన ఈ సిరీస్‌కు నీరజ్ పాండే, శివమ్‌నాయర్ దర్శకత్వం వహించారు. స్పై యాక్షన్ జానర్లో రూపొందిన ఫస్ట్ సీజన్‌తో పాటు, దానిలో అంతర్భాగంగా 'స్పెషల్ ఓపీఎస్ 1.5: ది హిమ్మత్ స్టోరీ' కూడా ఆకట్టుకుంది.

## సోషల్ మీడియాకు బ్రేక్

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో చిట్‌చాట్‌లో మునిగి తేలుతుంటుంది శృతిహాసన్. తన సినిమా విశేషాలతో పాటు వ్యక్తిగత విషయాలనూ పంచుకుంటుంటారు. తాజాగా ఆమె పెట్టిన పోస్ట్ చర్చనీయాంశంగా మారింది. తాను కొన్నిరోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్టు శ్రుతి హాసన్ తెలిపారు. సోమవారం ఇన్‌స్టాలో తన ఫాలోవర్లను ఉద్దేశించి పోస్ట్ పెట్టారు. కొన్ని రోజులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నట్టు తెలిపారు. నిశ్శబ్దాన్ని ఆస్వాదించాల నుకుంటున్నట్టు చెప్పారు. ప్రస్తుతం శ్రుతిహాసన్ 'కూలీ'లోనటిస్తున్నారు. కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రమిది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించారు. కథానాయకుడు నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిం చారు. అన్నీ పనులు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.



## ఇన్నాళ్లలో నేర్చుకున్నదదే!



"కింగ్‌డమ్" టీజర్‌కు వాయిస్ ఓవర్ ఇవ్వాలని ఎన్టీఆర్‌ను అడగ్గానే వచ్చి చెప్పారు. ఇలాంటి సాయాలవల్లే స్నేహబంధం మరింత బలపడుతుంది. తెలుగు ఇండస్ట్రీలో ఒకరికొకరు సాయం చేసుకోవడానికి తమ వంతు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు -అంటున్నాడు విజయ్ దేవరకొండ. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే లీడ్‌రోల్స్‌లో డైరెక్టర్ గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తోన్న చిత్రం -కింగ్‌డమ్. ఈ మూవీ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో దేవరకొండ మాట్లాడుతూ.. -దర్శకుడు గౌతమ్ తిన్ననూరి నా దగ్గరకు రెండు స్క్రిప్టులతో వచ్చాడు. నేను "కింగ్‌డమ్" ఎంచుకున్నా. రెండో కథ ఇటీవల వచ్చిన ఓ సినిమాకు దగ్గరగా ఉందని తెలిసింది. ఆ మూవీ తీసిన నిర్మాతలు నాకు తెలుసు. ఒకవేళ మేము ఆ కథతో మొదలుపెట్టి ఉంటే, వాళ్లకంటే ముందే తీసేవాళ్లం. కానీ, అది నైతికత అనిపించుకోదు" అన్నాడు. "ఇండస్ట్రీలో సపోర్ట్ లేకపోతే, ఏదైనా స్క్రిప్ట్ మన దగ్గరకి వచ్చినప్పుడు 'ఇది బాగోలేదు. ఇలాంటి స్క్రిప్ట్ నేను చేయలేను. ఇంకా బాగా మెరుగుపరచాలి' అని చెప్పలేం. ఒకప్పుడు నాకు అంత చొరవ ఉండేది కాదు. అదే ఇండస్ట్రీలో కుటుంబం సపోర్ట్ ఉన్న నా సమకాలీన నటుడికే ఈ అవకాశం వస్తే, వెంటనే ఆ స్క్రిప్ట్ చేయనని నిర్మొహమాటంగా చెబుతాడు. మరోవైపు వాళ్ల నాన్న వచ్చి మరో మూడు నాలుగు నెలలు ఈ స్క్రిప్ట్ పనిచేసి, మెరుగుపరచాలని సూచిస్తాడు. అవసరమైతే ఇద్దరు ముగ్గురు రచయితలను పెట్టిస్తానని అంటాడు. ఈ మధ్య స్క్రిప్ట్ విషయంలో కాస్త కఠినంగా ఉంటున్నా. నా దగ్గరకు వచ్చిన దర్శకులు, నిర్మాతలకు ధైర్యంగా చెప్పగలుగుతున్నా. డబ్బు, దర్శకుడు కెరీర్, అభిమానుల ప్రేమతో నాకు దక్కిన గౌరవం ఇవన్నీ ముఖ్యమని చెబుతున్నా. స్క్రిప్ట్ పూర్తి సంతృప్తి చెందిన తర్వాతే ముందుకు వెళ్తున్నాం. ఇన్నేళ్ల కెరీర్లో నేను నేర్చుకున్నది అదే" అని విజయ్ దేవరకొండ అన్నారు.

## అందుకు.. బాధపడ్డాను!

పవన్ కల్యాణ్ అభిమానులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హరవీరమల్లు'. ప్రకటించిన ఐదేళ్ల తర్వాత ఈ సినిమా ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకురానుంది. దీని విడుదల పలుమార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. దీనిపై మీడియాలో వచ్చిన కథనాలు తననెంతో బాధించాయని నిర్మాత ఏఎం రత్నం అన్నారు. జులై 24న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో దీనిపై మాట్లాడారు. "ఈ సినిమా దాదాపు 14సార్లు వాయిదా పడినట్టు మీడియాలో ప్రచారం జరిగింది. అలాంటి వార్తలు చూసి నాకు బాధ, కోపం రెండూ వచ్చాయి. దీన్ని ప్రకటించిన తర్వాత మూడుసార్లు మాత్రమే వాయిదా పడింది. మార్చి 28, మే 9, జూన్ 12 మూడుసార్లు పోస్టుపోన్ చేశాం. జూన్ 12న రిలీజ్ చేయలేకపోయి నప్పుడు నేను కూడా చాలా ఫీలయ్యాను. నా కెరీర్‌లో ఇప్పటివరకూ ఏ సినిమా ఒక్కసారి కూడా వాయిదా పడలేదు. మిగతా నిర్మాతలు సినిమాతోపాటు విడుదల తేదీలను ప్రకటిస్తారు. నేను మాత్రం సినిమా సిద్ధమైన తర్వాతే రిలీజ్ డేట్ చెబుతాను". "హరిహర వీరమల్లు'కు గ్రాఫిక్స్ వర్క్ ఎక్కువ. గతంలో వీఎఫ్ఎక్స్ వర్క్ ఎక్కువ ఉన్న 'బాహుబలి'లాంటి పెద్ద ప్రాజెక్టు కూడా ప్రకటించిన తేదీకి రాలేక పోయాయి. ఈ సినిమాను కూడా వీఎఫ్ఎక్స్ వర్క్ కారణంగానే అనుకున్న సమయానికి రిలీజ్ చేయలేకపోయాం. దీనికి బిజినెస్ కాలేదని.. అందుకే వాయిదా వేశామని కూడా వార్తలు వచ్చాయి. నేనెప్పుడూ సినిమాబడ్జెట్‌ను చెప్పలేదు. దీనికి కూడా చెప్పను. 'హరిహర వీరమల్లు పెద్ద చిత్రం. ఎన్నో కష్టాలు దాటి విడుదలకు సిద్ధమైంది. దీన్ని ప్రారంభించిన తర్వాత కొవిడ్ వచ్చింది. తర్వాత ఎన్నికల కారణంగా కొన్ని రోజులు షూటింగ్ ఆపేశాం. ఇన్ని దాటుకొని గొప్పగా తెరకెక్కించాం. ట్రైలర్ చూశాక అందరూ ఆశ్చర్యపోయారు. కచ్చితంగా హిట్ అవుతుంది. పవన్ కల్యాణ్ స్థాయిని పెంచుతుంది" అని నిర్మాత ఏఎం రత్నం చెప్పారు.






## భళా.. సయామీ

సినిమాలతో బిజీగా ఉన్నా.. క్రీడారంగంపైనా మక్కువ చూపించే హీరోయిన్ -సయామీ ఖేర్. ఫిట్‌నెస్‌కు అధిక ప్రాధాన్యమిచ్చే ఆమె.. విదేశాల్లో నిర్వహించే ట్రయథ్లాన్ పోటీల్లో పాల్గొంటుంటారు. ఏడాది వ్యవధిలో రెండుసార్లు 'ఐరన్‌మ్యాన్ 70.3' పూర్తి చేసిన తొలి భారతీయ నటిగా తాజాగా రికార్డు నెలకొల్పారు. గతేడాది సెప్టెంబరులో తొలిసారిగా మెడల్ అందుకున్న ఆమె.. ఇప్పుడు స్వీడన్‌లో నిర్వహించిన రేస్‌లో సత్తాచాటి మరో పతకం అందుకున్నారు. 1.9 కి.మీ. ఈత, 90 కి.మీ. సైక్లింగ్, 21.1 కి.మీ. పరుగు ట్రయథాన్‌లో భాగం. అత్యంత కష్టమైన పోటీల్లో ఇదొకటి. తన విజయంపై స్పందించారు సయామీ ఖేర్. ఎంతో ఆనందంగా ఉందంటూ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. క్రమశిక్షణతో ఏదైనా సాధ్యమేనని పేర్కొన్నారు. ప్రపంచానికి తానేంటో నిరూపించుకోవాలన్న ఉద్దేశంతో ఇదంతా చేయలేదని, తన మనసుకు నచ్చింది చేస్తున్నానని తెలిపారు. గతేడాది కన్నా ఈ ఏడాది రేస్‌ను 32 నిమిషాల ముందే పూర్తి చేశానని చెప్పారు. నాసిక్‌కు చెందిన సయామీ తెలుగు సినిమా 'రేయ్'తో తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. అందులో సాయి దుర్గాతేజ్ హీరో. ఆ తర్వాత బాలీవుడ్‌లో అవకాశాలు అందుకున్న ఆమె.. కొన్నాళ్ల గ్యాప్ అనంతరం వైల్డ్‌డాగ్‌తో తెలుగు ఆడియన్స్‌ను పలకరించారు. మళ్లీ తెలుగులో నటించలేదు. ఇటీవల వచ్చిన హిందీ చిత్రం జాట్‌లో కీలక పాత్ర పోషించారు. ట్రయథ్లాన్‌లో ఏడాదిపాటు శిక్షణ తీసుకున్నారామె.

